సాక్షి 24|7

చిత్తూరు

గురువారం 31-8-2017

కారుణ్య మరణానికి అనుమతించండి

- చిన్నారిని కబళిస్తున్న న్యూరో ఫైబ్రోమా
- తల్లడిల్లుతున్న పేద తల్లిదండ్రులు
- ఏడీజే కోర్టులో పిటిషన్ దాఖలు


- మెయిన్‌లో ▶



రాష్ట్రపతి పర్యటనకు

విస్తృత ఏర్పాట్లు

- రేపు రామ్‌నాథ్‌కోవింద్ తిరుపతి రాక
- ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్‌లో పౌర సన్మానం
- రూ.100 కోట్ల బోధనాస్పత్రి ప్రారంభం
- కొత్తపాలెంలో నైపుణ్యాభివృద్ధి అకాడమీ
- దళిత పేదలకు భూములు, రుణాల పంపిణీ
- ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



సాక్షి ప్రతినిధి, తిరుపతి : భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తొలిసారి తిరుమల పర్యటనకు విచ్చేస్తున్నారు. రెండ్రోజుల పర్యటనను అధికారికంగా ఖరారు చేస్తూ రాష్ట్రపతి కార్యాలయం బుధవారం కలెక్టర్‌కు సమాచారం పంపింది. కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న, అర్బన్ ఎస్పీ అభిషేక్ మొహంతిలు అత్యవసరంగా వివిధ శాఖల అధికారులతో తిరుపతిలో సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ ప్రద్యుమ్న రాష్ట్రపతి

- మిగతా 2లో ▶



> **పనులు చేపడుతున్నాం..**
> ట్రస్ట్‌లో రూ.9 కోట్ల నిధులున్నాయి. గనుల ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంలో కలెక్టర్ ప్రద్యుమ్న ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. జీడీనెల్లూరు, ఎస్సార్‌పురం, కుప్పం ఏరియాల్లో రహదారులు తదితర పనులు చేపడుతున్నాం. సుమారు రూ.1.02 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. నిధుల ఖర్చుకు నిబంధనలు క్లిష్టంగా ఉన్నాయి. దీనివల్ల అభివృద్ధి పనులు వేగంగా జరగడం లేదు.
>
> - వెంకట ప్రసాద్, ఏడీ మైనింగ్, చిత్తూరు


తొలగ'గని' కష్టాలు

గని ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల బతుకులు దుర్భరంగా తయారయ్యాయి. గనుల ద్వారా వచ్చే ఆదాయంలో కొంత వీరి సంక్షేమానికి కేటాయించాలని చట్టం చెబుతున్నా అమలులో వైఫల్యమే ఎదురవుతోంది. కనీస సదుపాయాలు కల్పించాలనే సదాశయం నెరవేరడం లేదు. గతంలో జిల్లా పాలనాధికారి దీనిపై బొత్తిగా శ్రద్ధ పెట్టలేదు. ఏమాత్రం నిధులు వెచ్చించలేదు. అక్కడి ప్రజలకు వసతులూ సమకూరలేదు.

- ▶▶ గనుల ప్రభావిత ప్రాంతాల్లో కొరవడిన ప్రాథమిక వసతులు
- ▶▶ గ్రానైట్ ప్రాంతాల్లో అవస్థలు
- ▶▶ అలంకారప్రాయంగా ఫౌండేషన్
- ▶▶ మూలుగుతున్న నిధులు
- ▶▶ పట్టించుకోని గత పాలనాధికారి
- ▶▶ తాజాగా ప్రద్యుమ్న చొరవతో కదలిక

చిత్తూరు, సాక్షి: జిల్లాలో దశాబ్దాల నుంచి గ్రానైట్ ప్రభావిత ప్రాంతాల్లో జీవితాలను త్యాగం చేస్తున్నారు కార్మికులు, ప్రజలు. వీరిని ఆదుకోవాలని గతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంకల్పించాయి. భూగర్భ గనుల శాఖ వివిధ ఖనిజాల తవ్వకం, తరలింపునకు వసూలు చేస్తున్న

- మిగతా 2లో ▶



• ధననాథుడు



పలమనేరు పట్టణంలోని శివాలయం సమీపంలో శ్రీవరసిద్ధి వినాయక భక్తమండలి ఆధ్వర్యంలో 20 లక్షల కరెన్సీతో బుధవారం వినాయకుని విగ్రహాన్ని అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. పట్టణవాసులు ఆసక్తిగా తిలకించారు.

- పలమనేరు

చెన్నైలో ఎర్ర గుట్టలు

- రహస్య ప్రాంతాల్లో భారీ డంపులు
- రూ.200 కోట్లు విలువచేసే దుంగలు ఉన్నట్లు అంచనా

- 3లో ▶

చీటీ పేరుతో ముంచేశాడు

- రూ.7 కోట్లకు పైగా డబ్బుతో పరార్
- లబోదిబోమంటున్న బాధితులు

- 3లో ▶

తెలుగువారు బాగుండాలని ప్రార్థించా

- శ్రీవారిని దర్శించుకున్న గవర్నర్

- 16లో ▶

• వృషభంపై ఏకదంతుని విహారం



కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారు వృషభ వాహనంపై కొలువుదీరి భక్తులను కటాక్షించారు. సిద్ధి, బుద్ధి సమేతంగా పురవీధుల్లో విహరిస్తున్న స్వామివారిని దర్శించి అశేష భక్తజనం పారవశ్యం చెందారు.

- కాణిపాకం(ఐరాల)

తొల'గని' కష్టాలు

▶ మొదటిపేజీ తరువాయి

రాయల్టీకి అదనంగా 30 శాతం వసూలు చేసి గనుల ప్రభావిత ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ఖర్చు చేయాలని నిర్ణయించాయి. ఈ మేరకు కేంద్రం ఓ చట్టం తీసుకొచ్చింది. దీని ప్రకారం ప్రతి జిల్లాకూ మైనింగ్ ఫౌండేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ట్రస్టుకు కలెక్టర్ ట్రస్ట్ చైర్మన్‌గా, గనుల శాఖ ఏడీ కార్యదర్శిగా, వివిధ శాఖల జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారు. రాయల్టీకి అదనంగా వసూలు చేసిన సొమ్మును గనుల చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న గ్రామాల అభివృద్ధితో పాటు అక్కడి ప్రజల నైపుణ్యాభివృద్ధి కోసం ఉపయోగించాల్సి ఉంది. ఉన్నత చదువుల కోసం కూడా సాయమందిస్తారు. వృద్ధులు, వితంతువులకు పింఛన్లకు కూడా నిధులను వెచ్చించవచ్చు. కార్మికులకు బీమా సౌకర్యం కల్పిస్తారు. వైద్య సేవలను మెరుగుపరచడంతో పాటు గాయపడిన వారికి ఉచితంగా సేవలందించాల్సి ఉంటుంది. దీంతో పాటు అక్కడి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పించాలి. ఆశయాలు బాగున్నా ఇవేమీ అమలు కావడం లేదు. నిధులున్నా అధికారులు వెనకడుగు వేస్తున్నారు.

- జిల్లాలో గ్రానైట్, రోడ్ మెటల్ అన్నీ కలిపి 1036 లీజులున్నాయి. చిత్తూరు ఏడీ పరిధిలో 711.. పలమనేరు పరిధిలో 425 ఉన్నాయి. వీటిలో సుమారు 700 వర్కింగ్‌లో ఉన్నాయి. వీటి ద్వారా ప్రతియేటా సుమారు రూ.ఏడు కోట్ల నిధులు ట్రస్ట్ ఖాతాకు జమ అవుతాయి. గనుల యాజమాన్యాలు రాయల్టీలు సరిగా చెల్లిస్తే ట్రస్ట్ ఖాతాకు చేకూరుతాయి.
- జీడీ నెల్లూరు నియోజకవర్గం నాణ్యమైన గ్రానైట్‌కు పెట్టింది పేరు. వీటి తవ్వకాల ప్రభావిత గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటి వరకు ఒక్క గ్రామానికి కూడా నీరు అందించే పనులు చేపట్టలేదు. జీడీ నెల్లూరు, ఎస్సార్ పురం, కుప్పం రూరల్ మండలాల్లో తాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. అక్కడి దళితుల జీవన ప్రమాణాలు బాగాలేవు. దీని గురించి ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవన్న ఆరోపణలున్నాయి.
- గత కలెక్టర్ సిద్ధార్థజైన్ ఈ ఫౌండేషన్ ట్రస్ట్‌పై శ్రద్ధ చూపలేదని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. 2016లో ఫౌండేషన్ ట్రస్ట్ ఖాతాలో జమ అయిన రూ.2 కోట్లు నిరుపయోగంగా మిగిలాయి. ట్రస్టులో తొమ్మిది కోట్ల రూపాయలున్నాయి. ప్రస్తుత కలెక్టరు ప్రద్యుమ్న బాధ్యతలు స్వీకరించాక ఈ నిధుల వెచ్చింపులో కొంత కదలిక వచ్చింది. రూ.1.02 కోట్ల పనులు ప్రారంభమయ్యాయి. మరో రూ.99 లక్షలతో కుప్పం తదితర ప్రాంతాల్లో రోడ్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి.

దమ్ముంటే రాజీనామా చేసి గెలవండి



సమావేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



సమావేశంలో మాట్లాడుతున్న రాకేష్‌రెడ్డి, చిత్రంలో రెడ్డెమ్మ, సీవీకుమార్

- అమర్‌కు వైఎస్సార్‌సీపీ కో–ఆర్డినేటర్ల సవాల్
- నవరత్నాలతో ప్రజలకు భరోసానిద్దాం

పలమనేరు :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి, టీడీపీలోకి వెళ్లి మంత్రి పదవి అనుభవిస్తున్న అమరనాథరెడ్డికి దమ్ముంటే రాజీనామా చేసి గెలవాలని వైఎస్సార్ సీపీ పలమనేరు కో–ఆర్డినేటర్లు మొగసాల రెడ్డెమ్మ, సీవీ కుమార్, రాకేష్‌రెడ్డి సవాల్ విసిరారు. గెలిపించిన పార్టీకి వెన్నుపోటు పొడిచిన ఇలాంటి వ్యక్తి మళ్లీ గెలవకుండా చేయాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని అన్నారు. పలమనేరు దండపల్లి రోడ్డు షాదీమహల్‌లో బుధవారం పార్టీ పట్టణ కన్వీనర్ మండీసుధా అధ్యక్షతన నవరత్నాల సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రం ఐదు వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉంటే ఈ ప్రభుత్వం నంద్యాల ఉప ఎన్నికల కోసం అభివృద్ధి పేరిట 1,400 కోట్లను వెచ్చించిందన్నారు. ఇందులో 200 కోట్ల డబ్బు, 50వేల ముక్కుపుడకలు, డ్వాక్రా మహిళల ఖాతాల్లోకి నగదు, 500 ట్రాక్టర్లు పంపిణీ చేసిందన్నారు. ఓటర్లను బెదిరించి అనైతికంగా గెలిచి ఏదో ఘనకార్యం సాధించినట్లు తొడలు కొట్టడం మంచిది కాదన్నారు. నియోజకవర్గంలోని 285 బూత్‌లకు మూడువేల మంది బూత్ కమిటీ సభ్యులు ఉన్నారని, ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

> *పార్టీ కోసం కేవలం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే కష్టపడితే సరిపోదని, క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ పనిచేయాలని, అప్పుడే విజయం వస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి వెంకటేగౌడ అన్నారు.*

స్థానిక మంత్రి బాగా డబ్బు సంపాదించి ఎన్నికల్లో ఓట్లను కొనాలని చూస్తున్నారని, అది ఈసారి కుదరదని అన్నారు. మనమందరం ఐక్యంగా పార్టీ కోసం పనిచేస్తే జీవితంలో అమరనాథరెడ్డి గెలిచే ప్రసక్తేలేదన్నారు. పార్టీ ఫిరాయించిన ఇలాంటి వారికి వచ్చే ఎన్నికలో తగిన శాస్తి తప్పదన్నారు. అమరనాథరెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓడించకపోతే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి సవాల్ విసిరారు. వైఎస్సార్‌సీపీ జెండా కనిపిస్తే వారికి సంక్షేమ పథకాలను ఆపేస్తున్నారని, వచ్చే ఎన్నికల తర్వాత పసుపు జెండాలే కనిపించకుండా చేస్తామని బైరెడ్డిపల్లి ఎంపీపీ విమల హెచ్చరించారు. నంద్యాలలో డబ్బు పోసి గెలవడం కాదని, ఇక్కడ గెలిపించి చూపించాలని బైరెడ్డిపల్లె మండల కన్వీనర్ కేశవులు సవాల్ విసిరారు. యువజన విభాగం నాయకుడు నరేష్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే మంత్రి నిద్రమాత్రలు వేసుకున్నా నిద్ర పట్టదని అన్నారు. చెంగారెడ్డి, మైనారిటీ నాయకులు రహీంఖాన్, షబ్బీర్, రాష్ట్ర కార్యదర్శి రంగన్న, మండల కన్వీనర్లు బాలాజీ నాయుడు, బాలగురునాథ్, మోహన్‌రెడ్డి, బాగారెడ్డి, కేశవులు, విశ్వనాథరెడ్డి, శంకరప్ప, శ్రీరాములురెడ్డి, ప్రహ్లాద, ప్రతాప్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, తమ్మారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రపతి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

▶ మొదటిపేజీ తరువాయి

పర్యటన వివరాలను విలేకరులకు వెల్లడించారు. రాష్ట్రపతి హోదాలో తొలిసారి రామ్‌నాథ్ కోవింద్ తిరుమల శ్రీవారి దర్శనానికి వస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఘన స్వాగతం పలకడమే కాకుండా పుణ్యక్షేత్రంలో పౌర సన్మానం జరపాలని నిర్ణయించింది. వారం కిందటే గవర్నర్‌తో మాట్లాడిన సీఎం చంద్రబాబునాయుడు తిరుపతిలో చేపట్టాల్సిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలపై కలెక్టర్ ప్రద్యుమ్నతో చర్చించారు. పద్మావతీ మెడికల్ కళాశాలకు అనుబంధంగా రూ.100 కోట్లతో నిర్మించిన నూతన ఆస్పత్రి భవనాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ ఆస్పత్రి ప్రారంభమైతే అటు వైద్య కళాశాల విద్యార్థులకే కాకుండా రోగులకూ ప్రయోజనంగా ఉంటుంది.

రూ.25 కోట్లతో నైపుణ్యాభివృద్ధి అకాడమీ..

ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన యువతలో స్కిల్ డెవలప్‌మెంట్ పెంచేందుకు ఓ పూర్తిస్థాయి అకాడమీని తిరుపతిలో ఏర్పాటు చేయాలని సర్కారు నిర్ణయించింది. రేణిగుంటకు దగ్గరలో ఉన్న కొత్తపాలెంలో దీన్ని నిర్మించేందుకు రూ.25 కోట్ల నిధులను కూడా కేటాయించింది. 1న రాష్ట్రపతి కోవింద్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. డాక్టర్ అంబేడ్కర్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ అకాడమీగా దీనికి పేరు పెట్టనున్నారు. ఈ అకాడమీ అందుబాటులోకి వస్తే ఏడాదికి 500 మంది ఎస్సీ, ఎస్టీలకు వివిధ రంగాల్లో పూర్తిస్థాయి శిక్షణ అందించే వీలుంటుంది.

స్టాండప్ ఇండియా ప్రోగ్రాం కింద రుణాలు..

ఈ ఏడాది స్టాండప్ ఇండియా ప్రోగ్రాం కింద దళితులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారి ఉపాధికి అవసరమైన రుణాలను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో లబ్ధిదారునికి గరిష్టంగా రూ.2 కోట్ల దాకా రుణాలు అందించేందుకు నిర్ణయించారు. రాష్ట్రపతి చేతుల మీదుగా కొంతమంది లబ్ధిదారులకు రుణాల పంపిణీ చేయాలని కలెక్టర్ భావిస్తున్నారు.

పేద దళితులకు భూములు..

భూ కొనుగోలు పథకం కింద జిల్లా అధికారులు తంబళ్లపల్లి, వాయల్పాడు ప్రాంతాల్లో 120 ఎకరాలను సేకరించారు. వీటన్నింటినీ అర్హులైన దళిత పేదలకు పంపిణీ చేయనున్నారు. ఇందు కోసం ఇప్పటికే వంద మందికి పైగా లబ్ధిదారులను ఎంపిక చేశారు.

పౌర సన్మానానికి భారీ ఏర్పాట్లు..

ప్రథమ పౌరునికి జరిగే పౌర సన్మానం ఘనంగా ఉండాలని సీఎం చంద్రబాబునాయుడు జిల్లా అధికారులకు ప్రత్యేకంగా సూచించారు. దీంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి. స్థానిక ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్‌లో వేదికను నిర్మించనున్నారు. ఐదువేల మందికి ప్రవేశం కల్పిస్తున్నారు. అర్బన్ ఎస్పీ మొహంతి భద్రతాపరంగా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నారు. ప్రత్యేకంగా పది బృందాలను ఏర్పాటు చేశారు. రెండో రోజు రాష్ట్రపతి తిరుమల దర్శనానికి రానున్న దృష్ట్యా విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ వ్యవస్థ కూడా అప్రమత్తమైంది. సీవీఎస్‌వో ఆకే రవికృష్ణ రాష్ట్రపతి భద్రతపై ముందస్తు జాగ్రత్తలను తీసుకుంటున్నారు. టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజులు కూడా దర్శనానికి అవసరమైన ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

షెడ్యూల్ ఇలా (శుక్రవారం)..

రేణిగుంట ఎయిర్‌పోర్టుకు	: మధ్యాహ్నం 3 గం.
పద్మావతీ అమ్మవారి దర్శనం	: 3.30 గం.
పద్మావతీ మెడికల్ కాలేజ్ భవన ప్రారంభం	: 4.22గం.
ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో బహిరంగ సభ	: 4.50గం.
పద్మావతీ గెస్ట్‌హౌస్‌కు	: 6.05గం.
ప్రభుత్వ విందు	: 7.15గం.
తిరుమలలో బసకు	: రాత్రి 9 గం.
శనివారం షెడ్యూలు..	
వరాహస్వామి దర్శనం	: ఉదయం 6.05గం.
శ్రీవారి దర్శనం	: 6.25గం.
పద్మావతీ గెస్ట్‌హౌస్	: 7.20గం.
రేణిగుంట ఎయిర్‌పోర్టుకు	: 9.10గం.

చెన్నైలో ఎర్ర గుట్టలు

- రహస్య ప్రాంతాల్లో భారీ డంప్‌లు
- రూ.200 కోట్లు విలువచేసే దుంగలు ఉన్నట్లు అంచనా
- వారం క్రితం రూ.50 కోట్ల దుంగలు స్వాధీనం
- శేషాచలం నుంచి రోజూ చెన్నైకి రవాణా
- తమిళనాడు ఆర్టీసీ బస్సుల ద్వారా అడవుల్లోకి కూలీలు
- సముద్రమార్గం మీదుగా విదేశాలకు ఎర్రచందనం తరలింపు



సాక్షి, తిరుపతి: చెన్నై మహానగరంలో స్మగ్లర్లు భారీఎత్తున ఎర్రచందనం దుంగలను అక్రమంగా నిల్వ చేస్తున్నారు. రోజూ శేషాచలం అడవి నుంచి వివిధ మార్గాల ద్వారా చెన్నైకి దుంగలను చేరవేస్తున్నారు. ఇప్పటికే డంప్‌లలో సుమారు రూ.200 కోట్లు విలువ చేసే దుంగలు దాచి ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం. సుమారు రూ.50 కోట్లు విలువచేసే ఎర్రచందనాన్ని విదేశాలకు తరలిస్తుండగా వారం క్రితం అధికారులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 40 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దొరికిందని అధికారులు తెలిపారు.

కోట్లలో ఆదాయం..

చిత్తూరు, వైఎస్సార్ కడప, నెల్లూరు జిల్లా పరిధిలో విస్తరించి ఉన్న శేషాచలం అడవుల్లో విలువైన ఎర్రచందనం చెట్లు ఉన్న విషయం తెలిసిందే. విదేశాల్లో ఎర్రచందనానికి మంచి డిమాండ్ ఉండటంతో స్మగ్లర్లు వివిధ మార్గాల ద్వారా శేషాచలం అడవిలోకి చేరుకుంటున్నారు. వారం పదిరోజులు అక్కడే తిష్టవేసి విచ్చలవిడిగా చెట్లను నరికి దుంగలుగా తీర్చిదిద్ది విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. గత నెల రోజులుగా దుంగల అక్రమ రవాణా అనూహ్యంగా పెరిగినట్లు సమాచారం.

చెన్నై కేంద్రంగా..

స్మగ్లర్లు ఎర్రచందనాన్ని విదేశాలకు తరలించేందుకు చెన్నైని కేంద్రంగా చేసుకున్నారు. అందులో భాగంగానే చిత్తూరుతో పాటు వైఎస్సార్ కడప, నెల్లూరు జిల్లాల నుంచి ఎర్రచందనం దుంగలను చెన్నైకి చేరవేస్తున్నారు. ప్రస్తుతం చెన్నై నగరంలో అనేక ప్రాంతాల్లో ఎర్రచందనం నిల్వలు ఉన్నట్లు నిఘావర్గాల సమాచారం. ముఖ్యంగా పోర్టుకు సమీపంలో పాత గోదాములు, మూసివేసిన పరిశ్రమలను స్థావరంగా చేసుకున్నట్లు సమాచారం. అడవి నుంచి నేరుగా రహస్య ప్రాంతానికి తరలిస్తున్నారు. అలా ప్రతి రోజూ 20 నుంచి 30 మెట్రిక్ టన్నుల ఎర్రచందనం దుంగలను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందులో భాగంగా చెన్నై మహానగరంలో సుమారు రూ.200 కోట్లకుపైగా విలువ చేసే ఎర్రచందనం నిల్వలు ఉన్నట్లు నిఘా వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. దుంగలను స్వాధీనం చేసుకునేందుకు డైరెక్టరేట్ రెవెన్యూ ఇంటలిజెన్స్, టాస్క్‌ఫోర్స్, పోలీసులు బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

రోజూ అడవిలోకి ఎర్రదొంగలు..

తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి రోజూ ఎర్రచందనం కూలీలు ఆర్టీసీ బస్సుల్లో శేషాచలం అడవుల్లోకి ప్రవేశిస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా ప్రయాణికుల్లా వ్యవహరిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం ఆర్టీసీ బస్సులో ఎర్ర కూలీలను తరలిస్తుండగా.. అధికారులు దాడులు చేశారు. అయితే కూలీలు తప్పించుకు పారిపోయారు. వారికి సహకరించిన ఆర్టీసీ డ్రైవర్, కండెక్టర్‌ను అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో అధికారులు నిఘాను ముమ్మరం చేస్తున్నారు. మరిన్ని దాడులు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

ఇద్దరు దోపిడీ దొంగల అరెస్టు



నిందితుల అరెస్టు చూపుతున్న డీఎస్పీ

మదనపల్లె క్రైం: బియ్యం వ్యాపారి వద్ద దారి దోపిడీకి పాల్పడిన ఇద్దరు పాత నేరస్తులను పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ చౌడేశ్వరి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. వైఎస్సార్ కడప జిల్లా కమలాపురానికి చెందిన కొండు కొండారెడ్డి ఈనెల 11న బియ్యం బస్తాలను కర్ణాటకలోని బంగారుపేటలో విక్రయించాడన్నారు. అదే రోజు రాత్రి రూ.70,700 తీసుకుని మదనపల్లె బస్టాండుకు వచ్చాడని పేర్కొన్నారు. రాత్రి 11 గంటల సమయంలో కడప బస్సు కోసం మదనపల్లె ఆర్టీసీ బస్టాండులో ఉండగా పాత నేరస్తులైన పీటీఎం మండలం సంపత్‌కోటకు చెందిన కోటకొండ సుధాకర్(45), కురబలకోట మండలం దొమ్మనబావి శీను అలియాస్ శీన(29) పథకం ప్రకారం కొండారెడ్డికి మాయ మాటలు చెప్పి ఆటోలో సీటీఎం రోడ్డుకు తీసుకెళ్లారని తెలిపారు. అక్కడ ఓ ఆశ్రమం వెనుకకు తీసుకెళ్లి వ్యాపారిపై దాడిచేసి డబ్బు లాక్కెల్లారని వివరించారు. సీఐ నిరంజన్‌కుమార్, టూటౌన్ ఎస్‌ఐలు గంగి రెడ్డి, నాగేశ్వరావు కేసు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారన్నారు.

రొంపిచెర్ల వాసి కువైట్‌లో మృతి

- లిఫ్ట్ తెగిపడి దుర్మరణం



మగ్భుల్‌ఖాన్ (ఫైల్)

రొంపిచెర్ల: కువైట్‌లో లిఫ్ట్ తెగిపడిన ఘటనలో ఓ రొంపిచెర్ల వాసి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలు.. రొంపిచెర్ల హైస్కూల్‌వీధికి చెందిన పి.మక్భుల్‌ఖాన్(55) నాలుగేళ్ల క్రితం కువైట్‌కు వెళ్లాడు. అక్కడ యూనైటెడ్ ఎలివేటర్స్ లిఫ్ట్ కంపెనీలో పని చేస్తున్నాడు. ఈనెల 27న ఆదివారం భవనానికి లిఫ్ట్ బిగిస్తుండగా ప్రమాదవశాత్తూ తెగి కింద పడింది. దీంతో మక్భుల్‌ఖాన్ తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. ఈ విషయాన్ని కంపెనీ యజమాని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. దీంతో కుటుంబ సభ్యులు కువైట్‌లోనే ఉన్న రొంపిచెర్ల వాసులకు సమాచారం అందించారు. వారు మృతదేహాన్ని స్వగ్రామానికి వచ్చే ఏర్పాట్లు చేశారు. గురువారం మృతదేహాన్ని చెన్నై విమానాశ్రయం నుంచి తీసుకురానున్నారు. మృతుడికి భార్య రహమత్‌బీ, కుమారుడు అజీజ్ ఖాన్, కుమార్తె ఉన్నారు. గత నాలుగేళ్లలో ఒక సారీ కూడా స్వగ్రామానికి రాకపోవడంతో బక్రీద్ కైనా వస్తాడని మక్భుల్‌ఖాన్ కోసం ఎదురు చూసినట్లు భార్య, పిల్లలు వాపోయారు.

చీటీ పేరుతో ముంచేశాడు..

- రూ.7 కోట్లకు పైగా డబ్బుతో పరార్
- లబోదిబోమంటున్న బాధితులు
- పోలీసులకు లొంగిపోయిన గల్లా సతీష్‌బాబు నాయుడు



తిరుచానూరు: మంచితనంగా వ్యవహరిస్తూ చీటీ పేరుతో ఓ వ్యక్తి ఘరానా మోసానికి పాల్పడ్డాడు. జనం నెత్తిన కుచ్చుటోపీ పెట్టాడు. దాదాపు రూ.7 కోట్లకుపైగా చీటి డబ్బుతో పరారయ్యాడు. విష యం తెలుసుకున్న బాధితులు న్యాయం చేయాలంటూ తిరుచానూరు పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ సంఘటన తిరుపతి రూరల్ మండలం, పద్మావతీపురంలో చోటు చేసుకుంది. బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా, రామచంద్రాపురానికి చెందిన ఎన్.సంజయ్‌రెడ్డి నాలుగేళ్ల క్రితం పద్మావతీపురంలో సంజన సిల్క్స్ అండ్ శారీస్ పేరుతో చీటీ వ్యాపారాన్ని ప్రారంభించాడు. స్థానికంగా పరిచయాలు లేకపోవడంతో పాటు వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడం కోసం పద్మావతీపురంలో శ్రీకృష్ణ హెరిటేజ్ మిల్క్ పార్లర్ దుకాణాన్ని నడుపుకుంటున్న గల్లా సతీష్‌బాబు నాయుడుతో కలిసి చీటీని ప్రారంభించారు. స్థానికుడైన గల్లా సతీష్‌బాబు నాయుడును నమ్మి చాలా మంది రూ.లక్ష, రూ.2 లక్షలు, రూ.5 లక్షలు చీటి వేశారు. 20 నెలల కాలవ్యవధి ఉన్న మొదటి చీటీని సక్రమంగా నిర్వహించారు. చీటీదారులకు సకాలంలో డబ్బులు అందించి విశ్వాసాన్ని పొందారు. ఈ విశ్వాసంతోనే పలువురు రెండో చీటీని వీరి వద్ద వేశారు. 11 నెలల పాటు చీటీని నిర్వహించారు. కొంతమంది చీటీ పాడారు. అయితే ఇదిగో అదిగో అంటూ చీటీ పాడిన వారికి డబ్బులు ఇవ్వకుండా తిప్పించుకోవడం చేశారు. ఈ క్రమంలోనే కొద్ది రోజుల క్రితం సంజయ్‌రెడ్డి చీటీ డబ్బులతో పరారయ్యాడు. మోసపోయామని గ్రహించిన చీటిదారులు తమ డబ్బులు తిరిగి ఇవ్వాలంటూ స్థానికంగా ఉన్న గల్లా సతీష్‌బాబు నాయుడిపై ఒత్తిడి తీసుకొచ్చారు. బాధితుల నుంచి ఒత్తిడి పెరగడంతో ఎక్కడ చేయి చేసుకుంటారోనని భావించిన సతీష్‌బాబు మంగళవారం మధ్యాహ్నం తిరుచానూరు పోలీస్ స్టేషన్లో లొంగి పోయాడు. బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఇప్పటి వరకు వంద మందికి పైగా బాధితులు మోసపోయామంటూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. తిరుచానూరు సీఐ భాస్కర్, ఎస్‌ఐ మధు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాణిపాకం గర్భగుడిలో షార్ట్ సర్క్యూట్

- భక్తులకు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం



షార్ట్ సర్క్యూట్‌కు కారణమైన ఏసీ మిషన్

కాణిపాకం: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలలో స్వల్ప అపశ్రుతి చోటు చేసుకొంది. బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో స్వామివారి గర్భగుడి వద్ద గోపురంలో సెంట్రల్ ఏసీ కోసం ఏర్పాటు చేసిన మిషన్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగి దట్టమైన పొగలు అలుముకున్నాయి. భక్తులు భయాందోళన చెందారు. అధికారులు స్పందించి వెంటనే ప్రధాన విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారు. భక్తులకు త్రుటిలో పెనుప్రమాదం తప్పినట్లైంది. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.


పాముకాటుకు బాలుడి మృతి



మహేష్ మృతదేహం

ఏర్పేడు: మండలంలోని శివగిరిపల్లెలో మంగళవారం రాత్రి ఓ బాలుడు పాముకాటుకు గురై మృతి చెందాడు. స్థానికులు కథనం మేరకు వివరాలు.. గ్రామానికి చెందిన మణి, రాధ దంపతుల కుమారుడు మహేష్ (03) మంగళవారం రాత్రి భోజనం చేసి ఇంటిలో నిద్రించాడు. అర్ధరాత్రి మహేష్ ఏడుపుతో తల్లిదండ్రులు మేల్కొన్నారు. అప్పటికే బాలుడి నోటి నుంచి నురుగు రావడం గమనించిన తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో బాలుడు మృతి చెందాడు. గ్రామస్తులు ఇంటిలో గాలించగా నాగుపాము కనిపించడంతో దాన్ని చంపేశారు.

చెక్‌డ్యాంలో పడి వ్యక్తి మృతి



మునిరత్నం మృతదేహం

పూతలపట్టు: చెక్‌డ్యాంలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని బి.జి మిట్టూరు వద్ద బుధవారం జరిగింది. పోలీసులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బాటగంగమ్మ మిట్టూరు దళితవాడకు చెందిన టి. మునిరత్నం(55) మంగళవారం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం మధ్యాహ్నం నీవానదిలో ఏర్పాటు చేసిన ఓ చెక్‌డ్యాం వద్ద మునిరత్నం మృతదేహం ఉండడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పూతలపట్టు ఎస్‌ఐ మురళీమోహన్ సిబ్బందితో మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించారు.

చిత్తూరు | గురువారం | ఆగస్టు | 31 | 2017 సాక్షి

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవచ్చు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

వృషభం: శ్రమాధిక్యం. పనుల్లో తొందరపాటు. ప్రయాణాలలో అవాంతరాలు. వ్యయ ప్రయాసలు. బంధువులతో తగాదాలు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.



మిథునం: చిరకాల స్వప్నం నెరవేరుతుంది. విద్యావకాశాలు. ప్రముఖులతో పరిచయాలు. పలుకుబడి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆర్థిక ప్రగతి. పరిచయాలు పెరుగుతాయి. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

సింహం: పనుల్లో అవాంతరాలు. వృథా ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళ పరిస్థితి.

కన్య: కొన్ని సమస్యలు వేధిస్తాయి. ఆరోగ్యభంగం. ముఖ్యమైన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. దూరప్రయాణాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు పెరుగుతాయి.

తుల: పరిచయాలు పెరుగుతాయి. ఆసక్తికర సమాచారం. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. ఉద్యోగావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

వృశ్చికం: కుటుంబ, ఆరోగ్యసమస్యలు. వ్యయప్రయాసలు. ఆదాయానికి మించిన ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

ధనుస్సు: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. భూములు, వాహనాలు కొంటారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.

మకరం: శ్రమ పెరుగుతుంది. ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా ఒత్తిడులు. దైవ దర్శనాలు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో నిరాశ.

కుంభం: పలుకుబడి పెరుగుతుంది. శుభవార్తలు. వాహనయోగం. చర్చలు ఫలిస్తాయి. వస్తులాభాలు. వ్యాపారాలలో పురోగతి. ఉద్యోగులకు విధుల్లో చికాకులు తొలగుతాయి.

మీనం: పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల సాయం అందుతుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

– సింహంభట్ల సుబ్బారావు

నేడు, రేపు ఎంఎన్‌సీ కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

తిరుపతి అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని తిరుపతి మోడల్ కెరీర్ సెంటర్‌లో గురు, శుక్రవారాల్లో వివిధ మల్టీ నేషనల్ కంపెనీల(ఎంఎన్‌సీ) ట్రైనీస్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ఆర్.లోకనాథం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు, ఐటీఐలో మెకానికల్/ఎలక్ట్రికల్ విభా గాల్లో ఉత్తీర్ణులైన మహిళా అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు. యువకులకు 18–22 ఏళ్ల మధ్య వయసు, యువతులకు 18–24 ఏళ్ల మధ్య వయసు కలిగిన నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఆయా సంస్థల నిబంధనల ప్రకారం జీతాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలోని శ్రీసిటీలో పనిచేసే అవకాశముంటుందని పేర్కొన్నారు. ఇంటర్వ్యూలు రెండు రోజుల పాటు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటాయన్నారు. పూర్తి వివరాలకు 95050 23016, 96761 65850లలో సంప్రదించాలని కోరారు.

నేడు అర్ధగిరి ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి వీరాంజనేయస్వామి ఆలయ మూడో నూతన ధర్మకర్తమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం గురువారం ఉదయం 11 నుంచి 12 గంటల మధ్యలో జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణాధికారి రామకృష్ణా రెడ్డి తెలిపారు. ఎండోమెంటు అసిస్టెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం నిర్వహిస్తారని వివరించారు. పది మంది ట్రస్టుబోర్డు సభ్యులు ప్రమాణస్వీకారం అనంతరం చైర్మన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటారని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ ట్రైనింగ్ కోర్సుకు నేడు ఆఖరు

చిత్తూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా అన్‌ట్రైన్డ్ టీచర్ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి గురువారం చివరి తేదీ అని ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో పనిచేస్తున్న అన్‌ట్రైన్డ్ టీచర్లు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత సర్టిఫికెట్లు పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కోర్సుకు సంబంధించిన తదితర వివరాలకు 96529 16677, 94419 06462, 73966 85595లలో సంప్రదించవచ్చునని తెలిపారు.

ఎన్‌హెచ్‌లపై మద్యం దుకాణాలకు గ్రీన్‌సిగ్నల్

చిత్తూరు అర్బన్: జిల్లాలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో జాతీయ రహదారుల (ఎన్‌హెచ్)పై ఉన్న మద్యం దుకాణాలను ఏర్పాటు చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ఎక్సైజ్ శాఖ కమిషనర్ నుంచి జిల్లా అధికారులకు ఉత్తర్వులు అందాయి. జాతీయ రహదారుల నుంచి 500 మీటర్ల పరిధిలో మద్యం దుకాణాలు, బార్లను ఏర్పాటు చేయకూడదని సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పు మున్సిపాలిటీలు, పట్టణాలకు వర్తించదని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. కోర్టు తీర్పుపై న్యాయ సలహా తీసుకున్న ప్రభుత్వం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోని జాతీయ రహదారులపై మద్యం దుకాణాలు, బార్లను ఏర్పాటు చేసుకోవచ్చునని ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాలో ఇప్పటికే మూడబడ్డ ఆరుబార్లతో పాటు 20కు పైగా మద్యం దుకాణాలు తెరుచుకోనున్నాయి.

రేపు ఎస్వీ వేద విజ్ఞానపీఠం 125వ స్నాతకోత్సవం

తిరుపతి అర్బన్: తిరుమలలోని శ్రీవేంకటేశ్వర వేద విజ్ఞానపీఠం 125వ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నారు. వేదాలు, ఆగమాలు, స్మార్థం, దివ్యప్రబంధ విభాగాలకు చెందిన మొత్తం 76 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయనున్నారు. ఉదయం 9.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. టీటీడీ పెద్దజీయంగార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొంటారు. ఎస్వీ వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కేఎస్ఎస్.అవధాని ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

రేపు ఇసుజు కంపెనీలో అప్రెంటీస్ ఇంటర్వ్యూలు

శ్రీసిటీ(సత్యవేడు): శ్రీసిటీలోని ఇసుజు మోటార్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో ట్రైనీ ఉద్యోగాలకు (అప్రెంటీస్‌కు) సెప్టెంబరు ఒకటో తేదీ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు శ్రీసిటీ హెచ్‌ఆర్ శివకుమార్‌రెడ్డి తెలిపారు. 18–22 మధ్య వయస్సు కలిగి, 2016 లేదా 2017 విద్యా సంవత్సరంలో మెకానికల్, ఆటోమొబైల్, ఈఈఈ, ఎలక్ట్రానిక్ విభాగంలో డిప్లొమా పూర్తి చేసిన పురుష అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. 2017 జూన్ 15 నాటికి 18 సంవత్సరాల వయస్సు ఉండాలని, ఆసక్తిగల అభ్యర్థులు తమ డిప్లొమా ఉత్తీర్ణత సర్టిఫికెట్, మూడు సంవత్సరాల మార్కుల జాబితాలతో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు శ్రీసిటీలోని చెన్నై బిజినెస్ స్కూల్‌లో హాజరుకావాలని తెలిపారు. ఏడాది శిక్షణ కాలంలో నెలకు రూ.10వేలు జీతం, యూనిఫాం, సబ్సిడీ ధరతో భోజనం వసతి, రవాణా సౌకర్యం ఉంటుందని వివరించారు. ఇప్పటికే ట్రైనింగ్ పొంది ఉన్న, అప్రెంటీస్ ట్రైనింగ్‌కు పేరు నమోదు చేసుకున్న అభ్యర్థులు అనర్హులని తెలిపారు.

విమాన ప్రయాణ వేళలు (గురువారం)

1. హైదరాబాద్- తిరుపతి	స్పైస్‌జెట్	ఉదయం 8.10గంటలకు
2.తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉదయం 8.30గంటలకు
3. హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	ఉదయం 9.00గంటలు
4. తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	ఉదయం 9.25గంటలు
5. హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	ఉదయం 10.45గంటలు
6. తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉదయం 11.10గంటలు
7. విశాఖపట్నం–తిరుపతి	ఎయిర్ ఇండియా	ఉదయం 11.00గంటలు
8.తిరుపతి–విశాఖపట్నం	ఎయిర్ ఇండియా	ఉదయం 11.20గంటలు
9. హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	మధ్యాహ్నం12.20 గంట
10. తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	మధ్యాహ్నం12.45గం
11.హైదరాబాద్–తిరుపతి	ఎయిర్ ఇండియా	మధ్యాహ్నం13.45గంటలు
12. తిరుపతి–హైదరాబాద్	ఎయిర్ ఇండియా	మధ్యాహ్నం14.20గంటలు
13. తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	మధ్యాహ్నం13.55గంటలు
14. తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	మధ్యాహ్నం14.15గంటలు
15. హైదరాబాద్–తిరుపతి	ఎయిర్‌కోస్టా	మధ్యాహ్నం15.35గంటలు
16.తిరుపతి–హైదరాబాద్	ఎయిర్‌కోస్టా	సాయంత్రం16.00గంటలు
17. హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	సాయంత్రం18.55గంటలు
18.తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి 19.15 గంటలు
19. హైదరాబాద్- తిరుపతి	ట్రూజెట్	రాత్రి 20.20 గంటలు
20. తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	రాత్రి 20.45 గంటలు
21. హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	రాత్రి 20.05 గంటలు
22 తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి 20.25 గంటలు

తిరుపతి బులియన్

బంగారం	
24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 30,610
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,824
వెండి	
హోల్‌సేల్ ధర (కిలో)	₹ 40,824
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 43.00

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 12 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్డ్	స్కిన్‌లెస్
86	96	136	151

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై	
కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో సౌరాష్ట్ర, కచ్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాలు, ఉత్తర పశ్చిమ బెంగాల్, పశ్చిమ తీర ప్రాంతాల్లో మధ్యస్థం నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో మిగిలిన ప్రాంతాల్లో, జార్ఖండ్, బిహార్, ఉత్తర ప్రదేశ్ పర్వతాలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో, ఉత్తర ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, హరియాణా, పంజాబ్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడతాయి.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

364.58/264.00°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.5	27.6
కోల్‌కతా	35.2	26.0
బెంగళూరు	28.5	31.1
ముంబై	30.5	23.1
చెన్నై	36.1	25.5

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	36.8/27.0	కాకినాడ	33.8/24.0
ఒంగోలు	36.6/26.0	ఖమ్మం	33.0/20.0
చిత్తూరు	36.5/26.0	విశాఖపట్నం	32.7/24.6
తిరుపతి	36.5/26.0	శ్రీకాకుళం	32.6/26.5
అనంతపురం	35.0/25.0	విజయనగరం	32.6/26.5
విజయవాడ	35.0/24.6	నల్లగొండ	32.6/24.0
కడప	34.8/26.0	ఆదిలాబాద్	32.6/21.0
గుంటూరు	34.8/24.0	హైదరాబాద్	32.0/22.3
కర్నూలు	34.6/25.0	రంగారెడ్డి	32.0/22.3
కరీంనగర్	34.2/25.2	నిజామాబాద్	31.9/24.0
ఏలూరు	34.0/25.6	మెదక్	31.7/21.6
రాజమండ్రి	34.0/25.6	వరంగల్	31.6/24.5
తాడేపల్లిగూడెం	34.0/25.6	మహబూబ్‌నగర్	31.4/23.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్

ఉ.07.00 గూఢచారి 117
ఉ.09.30 శేషాద్రి నాయుడు
మ.12.00 పోస్ట్‌మ్యాన్
మ.03.00 శ్రీమతీ వెళ్లొస్తా
సా.06.00 ఆంధ్రుడు




మూవీస్ నౌ

ఉ.08.20 స్పిసిస్
ఉ.10.20 క్లిఫ్ హ్యాంగర్
మ.02.45 రష్ అవర్ 3
సా.05.55 సూపర్‌మాన్ రిటర్న్స్
రా.09.00 టాయ్ స్టోరీ



హెచ్‌బీవో

ఉ.08.09 ఘోస్ట్ షిప్
ఉ.09.42 ఫూల్స్ గుడ్
ఉ.11.38 కుంగ్‌ఫు పాండా 2
సా.05.10 ఐపీ మ్యాన్ 3
రా.07.00 ద అకౌంటెంట్




సోనీ పిక్స్

ఉ.0626 సెంటర్ స్టేజ్
ఉ.11.26 బ్యాటిల్‌షిప్
మ.01.47 ద ఇంక్రెడిబుల్ హల్క్
సా.06.13 వాటర్‌వరల్డ్
రా.09.00 జురాసిక్ పార్క్



మా మూవీస్

ఉ.07.00 పెద్దోడు చిన్నోడు
ఉ.09.00 ఆనంద్
మ.12.00 షాక్
మ.03.00 ఎందుకంటే ప్రేమంట
సా.05.00 సింగం



జీ సినిమా

ఉ.07.50 ఆవారా పాగల్ దీవానా
ఉ.10.54 ఐ
మ.02.42 సిర్ఫ్ తుమ్
సా.05.41 హసీనా మాన్ జాయేగీ
రా.09.00 నామ్ షబానా



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు
లోకనాథం (అర్బన్) - 98855 06087, సుధాకర్‌నాయుడు (కలెక్టరేట్) - 91778 67505, శివప్రసాద్ (ఎడ్యుకేషన్) - 94911 69347
బాలసుందరం (రూరల్) - 9440939873, కిషోర్ (గుడిపాల) - 9440703956, హరీష్ (కార్పొరేషన్) - 81063 28325

సరిగ్గా నెల క్రితం చిత్తూరు నగరంలోని ప్రధాన తపాలా శాఖ కార్యాలయానికి వెళ్లే దారిలో కొత్తగా వేసిన సిమెంట్ రోడ్డు దుస్థితి ఇది. దాదాపు రూ.9.50 లక్షలతో వేసిన రోడ్డులో సిమెంటు కనిపించక పోగా.. గులక రాళ్లు మాత్రం ఇలా తేలిపోయాయి. అన్నీ తెలిసినా కాంట్రాక్టర్‌కు బిల్లు చెల్లించడం కోసం రోడ్డు బ్రహ్మాండంగా ఉందంటూ అధికారులు ఫైళ్లపై సంతకాలు చేసి వెంటనే పంపించారు.

చిత్తూరు నగరంలోని గురునగర్ కాలనీ రోడ్డు మధ్యలో ఇలా కూరుకుపోయింది. 28 రోజుల క్రితం రూ.10 లక్షలతో వేసిన బీటీ రోడ్డు అప్పడే ఇలా దిగబడిపోయి గుంతలా తయారయ్యింది. ప్రజాధనం దుర్వినియోగం అయినా పర్లేదు కానీ.. కాంట్రాక్టర్ నష్టపోకూడదని కార్పొరేషన్ అధికారులు బిల్లులు ఇచ్చేయాలని కమిషనర్‌కు ఫైలు పంపారు.



తపాల కార్యాలయం వద్ద మట్టిరోడ్డును తలపిస్తున్న సీసీరోడ్డు



గురునగర్ కాలనీలో నెల రోజులకే కుంగిపోయిన బీటీ రోడ్డు

బిల్లుల జాతర..

రోడ్లంతా కంకర

- నగరంలో అధ్వానంగా రోడ్ల నిర్మాణం
- నెల రోజులకే కంకర తేలుతున్న వైనం
- కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే
- భారీగా ప్రజాధనం దుర్వినియోగం

చిత్తూరు అర్బన్: రూ.కోట్లు వెచ్చించి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. కార్పొరేషన్‌లోని కొందరు అధికారులు వారి కళ్లకు నోట్ల కట్టల్ని అడ్డుపెట్టుకుని పనుల నాణ్యతను గాలికి వదిలేశారు. తుదిగా రోడ్ల మన్నిక రాకపోవడం.. మళ్లీ వాటినే కొత్తగా నిర్మించడానికి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం చిత్తూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో సర్వ సాధారణంగా మారిపోయింది.

అధికారులు ఏం చేస్తున్నట్లో..

రోడ్లు, కాలువలు, పార్కులు ఇలా పనులు ఏవైనా అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి. ఓ పనిని ప్రారంభించడానికి ముందు రోడ్డు ఎంత మందంతో వేయాలి..? పొడవు, వెడల్పు లాంటి అంశాలతో అంచనాలు తయారు చేసే అధికారులు పనులు మొదలుపెట్టగానే వీటిని మరిచిపోతున్నారు. పనులు జరిగే చోట వర్క్ ఇన్‌స్పెక్టర్ తప్పనిసరిగా ఉండాలి. అసిస్టెంట్ ఇంజినీరు రోజుకు కనీసం 6 గంటలు పనులు జరుగుతున్న చోట పర్యవేక్షించాలి. ఇక డిప్యూటీ ఎగ్జికూటివ్ ఇంజినీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ లోటుపాట్లను సవరిస్తూ ఉండాలి. ఇందులో మన, తన అనే బేధం లేకుండా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అధికారులు కాపలాగా ఉండాలి. మేయర్, కమిషనర్ సైతం పనులు జరుగుతున్న పరిస్థితి క్షేత్రస్థాయికి వెళ్లి తెలుసుకోవాలి. కానీ కార్పొరేషన్ కార్యాలయంలో చిల్లర కాసులకు కక్కుర్తి పడుతున్న కొందరు అధికారులు తూతూ మంత్రంగా పనులు జరిగే ప్రాంతాలకు వెళుతున్నారు. ఎలాంటి పనిలోనైనా చిన్నపాటి లోపం ఉంటుంది. కానీ ఇక్కడి అధికారులు లోపాలను పైకెత్తి చూపిన దాఖలాలు లేవు. ఇక క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం నిత్యం ఏసీ గదుల్లో కూర్చుని కాంట్రాక్టర్లతో కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం గడిపేస్తుండటంతో నాణ్యత తేలిపోతోంది.

శృతి మించుతున్న వైనం..

మరోవైపు కార్పొరేషన్‌లో పనులు చేసే కొందరు కాంట్రాక్టర్ల తీరు వివాదాలకు దారితీస్తోంది. ఏఈలు పనులను తనిఖీ చేయడానికి వెళితే తనకు తెలియకుండా పనిజరిగే ప్రాంతానికి ఎందుకొచ్చావంటూ కొందరు కాంట్రాక్టర్లు గద్దిస్తున్నారు. దీనికితోడు చాలా మంది కాంట్రాక్టర్లు అధికారపార్టీ నాయకులకు దగ్గరగా ఉన్న వ్యక్తులు కావడం, నేతల సామాజిక వర్గాలతో పోల్చి చూస్తుండటంతో తాము ఏమీ మాట్లాడలేకున్నామని కొందరు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుదిగా ప్రజాధనం దుర్వినియోగం అవడం తప్ప మరో మార్గం లేదని అధికారులు చెప్పకనే చెబుతున్నారు.

ఆరు నెలలుగా జీతాల్లేవ్..

ఆసుపత్రి కాంట్రాక్టు కార్మికుల ఆవేదన



మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న ఆసుపత్రి కాంట్రాక్టు ఉద్యోగులు, నేతలు

చిత్తూరు అర్బన్: ఆర్నెళ్లుగా జీతాలు ఇవ్వకపోవడంతో రోడ్డున పడ్డామని.. ఇప్పటికైనా అధికారులు, నేతలు పట్టించుకోకుంటే వీధిన పడడం ఖాయమని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆసుపత్రి ఎదుట ఉద్యోగులంతా కలిసి మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వీరికి ఏఐటీయూసీ నాయకులు సైతం మద్దతు పలికారు. ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు నాగరాజన్ మాట్లాడుతూ గత ఆర్నెళ్లుగా కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతకాలన్నారు. కార్మికుల చేత పనులు చేయించుకుంటూ వేతనాలు ఇవ్వకుంటే వారి కుటుంబాలు ఏం తినాలని, పిల్లలు ఎలా బతకాలన్నారు. ఆసుపత్రి అధికారులను అడిగితే అపోలో వారిపై చెప్పడం.. అపోలో వారిని అడిగితే తమకు తెలియని చెప్పి ఇరువురు తప్పించుకుంటున్నారన్నారు. దీనిపై వారం రోజులుగా కార్మికులు ఆందోళనలు చేస్తున్నా ఒక్కరిలోనూ స్పందనలేదన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఉన్న కలెక్టర్ కల్పించుకుని కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు సైతం కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి వేతనాలు ఇప్పించడానికి చొరవ చూపాలన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు జయచంద్ర, చంద్ర, గోపినాద్, బాలాజీరావు, కృష్ణవేణి, రాజారామ్, రవిరెడ్డి, శంకర్, మూర్తి, విక్టోరియా, వరలక్ష్మి, సుందరాజన్, బాలాజీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మెప్మా పీడీ చినతాతయ్య రాక

చిత్తూరు అర్బన్: పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) రాష్ట్ర పథక సంచాలకులు చినతాతయ్య గురువారం చిత్తూరు నగరానికి రానున్నారు. ఉదయం 10.30 గంటలకు నగర పాలక సంస్థ కార్యాలయానికి చేరుకుని మహిళా సంఘాలతో ఆయన ముఖాముఖి నిర్వహించనున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, జీవనోపాధిపై చర్చించనున్నారు.

పార్కులో పారిశుద్ధ్య పనులు

చిత్తూరు అర్బన్: నగరంలోని గంగినేని చెరువులో బుధవారం కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛ భారత్‌లో భాగంగా పిచ్చిమొక్కలను తొలగించారు. అలాగే పలమనేరు రోడ్డు, వేలూరు రోడ్లల్లోని కాలువల్లో పూడుకుపోయిన వ్యర్థాలను తీసివేశారు.

లక్ష్యం కనుమరుగు

- ముందుకు సాగని స్వచ్ఛభారత్
- ఏడు నెలలుగా మరుగుదొడ్ల లబ్ధిదారులకు అందని బిల్లులు
- రూ.22.63 కోట్ల బిల్లులు పెండింగ్
- 70 శాతం నిలిచిపోయిన నిర్మాణాలు


గుర్రంకొండలో నిర్మాణం పూర్తి చేసుకొన్న మరుగుదొడ్డి

ప్రతి కుటుంబమూ మరుగుదొడ్డి నిర్మించుకుని తద్వారా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రభుత్వ నిర్లక్ష్యం..అధికారుల అలసత్వం వల్ల లక్ష్యం నీరుగారిపోతోంది. ఏడు నెలలుగా లబ్ధిదారులకు బిల్లులు అందలేదు. ఈ కారణంగా 70 శాతం నిర్మాణాలు ముందుకు సాగడం లేదు.

గుర్రంకొండ: స్వచ్ఛ భారత్ పథకంలో భాగంగా జిల్లాలోనూ ప్రతిఏటా మరుగుదొడ్లు మంజూరు చేస్తున్నారు. మంజూరు చేయడంతోనే తమ పని అయిపోయింది అన్నట్లు అధికారులు వ్యవహరిస్తుండడంతో లబ్ధిదారులు వాటిని నిర్మించుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో బిల్లులు అందకపోవడంతో చాలా మంది వాటిని అర్ధంతరంగా వదిలేశారు. ఇప్పటివరకు కేవలం 30శాతం మేరకే నిర్మాణాలు పూర్తి అయ్యాయి. వరుసగా మూడు సంవత్సరాలు సరాసరిన 30 నుంచి 35 శాతం మేరకే నిర్మాణాలు జరిగాయి. 15శాతం మంది మొదటి దశలోనే నిర్మాణాలు నిలిపివేశారు. ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు అందకపోవడంతో మరుగుదొడ్లు మంజూరైన పలువురు లబ్ధిదారులు ఇంతవరకు నిర్మాణాలపై ఆసక్తి చూపించడం లేదు. జిల్లా మొత్తం మీద రూ.22.63కోట్ల మేరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

ఇప్పటివరకు మంజూరైన మరుగుదొడ్లు

సంవత్సరం	మంజూరైనవి	నిర్మాణంలో ఉన్నవి	పూర్తయినవి
2015–16	48,685	8,594	14,635
2016–17	59,630	8,883	18,933
2017–18	43,464	9,939	7,798

యూనిట్ విలువ

బాత్‌రూమ్ సహా మరుగుదొడ్డి నిర్మించుకొంటే రూ.15 వేలు, కేవలం లెట్రిన్ మాత్రమే నిర్మించుకుంటే రూ.12 వేలు మంజూరు చేస్తారు. గుంత తవ్వుకొని బండరాళ్లతో గుంత నిర్మించుకుంటే రూ.1000 మొదటి విడత బిల్లుగా చెల్లిస్తారు. మిగిలిన గోడలు, పైకప్పు, లోపల లెట్రిన్ బేసిన్, డోర్లు సహా మిగిలిన నిర్మాణం పూర్తి చేసుకుంటే రూ.14వేలు, కేవలం లెట్రిన్ అయితే రూ.11 వేలు మంజూరు చేస్తారు. లబ్ధిదారుడు తనకున్న స్థలంలో అవసరమైన కొలతల మేరకు మరుగుదొడ్డి నిర్మించుకోవచ్చు.

ఇదీ ప్రస్తుత పరిస్థితి

మరుగుదొడ్లు నిర్మించుకొని ఏడునెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇంతవరకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాల వారు అప్పులు చేసి మరీ మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. బిల్లులు మంజూరు కాకపోవడంతో వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నామని పలువురు లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. నెలల తరబడి మండల పరిషత్ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే వారు లేరు. లంచాలు ఇస్తేనే బిల్లులు పెడతామనే డిమాండ్లూ కొన్నిచోట్ల ఎదురవుతున్నాయి. పలు మండలాల్లో లబ్ధిదారులు బిల్లులు మంజూరు చేయాలంటూ మండల పరిషత్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. కొందరు లబ్ధిదారులు కట్టుకున్న మరుగుదొడ్డిని వాడుకోలేని పరిస్థితి ఉంది. ఎందుకంటే వాటిని వాడేస్తే బిల్లులు ఇవ్వరని భయపడుతున్నారు.


కొత్తపల్లెలో మొదటి దశలోనే నిలిచిపోయిన మరుగుదొడ్డి

బిల్లులు మంజూరు కాలేదు



అష్టకష్టాలూ పడి మరుగుదొడ్డి నిర్మించుకున్నాం. అధికారులు వచ్చి కొలతలు తీసుకెళ్లి మూడు నెలలకుపైగా అవుతోంది. ఇంతవరకు బిల్లులు ఇవ్వలేదు. కూలినాలీ చేసుకుని సంపాదించుకున్న డబ్బుతో మరుగుదొడ్డి నిర్మించుకున్నాం. అధికారులు కనికరించి వెంటనే బిల్లులు మంజూరు చేయాలి. – రెడ్డెప్ప, పార్యంపల్లె

ఏడు నెలలుగా తిరుగుతున్నాను



మరుగుదొడ్డి బిల్లుల కోసం మండల పరిషత్ కార్యాలయం చుట్టూ ఏడు నెలలుగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. మంజూరైన నెలలోపే మరుగుదొడ్డి నిర్మించుకున్నాను. ఇంతవరకు పైసా రాలేదు. కనీసం మొదటి బిల్లు కుడా ఇవ్వలేదు. అధికారుల వద్దకు వెళితే చీదరించుకుంటున్నారు. – షఫీఖాన్, కంద్రిగ

బెంగళూరు బస్టాండ్‌లోనే రిజర్వేషన్ కౌంటర్

సాక్షి ఎఫెక్ట్

తిరుపతి సిటీ: బెంగళూరు సిటీలోని బస్టాండ్ టెర్మినల్–3లోనే ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పాట్లు చేస్తున్నట్లు అక్కడి అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఎస్‌వీ ప్రభాకర్ తెలిపారు. బెంగళూరు సిటీలోని టెర్మినల్–3 ప్రాంతంలో బస్సులు నిలిచే చోటుకు, రిజర్వేషన్ కౌంటర్‌కు కిలోమీటర్ దూరం ఉండడంతో ప్రయాణికులు, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులపై బుధవారం సాక్షి దినపత్రిలో ప్రచురితమైన 'ఆర్టీసీ రిజర్వేషన్.. ఆమడ దూరం' అనే వార్తకు ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించారు. బెంగళూరు సిటీ ఏపీఎస్ ఆర్టీసీ ఏటీఎం ఎస్వీ ప్రభాకర్ మాట్లాడుతూ టెర్మినల్–3లో బస్టాండు, రిజర్వేషన్ కౌంటర్లు ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఆర్టీసీ ఎండీ ద్వారా కర్ణాటక ఆర్టీసీ ఎండీకి నివేదిక లేఖను బుధవారం పంపినట్లు వెల్లడించారు. నివేదిక ఆధారంగా మరో వారం రోజుల్లో బస్టాండు, రిజర్వేషన్ కౌంటర్‌లను ఒకే చోట ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏళ్ల తరబడి ఉన్న సమస్యను పత్రికలో ప్రచురించి పరిష్కారం దిశగా చొరవ చూపినందుకు జిల్లాలోని ఆర్టీసీ అధికారులు, యూనియన్ నాయకులు, సిబ్బంది సాక్షి యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

10న రాష్ట్ర సదస్సుకు తరలిరండి



విలేకర్లతో మాట్లాడుతున్న రవీంద్రనాథ్

తిరుపతి కల్చరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సెప్టంబర్ 10న విజయవాడలో చేపట్టే కార్మిక వర్గాల ఉమ్మడి రాష్ట్ర స్థాయి సదస్సుకు పెద్ద ఎత్తున్న తరలిరావాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్.రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసమే పని చేస్తోందన్నారు. విజయవాడలో చేపట్టే రాష్ట్ర సదస్సులో ఉమ్మడి ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.హరికృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షుడు జె.రామచంద్రయ్య, జిల్లా సహాయ కార్యదర్శి రాధాకృష్ణ, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీరాములు, నగర ప్రధాన కార్యదర్శి ఎన్‌డీ రవి పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ సీపీ మహిళా విభాగంలో నియామకాలు


మహిళా నేతలతో భూమన కరుణాకరరెడ్డి, గాయత్రీదేవి, దామినేటి కేశవులు

తిరుపతి మంగళం: వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర ప్రధాన ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా మహిళా విభాగంలో పలువురికి పదోన్నతి కల్పిస్తూ నియమాకపత్రాలను అందించారు. పార్టీ మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలిగా బత్తల గీతాయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి.రమణమ్మ, పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ప్రమీలమ్మ, కృపావతిని నియమిస్తూ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గాయత్రీదేవి, పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు దామినేటి కేశవులు ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకరరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు పదోన్నతులు కల్పిస్తూ పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ మాత్రమేనన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాయన్నారు. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గాయత్రీదేవి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న సంకల్పంతో జగనన్న కృషి చేస్తున్నారన్నారు. జగనన్న అధికారంలోకి వస్తేనే మహిళా సాధికారత సాధ్యమన్నారు. పార్టీ నాయకులు తలారి రాజేంద్ర, దామినేటి కేశవులు, చెలికం కుసుమ, చెరుకూరి పుష్పాచౌదరి, రమణమ్మ, మునస్వామి, వాసు, భానుప్రకాష్, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

ఆదాయం దిశగా ముందడుగు

- జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న

పాకాల: చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రంలో ఆదాయం కన్నా వ్యయమే ఎక్కువగా ఉందని, ఆదాయం పెంచుకునే దిశగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. బుధవారం పాకాల గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల నుంచి తడి, పొడి చెత్తను సేకరించాలని సూచించారు. ఆదాయ వనరులు పెంచుకోవాలన్నారు. ఈ కేంద్రంలో కూరగాయల పెంపకం మీద దృష్టి పెడితే ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన ఉద్యానవనాన్ని చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కీర్తి, జెడ్పీ సీఈఓ రవికుమార్, డీపీఓ కేఎల్ ప్రభాకర్‌రావు, డీసీ రాధమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు సురేష్‌కుమార్, ఎంపీడీఓ నటరాజన్, ఆర్‌ఐ రిషివర్మ, ఏపీఓ దీప తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న

శ్రీరామాలో వర్క్‌షాప్ ముగింపు

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి కరకంబాడిరోడ్డులోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఈసీఈ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఎంబెడెడ్ సిస్టమ్స్‌పై సోమవారం నుంచి నిర్వహించిన వర్క్‌షాప్ బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత టెక్నాలజీ రంగం ఎంబెడెడ్ సిస్టమ్స్‌పైనే ఆధారపడి ఉందన్నారు. ఈ రంగంలో నైపుణ్యం సాధిస్తే ఉద్యోగావకాశాలు లభిస్తాయని, దీనికోసమే వర్క్‌షాప్‌ను ఫైనలియర్ విద్యార్థులకు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మన్నెం రామసుబ్బారెడ్డి, మన్నెం అరవింద్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.జయచంద్ర, విభాగాధిపతి ఏఎం.గుణశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలు రైళ్లు ఆలస్యం

- ముంబయిలో వరదల ఎఫెక్ట్

తిరుపతి అర్బన్: ముంబయిలో వరద ఉధృతి కారణంగా జిల్లాలోని పలు ప్రాంతాల మీదుగా నడుస్తున్న రైళ్లు గంటల కొద్దీ ఆలస్యంగా నడుస్తున్నాయి. వీటిలో ముంబయి– కన్యాకుమారి మధ్య తిరుపతి మీదుగా నడుస్తున్న జయంతి ఎక్స్‌ప్రెస్ బుధవారం 11 గంటలు ఆలస్యంగా నడుస్తుందని రైల్వే మేనేజర్ సుబోధ్‌మిత్ర తెలిపారు. ఈ రైలు ప్రతిరోజు ముంబయి నుంచి కన్యాకుమారి వెళుతూ మధ్యాహ్నం 3.10 గంటలకు తిరుపతికి చేరుకోవాల్సి ఉంది. గురువారం వేకువ జామున 2 గంటలకు రానుందని పేర్కొన్నారు. అలాగే రేణిగుంట మీదుగా నడుస్తున్న రెండు రైళ్లు కూడా గంటల తరబడి ఆలస్యంగా నడుస్తున్నాయని మేనేజర్ పేర్కొన్నారు. వాటిల్లో ముంబయి–నాగర్‌కోయిల్ మధ్య నడిచే బాలాజీ ఎక్స్‌ప్రెస్, చెన్నై–దాదర్ మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ రైళ్లు తీవ్ర ఆలస్యంగా నడుస్తున్నాయని ప్రకటించారు. ఈ రైళ్ల ఆలస్యంతో తిరుపతి రైల్వే స్టేషన్‌లో ముంబయి ప్రయాణికుల సౌకర్యార్థం ఉచిత ఆహారం, తాగునీటి సరఫరా కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సహాయాన్ని ముంబయిలో వరదలు తగ్గే వరకు కొనసాగించనున్నారు.

1 నుంచి పాఠశాలల్లో 'స్వచ్ఛ' ఉత్సవాలు

- పచ్చదనం పెంపునకే మొక్కలు నాటే కార్యక్రమం
- వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు పోటీలు
- నిధులు కేటాయించాలి అంటున్న ఉపాధ్యాయ సంఘాలు



మదనపల్లె సిటీ:

ప్రభుత్వ పాఠశాలల్లో సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 15 వరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ విద్యాలయ' ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల పరిధిలో ఉన్న పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేశారు. 15 రోజుల పాటు జరిగే కార్యక్రమాల వివరాలు పాఠశాలలకు పంపారు. అయితే ఇంత పెద్ద కార్యక్రమానికి నిధులు మంజూరు చేయకపోవడంతో ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. నిధులు లేకుండా కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలని ప్రశ్నిస్తున్నారు. స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. ప్రజలకు తెలియజేసేందుకు అవగాహన ర్యాలీలు, మొక్కలు నాటడం, వాటి వల్ల కలిగే ఉపయోగాలు, మొక్కలను దత్తత తీసుకోవడం, పాఠశాలలను అలంకరించడం వంటివి చేపట్టాలని సూచించారు. పిల్లలకు వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, ఆటలు, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామని తెలిపారు.

రోజు వారి కార్యక్రమ వివరాలు..

2017 సెప్టెంబర్ 1వ తేదీన.. స్వచ్ఛ విద్యాలయంపై మండల స్థాయిలో జెడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల ప్రధానోధ్యాయులతో అవగాహన సదస్సు ఏర్పాటు.

4వ తేదీన.. పాఠశాల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్ఎంసీ చైర్మన్, సభ్యులచే ఏఎన్ఎం, అంగన్‌వాడీ వర్కర్లు, మహిళా సభ్యులచే అవగాహన, ర్యాలీల నిర్వహణ.

5వ తేదీన.. వన మహోత్సవ నిర్వహణ.. మొక్కలు నాటడం, మొక్కల వల్ల ఉపయోగాలు విద్యార్థులకు వివరించడం. నాటిన మొక్కల దత్తత కార్యక్రమం.

6వ తేదీ.. పాఠశాలల్లో పాతఫైల్స్ (ఉపయోగపడని) పాడైపోయిన ఫర్నీచర్, ఉపయోగపడని పరికరాలు, సామగ్రి మొదలగు వాటిని పాఠశాల నుంచి తొలగించడం.

7వ తేదీ.. పాఠశాల, తరగతి గదులను అలంకరించడం, రికార్డులు, పిల్లల పుస్తకాలకు అట్టలు వేసుకునే కార్యక్రమం.

8వ తేదీ.. పాఠశాల స్థాయిలో పిల్లలకు 'స్వచ్ఛ విద్యాలయ'పై వ్యాసరచన, క్విజ్, డ్రాయింగ్, వక్తృత్వం, ఆటలు, పాటల పోటీలు నిర్వహణ, బహుమతుల ప్రదానం కార్యక్రమం.

11వ తేదీ.. పోటీల్లో పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు కాంప్లెక్స్ స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం.

12వ తేదీ.. విద్యాలయ ప్రాంగణంలో ఉన్న టాయిలెట్స్‌ను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెచ్చుకోవడం, రన్నింగ్ వాటర్ సదుపాయం లేకుంటే దాతల సహాయంతో ఏర్పాటు చేసుకోవడం, చేతులు శుభ్రపరిచే దినోత్సవం నిర్వహించడం.

13న కాంప్లెక్స్ స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మండల స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతుల ప్రదానం.

14న విద్యాలయంలో స్వచ్ఛత కోసం జరిగిన కార్యక్రమాల ఫొటో ప్రదర్శన ఏర్పాటు, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం.

15న మండల స్థాయిలో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతుల అందజేత.

కార్యక్రమానికి నిధులు కేటాయించాలి..



స్వచ్ఛ విద్యాలయ కార్యక్రమం మంచిదే. అయితే ఇందుకు నిధులు కేటాయించాలి. పాఠశాలల్లో 15 రోజుల పాటు కార్యక్రమం చేపట్టాలంటే ఆర్థిక వనరులు అవసరం. కార్యక్రమం విజయవంతానికి ఉపాధ్యాయుల తోడ్పాటు అవసరం. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి చర్యలు తీసుకోవాలి.

– పి.ఢిల్లీప్రసాద్, ఎస్టీయూ, రాష్ట్ర కార్యదర్శి

ద్రవిడ వర్సిటీలో మోకాళ్లపై కూర్చొని నిరసన



మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు

గుడుపల్లె: సమస్యలను పరిష్కరించాలని ద్రవిడ వర్సిటీలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నిరసనకు దిగారు. బుధవారం ద్రవిడ వర్సిటీలోని మెయిన్ గేటు వద్ద ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు నినాదాలు చేస్తూ మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. వర్సిటీ ప్రారంభం నుంచి పని చేస్తున్న తమకు ఇప్పటికీ ఉద్యోగ భద్రత ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కొంతమంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు రిటైర్డ్ అయ్యారని, మరికొందరికి వయో పరిమితి దాటుతున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు. వర్సిటీలో ఔట్‌సోర్సింగ్ ద్వారా పని చేస్తున్న 291 మందికి ఉద్యోగ భద్రత కల్పించే వరకు నిరసనలు కొనసాగిస్తామన్నారు.

విధుల నుంచి గుర్రంకొండ ఆర్ఐ తొలగింపు

గుర్రంకొండ: లంచం తీసుకుంటూ పట్టుబడిన గుర్రంకొండ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కుమార్‌రెడ్డిని విధుల నుంచి తొలగించారు. గతంలో ఇతను పుంగనూరు ఆర్ఐగా పని చేస్తున్న సమయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. అప్పటి నుంచి కేసు ఏసీబీ కోర్టులో నడుస్తోంది. ఇటీవల ఆర్ఐను విధుల నుంచి పూర్తిస్థాయిలో తొలగించాల్సిందిగా కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఉదయ్‌కుమార్ రెడ్డిని విధుల నుంచి తొలగించాల్సిందిగా రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాకలెక్టర్ ప్రభుత్వ ఉత్తర్వులను స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి పంపించారు. వారి ఆదేశాల మేరకు ఆర్ఐకు ఉత్తర్వుల కాపీని అందజేసి విధుల నుంచి తొలగించారు. ఈవిషయమై తహశీల్దార్ రవిచంద్రన్‌ను వివరణ కోరగా జిల్లా కలెక్టర్ పంపిన ఉత్తర్వుల మేరకు ఆర్ఐ ఉదయ్‌కుమార్ రెడ్డిని విధుల నుంచి తొలగించామని పేర్కొన్నారు. కాగా ఇదే తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఇద్దరు ఆర్ఐలు కూడా ఏసీబీకి పట్టుబడడం గమనార్హం.

ఆందోళన కలిగిస్తున్న రైతుల ఆత్మహత్యలు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్రావ్

యూనివర్సిటీ క్యాంపస్: దేశంలో రోజురోజుకు పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛాంధ్ర మిషన్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సీఎల్ వెంకట్రావ్ పేర్కొన్నారు. ఎస్వీయూ సోషియాలజీ విభాగంలో 'దేశంలో రైతుల ఆత్మహత్యలు–పరిష్కార మార్గాలు' అనే అంశంపై జరుగుతున్న జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మనదేశంలో సంవత్సరానికి లక్షా 70 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దేశంలో 60శాతం మంది వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. అయితే కరువులు, వరదలు, నకిలీ మందులు, ఎరువుల వల్ల వ్యవసాయ రంగం గిట్టుబాటు కాక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. రైతు ఆత్మహత్యలపై అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ భాస్కర్, పాలకమండలి సభ్యుడు బాలసిద్ధముని, అధ్యాపకుడు స్టాన్లీ జయకుమార్, నరసింహరాజులు పాల్గొన్నారు.

1,500 ఇళ్లు పూర్తి చేయకుంటే ఇంటికే..

- పురోగతిలో చివరి స్థానంలో నిలిచే ఐదుగురు ఏఈలపై సస్పెన్షన్
- మరో ఐదుగురు వర్క్ ఇన్‌స్పెక్టర్లను తొలగిస్తాం
- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రద్యుమ్న హెచ్చరిక

బి.కొత్తకోట: ''ఎన్టీఆర్ గృహ నిర్మాణాల్లో ఆశించిన మేరకు పురోగతిలేదు. శనివారం సాయంత్రానికి జిల్లాలో 1,500 ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి. లేదంటే కఠిన చర్యలే'' అని కలెక్టర్ ప్రద్యుమ్న పేర్కొన్నారు. బుధవారం ఆయన జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్, ఈఈలు, డీఈలు, ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు 208 మందితో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు మంజూరైన 15,600 ఇళ్ల నిర్మాణాల్లో ప్రతివారం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడం లేదని అన్నారు. ఒక్కో వర్క్ ఇన్‌స్పెక్టర్ వారానికి 12 ఇళ్లు పూర్తి చేయించాలన్న లక్ష్యం ఆచరించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుత వారంలో 1500 ఇళ్లు పూర్తి చేయాల్సి ఉంటే కేవలం 154 ఇళ్లు మాత్రమే పూర్తి చేశారన్నారు. మిగిలిన ఇళ్లు గురువారం (ఒక్క రోజే) నాటికి పూర్తి చేసి శనివారం నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ లక్ష్యం సాధించని పక్షంలో 10 మందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. పురోగతిలో చివరి ఐదుస్థానాల్లో ఉండే ఏఈలను సస్పెన్షన్ చేస్తానని, చివరి ఐదుస్థానాల్లో ఉండే వర్క్ ఇన్‌స్పెక్టర్లను విధుల నుంచి తొలగిస్తానని తెలిపారు. దీనిపై ప్రాజెక్టు డైరెక్టర్ ధనుంజయుడు మాట్లాడుతూ గత రెండురోజులుగా పూర్తైన ఇళ్ల వివరాలు, జియో ట్యాగింగ్‌కు ఒకరోజు సమయం పడుతుందని దీనికి సంబంధించిన ఇళ్లు, గురువారానికి పూర్తయ్యే ఇళ్లసంఖ్యతో కలిసి జాబితా సిద్ధం చేసి కలెక్టర్‌కు నివేదిస్తామని చెప్పారు. లక్ష్యం సాధించని ఏఈలను సస్పెన్షన్, వర్క్ ఇన్‌స్పెక్టర్లను తొలగిస్తామని కలెక్టర్ ఆదేశించినట్టు చెప్పారు.

విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించాలి

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రాథమిక స్థాయి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి నైపుణ్యాలను మరింత పెంపొందించాలని సర్వ శిక్షా అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ గుర్రం శ్రీనివాస్ అన్నారు. బుధవారం విద్యాశాఖా మంత్రి గంటాశ్రీనివాసరావు, రాష్ట్ర సర్వశిక్షా అభియాన్ అధికారులు అన్ని జిల్లాల పీఓలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్పీడీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న కేజీబీవీ పాఠశాలల సమస్యలపై సమీక్షించారు. అన్ని కేజీబీవీ పాఠశాలల్లో ప్రహరీగోడలు, తాగునీటి సౌకర్యం, మధ్యాహ్న భోజనం సక్రమంగా అందేలా చూడాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో సెక్టోరియల్ అధికారులు ఎందుకు తనిఖీలు నిర్వహించడం లేదని పీఓపై మండిపడ్డారు. జిల్లాలో 1.40 లక్షల మంది విద్యార్థులకు ఇప్పటికీ యూనిఫాం అందలేదని జిల్లా అధికారులు ఆయనకు తెలిపారు. కేజీబీవీ విద్యార్థుల్లో అకడమిక్, క్రీడల్లో ప్రతిభ చూపిన వారిని చిల్డ్రన్స్ డే రోజున సత్కరించాలన్నారు. ఇన్‌చార్జి పీఓ శామ్యూల్, ఇన్‌చార్జి ఏఎంఓ రమేష్‌బాబు, అసిస్టెంట్ ఏఎంఓ లోకనాథం, ఇన్‌చార్జి ఏపీఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.



ఒత్తిడి వ్యసనాలకు దగ్గర చేస్తోంది. సరదాగా మొదలైన అలవాటు మనకు తెలియకుండానే మనలో అంతర్భాగమైపోతోంది. విడిచిపెట్టలేనంతగా పెన వేసుకుపోతోంది. వయసుతో సంబంధం లేకుండా వ్యసనాల బారిన పడుతున్నారు. సిగరెట్టు, మందు, డ్రగ్స్, జూదం అన్నీ వ్యసనమైపోయాయి. వయసు ప్రభావం..తల్లి దండ్రుల పర్యవేక్షణ లేకపోవడం కారణంగా యువతరం చెడు అలవాట్లకు దగ్గరవుతోంది. అది వ్యసనంగా మారి భవిష్యత్తును అంధకారం చేస్తోంది. ఉరుకులపరుగుల జీవనంలో ఆప్యాయంగా మాట్లాడేవారు అరుదైపోయారు. ఈ నేపథ్యంలో ఎవరికి వారు ఏదో ఒక వ్యసనానికి చేరువవుతున్నారు. ఇప్పటికైనా మేల్కోపోతే జీవితం మసకబారిపోవడం ఖాయమని మానసిక విశ్లేషకులు చెబుతున్నారు.

– తిరుపతి క్రైం



అలవాట్లు వేరు, వ్యసనాలు వేరు. వ్యసనం అనారోగ్యహేతువు. మనిషి శారీరక ఆరోగ్యానికి హానికరం వ్యసనం. జూదం, మద్యపానం, వేట, పరస్త్రీ లాలిత్యం, దొంగతనం, అనవసర ఖర్చులు, దండించడం వంటి ఏడు వ్యసనాలేగాక ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న మరో వ్యసనం సెల్‌ఫోన్ వాడకం. ఈ వ్యసనం ఇప్పుడు చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ కుదిపేస్తుంది. దీనికి చికిత్స కూడా లేదంటే నమ్మండి.

గుడికెళ్లినా, బడికెళ్లినా మొబైల్ వెంటపెట్టుకుని పోతున్నారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే పక్కన ఉన్న మనుషుల్ని మరిచిపోతుంటారు. ఈ మొబైల్ ఫోబియా ఎందరి ప్రాణాల్ని బలిగొందో చెప్పలేం. సెల్ మాట్లాడుతూ మేడ మీద నుంచి పడిపోయిన వాళ్లు, రోడ్డు ప్రమాదాలకు గురైన వాళ్లూ ఉన్నారు. కుటుంబంలో భార్య, భర్త, పిల్లలు, తల్లిదండ్రీ ఇలా ఎవరినీ ఎవరు పట్టించుకోలేనంతగా ఈ సెల్‌ఫోన్ ప్రభావితం చేస్తోంది. ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్, మెసేజింగ్, చాటింగ్‌ల పేరిట గంటల కొద్దీ సెల్‌ఫోన్లతో కాలం గడుపుతున్నారు. దీని వల్ల కుటుంబాల్లో బంధుత్వాలు, మావన సంబంధాలు పూర్తిగా కనుమరుగవుతున్నాయని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. గతంలో ఎవరిదైనా ఫోన్ నంబరు అడిగితే వెంటనే చెప్పే వారు..ఇప్పుడు మనకు కావాల్సిన నంబర్‌కూడా గుర్తుంచుకోవడం లేదు. అంతా ఫోన్ మెమెరీలో ఉంటుందని ధీమా. ప్రతీది గూగుల్‌లో వెతికితే పరిష్కారం దొరుకుతుందిలే అంటూ జ్ఞాపక శక్తిని, ఆలోచనా శక్తిని కూడా పోగొట్టుకుంటున్నాం. ఇది ఇంకా ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందోనన్న ఆందోళన సర్వత్రా వ్యక్తం అవుతోంది.

వ్యసనాల విషవృక్షం

దృఢమైన బాంధవ్యాలు ఉండాలి



పూర్వం ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అందులో పెద్దవారు ఉండేవారు. పిల్లల నడవడికను ఒక కంట కనిపెడుతుండేవారు. అవసరం మేరకు చొరవ తీసుకుని వారిని మందలించేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భార్య, భర్త ఉద్యోగాల పేరిట బయటకు పోతున్నారు. పిల్లలపై శ్రద్ధ తగ్గిపోతోంది. హాస్టల్స్, ట్యూషన్లు పేరిట వారిని దూరంగా ఉంచుతున్నారు. ఏ అర్ధ రాత్రి, అపరాత్రో వచ్చే సమయానికి పిల్లలు తిని పడుకుంటున్నారు. వారికి తల్లిదండ్రుల ప్రేమ, తాతయ్య, అమ్మమ్మల ఆప్యాయతలు దూరమవుతున్నాయి. దీంతో వారికి కుటుంబవ్యవస్థపై అవగాహన లేకుండా పోతోంది. పిల్లల్ని వ్యసనాలకు దూరంగా ఉంచాలంటే ప్రేమతో పెంచాలి. ఏ విషయమైనా తల్లిదండ్రులతో చెప్పుకోవాలనే విధంగా మార్చుకోవాలి. కౌమార దశ వీడిన తరువాతనే వాహనాలు వంటివి కొనివ్వాలి. ఎంజోయ్‌మెంట్ అంటే తాగడం, తినడం అనే ధృక్పథం పిల్లలకు కలగకుండా చూడాలి.

పిల్లల్ని గమనించాలి

టేనేజీ పిల్లలు, పాతికేళ్లు దాటని వారు ఏం చేస్తున్నారో, కంప్యూటర్, మొబైల్స్‌ను ఎలా వాడుతున్నారో ఒక కంటి కనిపెట్టాలి. ఫేస్‌బుక్‌లో గుర్తు తెలియని వారితో పరిచయాలు పెంచుకుని వారి మాయలో పడిపోతుంటారు. ఇటీవల కాలంలో వయస్సు చిన్నవాడైన ఒక విద్యార్థి, ఓ అమ్మాయితో పరిచయం పెంచుకుని, ప్రేమగా మారి తండ్రికి తెలియకుండా రూ.48లక్షలు ఆ అమ్మాయి అకౌంటుకు మళ్లించిన ఘటన ఓ ఉదాహరణ. అదే విధంగా ఆడపిల్లలు కూడా తమ ఫొటోలను పంపడంతో వాటిని మార్ఫింగ్ చేసి అల్లరి చేసిన ఘటనలు ఉన్నాయి.

డ్రగ్ ఎడిక్షన్ మరింత ప్రమాదకరం..

ఏదైన పరిమితికి మించి అలవాటుగా మారితే దానిని వ్యసనం అంటారు. సిగరెట్, మందు, గంజాయి వంటివి ముందు సరదాగా మొదలు పెట్టి, క్రమంగా అలవాటై వదులుకోలేని విధంగా పరిణమించి వ్యసనపరులైన వారే ఎక్కువగా ఉన్నారు. డ్రగ్స్ ఎడిక్షన్ వల్ల వ్యక్తిత్వాన్ని, జీవితాన్ని, ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని కోల్పోయిన వారు ఎందరో ఉన్నారు. కానీ ఒక సారి అలవాటయ్యాక వాటి మత్తులోంచి బయటపడడం కష్టమని, స్వీయ క్రమశిక్షణ ఉంటేనే సాధ్యమని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు.

ఒత్తిడి-వ్యసనం



మానసిక ఒత్తిడికీ, వ్యసనానికీ దగ్గర సంబంధం ఉంది. ఒత్తిడి కారణంగా పొగతాగడానికి, మద్యపానానికి అలవాటుపడే వారు క్రమంగా వ్యసనపరులవుతున్నారు. ఒత్తిడిని అధిగమించడానికి వాటిని మార్గంగా తలపోస్తారు. బాధలు మరిచి పోడానికి తాగుతున్నట్లు కొందరు చెబుతారు. వారి మాటలను కొట్టేయలేం. ఒత్తిడికి లోనయ్యే పరిస్థితుల్ని తొలగించినపుడే వారిలో మార్పు వచ్చే అవకాశముందని అధ్యయనాల్లో తేలింది. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకే తాగడం మంచిదని సలహా మెదడు నుంచి రావడం వల్ల మళ్లీ మళ్లీ తాగడానికి అలవాటయ్యే లక్షణం నెలకొంటుంది. ఒత్తిడిలో ఉండే మెదడు ఇచ్చే సలహాలకు మనుషులు లొంగిపోతారు. ఈ పరిస్థితుల నుంచి మనుషులను దూరంగా ఉండేలా ప్రయత్నించడం ద్వారా వ్యసనాలకు దూరంగా ఉండేలా చూడొచ్చని మానసిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

టెక్నాలజీ వ్యసనం కాకూడదు



మారుతున్న కాలాన్ని బట్టి టెక్నాలజీని ఉపయోగించుకోవడం తప్పుకాదు. కానీ వ్యసనంగా మారకుండా చూసుకోవడం మంచిది. వ్యసనంగా మారితే దానివల్ల ఆరోగ్యపరంగా చిక్కులే కాకుండా మానసికంగా కూడా అవస్థలు పడాల్సి వస్తోంది. పిల్లల వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర మాధ్యమాలపైన తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-పేట శ్రీనివాసులరెడ్డి,
ప్రొఫెసర్, ఎస్వీ యూనివర్సిటీ

చిన్నప్పటి నుంచే యువత పెడదోవ



కాలానుగుణంగా యువత చిన్నప్పటి నుంచే పెడదోవ పడుతోంది. మద్యానికి బానిస కావడం, డ్రగ్స్ వంటి వాటికి అలవాటుపడిపోతోంది. ప్రారంభ దశలోనే తల్లిదండ్రులు గుర్తించి అలవాట్లను తుంచేయాలి. ఈ అలవాట్లు పెరిగే కొద్దీ మనిషి మానసికంగా దెబ్బతిని క్రూరంగా మారే అవకాశం ఉంది.

-డాక్టర్ వెంకటముని, జనరల్ ఫిజీషియన్

తల్లిదండ్రులు మందలించాలి



పిల్లలు పెడదోవ పట్టకుండా తల్లిదండ్రులు వారిపై దృష్టిసారించాలి. ఓ కంటకనిపెడుతూ ఉండాలి. తప్పు చేస్తే మందలించాలి. వెనకేసుకుని రావడం, గారాబం వంటివి చేస్తే చేజేతులా నాశనం చేసినవారవుతారు.

- మునిరామయ్య, డీఎస్పీ

మానసిక రుగ్మతగా మారే ప్రమాదం



సెల్‌ఫోన్ అతిగా వాడితే మానసిక రుగ్మతగా మారే ప్రమాదం ఉంది. సెల్‌ఫోన్ ఒక క్షణం లేకపోతే జీవితం పోగొట్టుకునేలా నేటి యువత ఫీల్ అవు తోంది. పిల్లలకు ఖరీదైన ఫోన్లు కొనివ్వడం మంచిదే. అయితే ఏవిధంగా ఉపయోగిస్తున్నారనే దానిపై తల్లిదండ్రులు ఓ కంట కనిపెట్టాలి. సెల్‌ఫోన్‌లతో మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయి. మానవీయ బంధాలు మెరుగుపడాలంటే ఫోన్ల వాడకం తగ్గాలి.

-డాక్టర్ ఎన్ఎన్.రాజు,
మానసిక నిపుణుడు


135
...ం.మహేశ్వర ఆచారి, పీలేరు


136
ప్రేమ్ అండ్ లక్ష్మీకాంత్, తిరుపతి


137
జి.హేమంత్, తిరుపతి


138
ఉషశ్రీ, మంగళంపేట, పులిచర్ల


139
మనోజ్, పాకాల


140
రాజేశ్వరి, తిరుమలయ్య, చంద్రగిరి

...ణమైన పూజలు

...' పిలుపునకు జిల్లా ప్రజల
...చి విశేష స్పందన లభిం
...ది. వినాయక చవితిని పుర
...ంచుకుని మట్టి విగ్రహాలనే
...ంచారు. హంగులు,
...టాల మాటున పర్యావర
...కి ముప్పు వాటిల్లకుండా
... వినాయక విగ్రహాలకే
...లు చేశారు. 21రకాల
...లు, పిండివంటలు,
...కరమైన, సహజమైన
...దాలతో పూజిస్తూ
...తికి మేలు చేసేందుకు
... విగ్రహాన్ని ఎందుకు
...కూడదని ఆలోచించారు.
...గ్రహాలతో కలిసి సెల్ఫీలు
... వాటిని 'సాక్షి'కి
...పారు. వీరిలో లక్కీడిప్
...రా ముగ్గురిని ఎంపిక
... త్వరలో నగదు
...మతులు అందిస్తాం.


141
బి.అభిలాష్, మేలుమాయి, పలమనేరు


142
కె.హర్షిత్‌రెడ్డి, శ్రీకాళహస్తి


143
డి.బాలసుబ్రమణ్యం, పలమనేరు


144
ఎస్.యోషితసాయి, తిరుపతి


145
జయలక్ష్మి, చిత్తూరు


146
భోజాశ్రీ, తిరుపతి


147
పి.కార్తీక్, గాజులమండ్యం


148
గుర్రం దిగ్వి ప్రవళ్లిక, తిరుపతి


149
డి.రవీంద్రారెడ్డి, పాకాల


150
...కృష్ణ, తిరుపతి


151
విశ్వప్రసాద్, చిత్తూరు


152
పూజితారెడ్డి, పూజారెడ్డి, శ్రీకాళహస్తి


153
సాయి వెంకట్, చిత్తూరు


154
జైష్ అండ్ జోవిత, మదనపల్లె


155
పోలి పవన్‌కృష్ణ, భవ్యశ్రీ, తిరుపతి


156
...త, తిరుపతి


157
శివరంజని, తిరుపతి


158
ఎం.ఎస్.అలిన్, మదనపల్లె


159
అబు అమీన్, మదనపల్లె


160
చందు రాయల్, వాయల్పాడు



ADMISSIONS

■ఒకే సం॥లో 10th, Inter, Degree, Y/W/ B.Tech, Dip, M.Tech, B.Ed, M.Ed, M.Phil, Ph.d,UGC University-Authorised. Study Cum Exam Center- SBI- Tirupati, 7671012678. [T-2702]

COACHING

■ఆర్మీ,ఎయిర్‌ఫోర్స్,నావీఉద్యోగాలకొరకుశిక్షణ ఇవ్వబడును.విజయనగరంలోజరుగుఆర్మీర్యాలీకొరకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును.సాధన డిఫెన్స్ అకాడమీ, తొండవాడ,తిరుపతి,9493429756, 9493316756. [T-433]

COMPUTER EDUCATION

■ Job Oriented Java Course Free Demo in Aces Tech, Tirupati. Only 10 Members per batch. Register by Calling 8977615145. [T-845933]

ONE SITTING

■ 10th/Inter Fail? 21yrs Direct Degree (BA,B.Com,B.Sc),Ag B.Sc,B.Tech, Diploma with Regular campus student Exams: Oct17, Education World, TPT, 9515439659. [T-4084]

■10th/Inter,BA, B.Com, B.Sc (Comp), BCA, MA,M.Com, M.Sc Exam: Dec-2017, May-2018,Sai Balaji Education Consultancy P.K.Layout, Tirupati, ✆ 7093976549. [T-2718]

TUITIONS

■ 1st-X Classes కు ట్యూషన్స్ చెప్పబడును. Maths State & CBSE Qualified with Quality Teaching. Contact Cell: 90100 71856, Tirupati. [T-2376]



FLAT FOR SALE

■ తిరుపతి D.R.మహల్ రోడ్డు దగ్గర గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు Block No:6, Flat No.203 Wood Work తో ఉత్తర ముఖంగల 1250 Sft గల ట్రిబుల్ బెడ్‌రూం House అమ్మబడును. ✆ 9393620304. [T-77]

■ Ready to Occupy. 3 BHK Delux Flats for Sale. Front 80 Ft Road, Tirupati, very near to Chennai & Bangalore Highway, ✆ 85559 75805. [T-5269]

■ తిరుపతి-రేణిగుంట రోడ్డు నందు R.K.Hundai Showroom వెనుక ప్రదీప్తి రెసిడెన్సీలో 2 & 3 BHK Flats 5th Floor నందు అమ్మకమునకు కలవు. ✆ 96524 30332. [T-79]

PLOT FOR SALE

■M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2234]

■ తిరుపతి, తిరుచానూరు నుండి వెళ్ళే దారిలో బ్రాహ్మణపట్టు వద్ద TTD వారి 125 ఎ.ల Landకి దగ్గరగా, పార్క్, తారురోడ్లు, కాంపౌండ్ వాల్,గేట్, ట్రీ గార్డ్స్, ఎలక్ట్రిక్ సిటీ & ప్రతి ప్లాట్‌కి Tap కనెక్షన్‌తో మా తుడా ఫైనల్ అప్రూవ్డ్ లేఔట్‌లో ప్లాట్స్ అమ్మకానికి కలవు.100%వాస్తు,స్పాట్ రిజిస్ట్రేషన్ కలవు. ✆ 98855 48822, 95055 78443. [T-101]

■అమరావతి రాజధానికి 5 కి.మీ. దగ్గరలో 500 గజాలు అమ్మబడును. అమరావతి టు గుంటూరు హైవే ప్రక్కన తుళ్ళూరు, తాటికొండ దగ్గర గృహ నిర్మాణానికి అనువైన ప్లాటు. ✆ 94915 86009 [B-599164]

TOLET

■తిరుపతి నుంచి 6 కి.మీ పెరుమాళ్ళపల్లి, చంద్రగిరి రోడ్డు ఈస్ట్ ఫేసింగ్, 2 బెడ్‌రూం హౌస్, 2 ఇల్లులు బాడుగకు కలదు. బోర్, 24 గం. వాటర్, కార్ పార్కింగ్ కలదు.✆ 9989354084. [T-2274]

■ At Bairagipatteda, Tirupati, 2 BHK @ 7,500/ Month, 1000 Sqft, Godown @ 12,000/ Month, Petty Shop @ 4,000/ Month, Landlord Mobile: 8801521525. [T-97]



బంగారం కొనబడును

■బ్యాంక్, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. &విడిపించి ఇతర సంస్థలో కుదువపెట్టబడును. గ్రా॥ ధర రూ.2900 (క్యారెట్లను బట్టి) సంప్ర : 9505906444. [T-863283]



ASTROLOGY



■శ్రీ గురు బృందావన జ్యోతిష్యం. నమ్మండి నమ్మకపోండి ఇది నిజం. యంత్రాలు, మంత్రాలు, తంత్రాలు, మీ ఎటువంటి సమస్యలకైనా 9 రోజులలో పరిష్కారం చేయగలరు. Opp : సబ్ కలెక్టర్ ఆఫీసు, మదనపల్లి. ఫోన్ : 79000 76760. [V- 680259]


BEAUTY CARE



BEAUTICIAN COURSE

■ తిరుపతిలో 10th చదివిన యువతులకు బ్యూటీషియన్ కోర్సు నేర్పించబడును. కోర్సు పూర్తి కాగానే జాబ్ సెక్యూరిటీ కలదు. సంప్ర : 8328688757. [T-2276]

BUSINESS SERVICES




BUSINESS OFFER

■మెట్ట ప్రాంత సేద్యానికి శక్తివంతంగా పని చేసే కర్షక్ స్మార్ట్ గేర్ వీడర్ (డీజల్ మినీ టిల్లర్) 50% ప్రభుత్వ సబ్సిడీ పై పరిమిత ఫండ్స్ ఉండగానే మీ దగ్గర్లో ఉన్న ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులను వెంటనే సంప్ర: రత్నం ఇంజనీర్స్, RJY. 98491 42903, 98492 25736, 0883-2429161. [R-10438]

■ పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఇంటిలో గంట పనిచేస్తూ అధిక ఆదాయం. శిక్షణ ఇచ్చి పుట్టగొడుగులు మేమే కొంటాం మష్రూమ్ విత్తనాలు(స్పాన్) లభించును. నోట్ : పంక్షన్లకు, మష్రూమ్ సప్లేయ్ చేయబడును.మష్రూమ్స్ అమ్ముటకు డీలర్స్ కావలెను.సంప్ర: 9966158007 [C-617201]

HEALTH CARE



DIABETOLOGIST

■డా॥నాగమ్మ హాస్పిటల్, మల్టీస్పెషాలిటీ సెంటర్, షుగర్, డయాబెటిస్ సంబంధిత సమస్యలు, డయాబెటిక్ పుట్‌కేర్, Diabetic Unhealed wounds, జ్వరం, బి.పి. సం:భవానీ నగర్,తిరుపతి ✆ 0877-2226533. [T-845994]

WEIGHT LOSS



■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పు లు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

PESONAL CARE



CHANGE OF NAME

■ I. Kanhaiya Lal Dinesh Kumar Jain S/o M.Kanhaiya Lal, D.No.7-21-S3-120-G4, Vishwaksena Enclave, R.N.Mada Street, Tirupathi,Chittoor Dist, A.P, India, Do here by declare that my name was changed as Kanhaiya Lal Dinesh Jain. [T-845938]

TOURS & TRAVELS



యాత్రా స్పెషల్

■తేది 2/9 గోవాటూర్ 3రో.4,500/-, 10/9, 14/9,18/9 కావేరి పుష్కరాలు 3రో. 3,500/- (తమిళనాడు), 18/9 కావేరిపుష్కరాలు5రో. 5,000/- (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845997]



■పీలేరు PVR Family Restaurant నందు పనిచేయుటకు మాస్టర్స్, కటింగ్ మాస్టర్స్, చైనీస్ మాస్టర్స్, సర్వీస్ స్టాఫ్, అసిస్టెంట్ మాస్టర్స్, కెప్టెన్ కావలెను. అనుభవం గలవారికి ప్రాధాన్యత. వసతి కలదు, జీ:8వేల నుండి 20 వేల వరకు. సంప్ర: P.Kishore, 9703271007, 9642177798. [T-845998]

■ చిత్తూరు చర్చి వీధిలోని నటకల రామనాధం శెట్టి & సన్స్ క్లాత్ షోరూం నందు పనిచేయుటకు అకౌంటెంట్, సేల్స్‌మెన్, సేల్స్ గర్ల్స్ కావలెను.✆9397825454, 9652052070. [T-845885]

■ తిరుపతి ప్రకాశం రోడ్డు SVIMMS No.2 మెడికల్ షాపు నందు పనిచేయుటకు యువతి యువకులు కావలెను Freshers 4000 to 6000/-, Experience 6,000 to 9000/- ✆ 7013247387, 7989346131 [T-845986]

■ Raffles Pharmaceuticals, a 15yrs old Manufacturing Company is looking for Medical Reps. Experienced can expect Rs.15,000 P.M+TA+DA.✆ 8121812033. [T-846000]

■ తిరుపతిలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ మగవారు కావలెను. జీతం:6,000, 6,500, 7,000, Age: 18-45సం.లు.✆ 9032224442. [T-4090]

■ Wanted Teachers for Primary Maths, Hindi, Social & Higher English. వాచ్‌మెన్, ఆడ వంట మనిషి కావలెను, తిరుపతి, ✆ 82474 57565. [T-430]

■ తిరుపతి, బైరాగిపట్టెడ (ఆర్చ్ రోడ్డు) బ్యూటీపార్లల్ నందు పనిచేయుటకు బ్యూటీషియన్ (స్త్రీలు)కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర : 9553454335 [T-2277]

■ తిరుపతి నగరంలోని Fitness Institute లో పనిచేయుటకు Receptionist, Yoga Teacher మరియు Hostel లో పనిచేయుటకు హాస్టల్ వార్డన్, కుక్ కావలెను. స్త్రీలకు మాత్రమే. 9515686264 [T-2709]

■ప్రభుత్వ సంస్థలందు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేయుటకు అటెండర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, వార్డ్ బాయ్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, బ్యాంక్ టెల్లర్స్ కావలెను. 8897189845, 918249 7779, 91213 71129. [T-2283]

■ తిరుపతిలో పనిచేయుటకు 4 వీలర్ లైసెన్స్, అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. తిరుపతి వారు మాత్రమే అర్హులు. సెల్: 9032281045 [T-5252]

■ S.V.డిఫెన్స్ అకాడమీ నందు పనిచేయుటకు వార్డెన్స్, కం.ఆపరేటర్, ఫిజిక్స్ & కెమిస్ట్రి జూనియర్ లెక్చరర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 99639 00477. [T-2289]

■తిరుపతి స్పీచ్ & హియరింగ్ సెంటర్ నందు పనిచేయుటకు డిగ్రీ/B.Ed/ నర్సింగ్ చదివిన వారు కావలెను. జీ:6000 పైన, కొంకా వీధి, తిరుపతి, ✆ 98490 85342. [T-2279]

■నిరుద్యోగులు గృహిణులు,విద్యార్థులు మీ తీరిక సమయంలో ఇంట్లో ఉంటూ SMS కంపెనీకి పార్ట్‌టైమ్, జాబ్‌చేస్తూ వారం వారం అధిక ఆధాయం పొందండి.సంప్ర: 9703513926,91609426347 [C-860784]

■HYD 5Star Hotelsలో ఫిలింయాక్టర్ & VIP పార్టీ కి క్యాటరింగ్ బాయ్స్, హె॥కా॥. వ॥ 18- 30 రూం +మీల్స్‌ఫ్రీ,జీ:12-14,500.సాత్విక(ఎ)ప్రైజెస్,రె॥మె॥ బజార్,సి॥బాద్ .8187842675/7702136573 [H-691553]

■తిరుపతిలోకల్ నందు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా సెక్యూరిటీ గార్డ్స్ (జీ:18,000), టెలికాలర్స్, సూపర్‌వైజర్స్ (జీ:10,000),జాబ్స్ కలవు. Q:SSC, ఎత్తు: 5'.7", A:32 Blow, 9000180616. [T-2280]

■SSC/Inter చదివిన అభ్యర్థులకు కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ ద్వారా & డిగ్రీ/B.Tech వాళ్ళకు ప్రైవేట్ బ్యాంకులలో ఉద్యోగాలు కలవు.S:SSC to Inter (10,000),డిగ్రీ/ B.Tech (20,000 to 25,000). ✆ 9000180616. [T-2686]

■ తిరుపతి నందు ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలందు పనిచేయుటకు చదువుకున్న పు/స్త్రీ అభ్యర్థులు కావలెను. జీ:7000-20,000. సంప్రదించండి: 91214 95234, 91213 71129. [T-2284]

■రామానుజ సర్కిల్, తిరుపతి యందు గల జెంట్స్ రెడిమేడ్స్ షాపు నందు పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, అనుభంగల వారికి ప్రాధాన్యత. 9703050098. [T-2292]

■ Wanted Soft Skills Trainers & HR Executives, Students Councillors, Admin Offiicers & Tele Callers, Sal: 10,000 - 20,000 P.M. ✆ 77949 49689. [T-98]

■ Wanted Experience Male Computer Operator for reputed Gas Agency, Tirupati Required MS Office Mandatory and 2 Wheeler must. 9394240010, 7674959604. [T-5271]

■తిరుపతి,చిత్తూరు, రాయలసీమ జిల్లాల యందు Outsourcing Departments & లోకల్ జాబ్స్ కొరకు మరియుMBA, MCA,B.Techవారికి MNC కంపెనీలలో Job చూపించబడును.సాయిబాలాజి జాబ్ కన్సెల్టెన్సీ, తిరుపతి, ✆ 7093976549. [T-2716]

■ప్రముఖ సంస్థలలో పనిచేయుటకు Attenders , Helpers, Supervisors, Comp. Operators కావలెను.S:8000-18,000, Q:10th/ Inter/డిగ్రీ. శ్రీ సూర్య సర్వీస్, 8074696850, 8328185904. [T-2293]

■భూమిత్ర రియల్ ఎస్టేట్ తిరుపతి ఆఫీసులో పనిచేయుటకు Female టెలికాలర్స్, Female CRO's, Female రిసెప్షనిస్ట్ & M/Fమార్కెటింగ్ టీం లీడర్స్ కావలెను.అనుభవము బట్టి మంచి జీతం+ఇన్సెటివ్స్ ఇవ్వబడును. 98855 48822, 95055 78443. [T-100]

■ MLM లీడర్స్, డాక్టర్స్ & బ్యూటీషియన్స్, ఏజెంట్స్‌కి గొప్ప వ్యాపార అవకాశం. మొట్ట మొదటి పేటెంట్ (లీగల్ వ్యాపారం కలిగిన కంపెనీ) మన ఊరిలో ప్రారంభం. ✆ 72077 68999 [B-609473]

■తిరుపతి ప్రముఖ యాడ్ ఏజెన్సీలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి , టూ వీలర్ కలిగిన 25 సం॥లోపు యువకులు కావలెను. జీతం రూ.8000 + T.A +D.A సెల్ : 94914 74488. [P-2829]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వయ్యారిభామ.. వెతలు వేలు



కలుపు మొక్కలు సాధారణంగా పంటకే నష్టం కలిగిస్తాయి. అయితే ఆ కలుపు మొక్క జీవరాశులన్నింటి పాలిట వినాశన కారి. నేడు జిల్లాలో ఎక్కడ చూసినా ఆ మొక్క దర్శనమిస్తోంది. అదే వయ్యారి భామ. ఈ మొక్కతో వెతలు వేనవేలు అంటే అతిశయోక్తికాదు. ఈ కలుపు సామూహిక నిర్మూలనతోనే జీవరాశులకు మేలంటున్నారు శాస్త్రవేత్తలు.

- రైతులను పట్టి పీడిస్తున్న కలుపు మొక్క
- మానవులకు చర్మ వ్యాధులు
- పంటలకు చీడపీడలు

వేరుశనగ పంట చుట్టూ వయ్యారిభామ

భాకరాపేట: జిల్లాలో సమస్యాత్మక కలుపు మొక్కగా మారిన వయ్యారి భామ (పార్థీనీయం) విస్తారంగా వ్యాపించి రైతులను పట్టి పీడిస్తుంది. ఒక హానికరమైన సమస్యాత్మక కలుపు మొక్క అయిన దీన్ని కాంగ్రెస్ గడ్డి, నక్షత్ర గడ్డ, మంగమ్మ చెట్లు అని పిలుస్తారు. ఇది పంట పొలాలు, బీడు, బంజరు, జనావాసాలు చుట్టూ, పాడు బడిన ప్రదేశాల్లోనూ విస్తారంగా పెరుగుతుంది. దీన్ని నివారించి రైతులను వ్యాధుల నుంచి దూరం చేయడానికి, పంటలకు సోకే తెగుళ్ల నివారించేందుకు న్యూఢిల్లీకి చెందిన జాతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, తిరుపతిలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పది రోజులుగా జిల్లాలో 'వయ్యారి భామను నిర్మూలిద్దాం–ఆరోగ్యాన్ని కాపాడుకుందాం' అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు చేశారు. ఈ కలుపు మొక్కను సామూహికంగా నిర్మూలించక పోతే రైతులకు తీరని నష్టం కలుగుతుందని రాస్, కేవీకే శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఒక్కొక్క మొక్క 10 వేల నుంచి 50 వేల వరకు విత్తనాలను ఉత్పత్తి చేస్తుందని చెబుతున్నారు.

నష్టాలివీ..

పంట పొలాల్లో 40 శాతం, పశు గ్రాస పంటల్లో 90 శాతం దిగుబడిని తగ్గిస్తుంది. అలాగే వాటి పుప్పొడి టమాట, వంగ, మిరప, మొక్కజొన్న పుష్పాలపై పడినప్పుడు వాటిలో ఫలోత్పత్తి ఆగిపోతుంది. పార్థీనియం కొన్ని రకాల వైరస్‌లకు ఆశ్రయమిస్తూ, వివధ పంటల్లో వైరస్ తెగుళ్ల వ్యాప్తి చెందడానికి కారణమవుతుంది. ఉదాహరణకు వేరుశనగ, టమాట, మిరప, పొద్దుతిరుగుడు పంటల్లో మొవ్వుకుళ్లు తెగుళ్ల వ్యాక్తికి కారణమవుతుంది. మానవుల్లో డెర్మాటైటిస్, ఎగ్జిమా, హైఫీవర్, ఉబ్బసం, బ్రాంఖైటీస్, జలుబు, కళ్లు ఎర్రబడటం, కంటి రెప్పలు వాయడం తదితర ఆరోగ్య సమస్యలు సంభవిస్తున్నాయి. పశువుల్లో వెంట్రుకలు రాలిపోవడం, హైపర్ టెన్షన్‌కు గురి కావడం జరుగుతుంది.

నివారణ పద్ధతులివీ....

- మొక్క పూతకు రాకముందే చేతులకు తొడుగులు ధరించి పీకి వేసి, తగులబెట్టాలి.
- పంట మార్పిడి చేస్తే తర్వాత వేసే పైరులో పార్థీనియం ఉధృతి తక్కువగా ఉంటుంది.
- జైగోగ్రామా బైకొలరేటా పురుగులను ఉపయోగించి జీవనియంత్రణ ద్వారా పార్థీనియం నిర్మూలించవచ్చు.
- ఆయా పంటల్లో సంబంధిత కలుపు నాశనిలు ఉపయోగించి కూడా నివారించవచ్చు.

సామూహిక నిర్మూలన అవసరం



సామాజిక ఆరోగ్య భద్రత దృష్ట్యా పార్థీనియం వంటి సమస్యాత్మక కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించడం అవసరం మాత్రమే కాదు.. సామాజిక పరంగా ఇది మనందరి బాధ్యత. అందుకే రాస్, కేవీకే ఆధ్వర్యంలో జిల్లాలో పార్థీనియం కలుపు మొక్క నివారణకు పెద్దస్థాయిలో ప్రచారం చేసి రైతులను, ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నాం. సామూహికంగా నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం.

– డాక్టర్ శ్రీనివాసులు, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి

గుండుగాని దళితవాడలో పిచ్చికుక్క వీరంగం

– ఎనిమిది మందికి తీవ్రగాయాలు



గాయపడిన చిన్నారి

కార్వేటినగరం: ఓ పిచ్చికుక్క వీరంగం చేసిన సంఘటన మండలంలోని గుండుగాని దళితవాడలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.... గుండుగాని దళితవాడలోకి ఓ పిచ్చికుక్క వచ్చింది. గ్రామంలోని చిన్నబ్బ, మునస్వామి, సుబ్రమణ్యం, దశరథన్, దిలీఫ్ తదితరులపై దాడి చేసి, కరిచింది. దీంతో వారు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే గ్రామంలోని పశువులను కూడా కరిచింది. దీంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. కనకమ్మ కండ్రిగ గ్రామానికి చెందిన సుబ్బయ్యపై కూడా దాడి చేసింది. దీంతో గ్రామంలోని యువత పిచ్చికుక్కను చంపివేశారు. కుక్క కాటుకు గురైన వారు కార్వేటినగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స చేసుకున్నారు.

తిరుపతిలో పారిశ్రామిక వేత్తల సదస్సు

శ్రీకాళహస్తి: తిరుపతి నగరంలో సెప్టెంబర్ 25 లేదా అక్టోబర్ 8వ తేదీన దక్షిణభారతదేశ పారిశ్రామిక వేత్తల సదస్సు నిర్వహించనున్నట్లు రాష్ట్ర పరిశ్రమల సమాఖ్య, సూక్ష్మ చిన్న పరిశ్రమల వ్యాపారాల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు బీవీ రామారావు తెలిపారు. బుధవారం ఆయన శ్రీకాళహస్తిలో ముక్కంటిని దర్శించుకున్న తర్వాత ఆలయానికి చెందిన త్రినేత్ర అతిథి భవనంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ఢిల్లీలో దేశ ప్రధానమంత్రిని కలిసి, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని ఎగవేసిన ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోవాలని వివరించినట్లు చెప్పారు. పెద్ద వ్యాపారులు రుణాలు ఎగవేశారని, చిన్న వ్యాపారులకు బ్యాంకులు రుణాలు సక్రమంగా ఇవ్వకపోవడం న్యాయం కాదని చెప్పారు. 2018 నాటికి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అముడూరు ఎట్టి హరిజనవాడలో కుటుంబం బహిష్కరణ



తల్లితో సుబ్రమణ్యం

ఏర్పేడు: ఆధునిక కాలంలోనూ ఓ కుటుంబాన్ని గ్రామం నుంచి బహిష్కరించిన సంఘటన మండలంలోని అముడూరు ఎట్టి హరిజనవాడలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు సుబ్రమణ్యం పోలీసులకిచ్చిన ఫిర్యాదు మేరకు.. మండలంలోని అముడూరు ఎట్టి హరిజనవాడలోని దందోలు మంగయ్య, కాంతమ్మ కుమారుడు సుబ్రమణ్యం పెద్దమనిషిగా వ్యవహరిస్తున్నారు. అదే గ్రామంలో ఉంటున్న చక్రపాణి, సుధాకర్, గురవయ్య కూడా పెద్దమనుషులుగా ఉన్నారు. మూడు నెలల క్రితం చక్రపాణి, సుధాకర్, గురవయ్యలు రాత్రికి గ్రామంలో రమేష్, సుబ్బమ్మ దంపతులు విడిపోయిన విషయమై పంచాయితీ ఉందని సుబ్రమణ్యం సమాచారం ఇచ్చారు. ఆ పంచాయతీలో పెద్దమనిషి చక్రపాణి సుబ్బమ్మ, రమేష్‌తో కాపురానికి వెళ్లాలని చెప్పాడు. మూడేళ్లుగా కాపురం చేయని మనిషి ఇప్పుడెలా వెళుతుందని పెద్దమనిషి సుబ్రమణ్యం అన్నాడు. వెంటనే చక్రపాణి తన మాటకు అడ్డు చెప్పినందుకు తోటి పెద్దమనిషి సుబ్రమణ్యంకు రూ.600 అపరాధం విధించాడు. అందుకు సుబ్రమణ్యం నిరాకరించాడు. దీంతో సుబ్రమణ్యం కుటుంబాన్ని వారు గ్రామ బహిష్కరణ చేశారు. వినాయకచవితి సందర్భంగా జరిగిన నిమజ్జనంలో ఆ కుటుంబం నుంచి స్వామివారికి హారతిని నిరాకరించారు. ఈ విషయమై మూడు రోజులు క్రితం బాధితుడు సుబ్రమణ్యం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయినా పోలీసులు పట్టించుకోలేదని అతడు వాపోతున్నాడు.

బాధ్యతగా పనిచేయండి

చిత్తూరుఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు మార్షల్స్ ఆర్ట్స్‌లో శిక్షణ ఇవ్వడానికి అభ్యర్థులను ఎంపిక చేశారు. బుధవారం డీఈఓ కార్యాలయంలో ఎంపిక చేసిన 80 మంది శిక్షకులకు సర్వశిక్షా అభియాన్ పీఓ శామ్యూల్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఎంపికైన వారితో ఆయన మాట్లాడుతూ ఎంపికైన కరాటే శిక్షకులు వారానికి ఆరు స్కూళ్లల్లో రోజుకొక స్కూల్ చొప్పున రెండు గంటల సమయం పనిచేయాల్సి ఉంటుందని చెప్పారు. ఒక్కొక్కరికి రూ.10 వేల జీతంగా చెల్లిస్తామన్నారు. ఈ ఏడాది నవంబర్ వరకు ఈ శిక్షణా కార్యక్రమం జరుగుతుందని, ఆ తరువాత శిక్షకుల ప్రతిభ ఆధారంగా విద్యా సంవత్సరం చివరి వరకు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ ఇన్‌చార్జి ఏఎంఓ రమేష్‌బాబు, అసిస్టెంట్ ఏఎంఓ లోకనాథం, సిబ్బంది శివ తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ టీచర్లకు కౌన్సెలింగ్

చిత్తూరు ఎడ్యుకేషన్: జిల్లాలోని 15 పాఠశాలల్లో వృత్తివిద్య (ఒకేషనల్) టీచర్లుగా పనిచేస్తున్న వారికి బుధవారం డీఈఓ కార్యాలయంలో బదిలీల కౌన్సెలింగ్ జరిగింది. చాలా సంవత్సరాలుగా మూడు క్యాడర్లల్లో పనిచేస్తున్న 21 మంది టీచర్లకు ఇన్‌చార్జి డీఈఓ శామ్యూల్ సీనియారిటీ ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించి వారికి బదిలీ ఉత్తర్వులను అందజేశారు. సూపరింటెండెంట్ పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ పూల్ టీచర్లకు కౌన్సెలింగ్

చిత్తూరు ఎడ్యుకేషన్: డీఈఓ పూల్‌లోని టీచర్లకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లాలోని ఇటీవల నిర్వహించిన టీచర్ల కౌన్సెలింగ్‌లో పీఈటీలు, భాషా పండితులకు పోస్టులు ఖాళీగా లేకపోవడంతో 25 మందిని డీఈఓ పూల్‌లో ఉంచారు. వారికి బుధవారం చిత్తూరు కేంద్రమైన పీసీఆర్ పాఠశాలలో ఇన్‌చార్జి డీఈఓ శామ్యూల్ జిల్లాలోని పలు మండలాల్లో గుర్తించిన ఖాళీలకు వారిని బదిలీ చేయడానికి కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం వారు కోరుకున్న ప్రాంతాలను నివేదికల రూపంలో రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు పంపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

అన్న పరీక్షను రాసిన తమ్ముడు

పలమనేరు: అన్న రాయాల్సిన ఎస్వీయూ ఓపెన్ డిగ్రీ పరీక్షను తమ్ముడు రాస్తుండగా ఇన్విజిలేటర్లు గుర్తించిన సంఘటన బుధవారం వెలుగు చూసింది. వివరాలిలావున్నాయి. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్వీయూ డీడీయూ పరీక్షలు జరుగుతున్నాయి. బుధవారం జరిగిన పరీక్షలో కళ్యాణ్ అనే విద్యార్థి హాల్ టికెట్టుతో అతని తమ్ముడు సురేష్‌కు బదులు పరీక్షకు హాజరయ్యాడు. పరీక్ష ప్రారంభమైన గంట తర్వాత హాల్ టికెట్‌లోని ఫొటోకు పరీక్ష రాస్తున్న వ్యక్తికి తేడాలన్న విషయం ఇన్విజిలేటర్ గుర్తించాడు. ఈ విషయాన్ని పరీక్షల చీఫ్, బాబుకు తెలిపారు. దీంతో ఆయన అసలు విద్యార్థిని డీబార్ చేసి, నకిలీ విద్యార్థిని పోలీసులకు అప్పగించారు. పరీక్షల పరిశీలకులు వాసు ఈ సంఘటనపై యూనివర్సిటీ అధికారులకు నివేదికను సమర్పించారు. ఈ విషయమై పరీక్షల చీఫ్ బాబును వివరణ కోరగా ఒకరికి బదులు మరొకరు పరీక్షలు రాస్తుండగా గుర్తించి అతన్ని డీబార్ చేసి నకిలీ విద్యార్థిని పోలీసులకు అప్పగించిన మాట వాస్తవమేన్నారు.

బిందు సేద్యంతో అధిక దిగుబడులు

శ్రీకాళహస్తి రూరల్: పంటకు సరైన మోతాదులో, సరైన రీతిలో, సరైన భాగంలో నీరు అందించినప్పుడు అధిక దిగుబడులు పొందవచ్చని, ఇది సూక్ష్మసాగు నీటి పద్ధతి ద్వారా వీలవుతుందని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) జిల్లా కోఆర్డినేటర్ యర్రంరెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల రైతులకు నీటి సంరక్షణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. సూక్ష్మనీటి పద్ధతి రెండు విధాలుగా వినియోగించుకోవచ్చని చెప్పారు. స్ప్రింక్లర్ పద్ధతి(తుంపర సేద్యం), మరొకటి బిందుసేద్యం(డ్రిప్) పద్ధతి అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్స్‌ను రాయితీతో అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన రైతులు పట్టాదారు పాసు పుస్తకం జెరాక్స్, 1 బీ నమూన, రైతు ఫొటోలు రెండు, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, బోరుబావికి సంబంధించిన విద్యుత్ వినియోగం బిల్లు, రైతు బ్యాంకు పాసుపుస్తకం, ఎస్సీ, ఎస్టీ రైతులు తహసీల్దార్ ధ్రువీకరించిన సర్టిఫికెట్లను తమ అధికారులకు అందించాలని కోరారు. కార్యాలయం ఆవరణంలో రైతుల అవగాహన కోసం ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆత్మ డీపీడీఓ మోహన్ రావు, వ్యవసాయ శాస్త్రవేత్త ప్రతిమ, ఏఓ రమేష్‌రెడ్డి, ఏఈఓలు రామచంద్రయ్య, మమతారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యర్రంరెడ్డి

రెండేళ్లుగా ఎదురుచూపులే..!

- అరకొరగా పెట్టుబడి రాయితీ మంజూరు
- అవస్థలు పడుతున్న వేరుశనగ రైతులు
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు



చిత్తూరు రూరల్: పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించే పెట్టుబడి రాయితీ అందని ద్రాక్షగా మారుతోంది. చిత్తూరు నగరం, మండల పరిధిలోని రైతులు ఖరీఫ్ సీజన్ కింద ఏటా వేరుశనగ పంటను సగటున 2000 నుంచి 2,300 హెక్టార్ల వరకు సాగు చేస్తారు. అయితే అదునుకు వరుణుడు కరుణించక పోవడంతో వేరుశనగ దెబ్బతింటూ వస్తోంది. ఈ కారణంగా రైతులు అప్పులపాలవుతున్నారు. చేసిన అప్పుల తీరక, బ్యాంకులు రుణాల ఇవ్వక వారు అష్టకష్టాలు పడుతున్నారు. కనీసం పెట్టుబడి రాయితీ అయినా రైతుల దక్కుతుందా? అంటే అది కూడా లేదని పలువురు వాపోతున్నారు.

అరకొరగా..

ప్రభుత్వం వేరుశనగ సాగు చేసి నష్టపోయిన రైతులకు పెట్టుబడి రాయితీని అందిస్తోంది. అవి కూడా రైతులకు అరకొరగానే అందుతున్నాయి. మంజూరైన వారికి సైతం అధికారుల తప్పులు, సాంకేతిక సమస్యల కారణంగా నిధులు వెనక్కి వెళ్తున్నాయి. 2015లో 4,163 మంది రైతులకు చెందిన 1860 హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి లెక్కలు చూపించారు. దీని ఆధారంగా ప్రభుత్వం 2016 జూలైలో రూ.2.56 కోట్లు మంజూరు చేసింది. అయితే జాబితాలో తప్పుల వల్ల 450 మందికి పెట్టుబడి రాయితీని పొందలేకయారు. వీరికి సంబంధించి రూ. 18.5 లక్షలు జమకావాల్సి ఉంది. దీనికి సంబంధించి మండల అధికారుల మళ్లీ తప్పులను సవరించి ఉన్నత అధికారుల నివేదికలు సమర్పించి ఏడాది పైగా అవుతున్న నిధులు మంజూరు కాలేదు. అలాగే 2016కు సంబంధించి 4934 మందికి రైతులు, 2092 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని అధికారులు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. ఇందుకు గాను 2017 జూన్‌లో రూ. 3.13 కోట్లు మంజూరు చేసింది. 4723 మంది రైతులు మాత్రమే లబ్ధిపొందారు. క్షేత్రస్థాయి అధికారులు చేసిన తప్పిదాల వల్ల 211 మంది రైతులకు ఎదురుచూపులే మిగిలాయి. వీరికి 15.25 వరకు చెల్లించాల్సి ఉంది.

ట్రజరీలో బ్రేకులు..

గత రెండు ఏళ్ల పాటు పెట్టుబడి రాయితీ అందని రైతులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఎన్నిసార్లు తిరిగినా వారికి సరైన సమాధానం దొరకడం లేదు. అధికారుల్లో కదిలిక కూడా లేదు. 2016 సంవత్సరానికి సంబంధించి తప్పులను సవరించి పంపించి 40 రోజులు అవుతున్నా ఎందుకు ట్రజరీ వారు పెండింగ్‌లో ఉంచుతున్నారో అర్థం కావడం లేదని పలువురు రైతులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, పాలకులు రైతు కష్టాలను అర్థం చేసుకుని పెట్టుబడి రాయితీని మంజూరయ్యేలా చూడాలని కోరుతున్నారు.

ఆందోళన వద్దు..



పెట్టుబడికి రాయితీకి సంబంధించి తప్పులను సవరించి జిల్లా అధికారులకు పంపించాం. త్వరలో వారి వారి బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ అవుతుంది. ఈ విషయంలో రైతులు ఆందోళన చెండాల్సిన అవసరం లేదు. కార్యాలయం వద్దకు రావాల్సిన అవసరం లేదు.

– శ్రీకాంత్ రెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారి

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న గ్రామస్తులు

గుడిపాల: మండలంలోని పలువురు ఉపాధ్యాయులకు బుధవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పానాటూరు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న జమున, రామలింగవుడయార్, పుష్పలత అనే ఉపాధ్యాయులు బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, సర్పంచ్ పల్లవిలు వారిని ఘనంగా సత్కరించారు.

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులు వద్దు



ఆటోలకు ఇనుపకడ్డీలతో వెల్డింగ్ చేయిస్తున్న డీఎస్పీ కేశప్ప

చిత్తూరు అర్బన్: ఆటోలో సామర్థ్యానికి మించి ప్రయాణికుల్ని ఎక్కించుకోవద్దంటూ చిత్తూరు ట్రాఫిక్ డీఎస్పీ కేశప్ప డ్రైవర్లను ఆదేశించారు. గురువారం నగరంలోని పలు ప్యాసింజర్ ఆటోలను పోలీస్‌స్టేషన్ వద్దకు తరలించి ఆటో వెనుక డోరు భాగంలో ప్రయాణికులను ఎక్కించుకునేందుకు వీలు లేకుండా రెండు ఇనుప కడ్డీలను (రాడ్లను) పెట్టి వెల్డింగ్ చేయించారు. డీఎస్పీ మాట్లాడుతూ నగరంలో సుమారు 700 ఆటోలున్నాయని, యాదమరి, గుడిపాల, తవణంపల్లె, అరగొండ, ఐరాల, జీడీ నెల్లూరు, పెనుమూరు, కాణిపాకం, బంగారుపాళ్యం ప్రాంతాల వైపు వెళ్తుంటాయని తెలిపారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలు జరిగిన సంఘటనలు పదుల సంఖ్యలో ఉన్నాయన్నారు. ప్రమాదాలను నివారించేందుకు ఎస్పీ ఆదేశాలతో ప్యాసింజర్ ఆటోల వెనుకభాగంలో ఇనుప కడ్డీలతో వెల్డింగ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వేణుగోపాల్, ఎస్ఐలు మనోహర్, నాగభూషణం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డీఐ రోడ్డులో నిమజ్జనం

చిత్తూరు రూరల్: స్థానిక డీఐ రోడ్డులో వినాయకచవితిని పురస్కరించుకుని కొలువుదీర్చిన గణపయ్యలు గురువారం జలధికి తరలించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా సాయంత్రం 5.30 గంటలకు స్వామివారిని ఘనంగా ఊరేగించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఊరేగింపునకు ముందు లడ్డు వేలంపాటు నిర్వహిస్తామన్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



గుడిపాల: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలైన ఘటన చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిలోని చీలాపల్లె క్రాస్ వద్ద బుధవారం జరిగిందని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. మొగరాళ్లపల్లె దళితవాడకు చెందిన ఈషాక్(35) స్కూటీని చెన్నై నుంచి చిత్తూరుకు వెళ్తున్న లారీ ఎదురుగా వచ్చి ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఈషాక్‌ను మొదట చీలాపల్లెలోని సీఎంసీ ఆసుపత్రికి, పరిస్థితి విషమంగా ఉండడంతో వేలూరు సీఎంసీకి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చిత్తూరు డీవైఈఓ బాధ్యతల స్వీకరణ



ఇన్‌చార్జి డీఈఓను కలిసిన డీవైఈఓ విజయేంద్రరావు

చిత్తూరు ఎడ్యుకేషన్: చిత్తూరు డివిజన్ డీవైఈఓగా విజయేంద్రరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణా జిల్లాలోని డీఈఓ కార్యాలయంలో ఏడీగా పనిచేస్తున్న ఆయన డీవైఈఓగా నియమితులయ్యారు. గత నాలుగు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న ఆ పోస్టుకు ప్రస్తుతం రెగ్యులర్ డీవైఈఓను ప్రభుత్వం నియమించింది. విజయేంద్రరావు గతంలో చిత్తూరు డీఈఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా చాలా కాలం పనిచేసిన అనుభవముండడంతో ఇక్కడి పరిస్థితులు, పాఠశాలలపై సులువుగా దృష్టి పెట్టి బలోపేతం చేస్తానని ఆయన విలేకరులకు చెప్పారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్ని గతంలో చిత్తూరు ఇన్‌చార్జ్ డీవైఈఓగా పనిచేసిన వాసుదేవ నాయుడు, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గిరిప్రసాద్‌రెడ్డి, పీడీ రవీంద్రారెడ్డి, ఎంఈఓ రాజేంద్ర, హెచ్‌ఎం లింగయ్య తదితరులు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయేంద్రరావు ఇన్‌చార్జ్ డీఈఓ శామ్యూల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తన జాయినింగ్ లెటర్‌ను అందజేశారు.

విద్యుత్ వైర్ల చోరీలో ఇద్దరికి జైలు

చిత్తూరు అర్బన్: ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని విద్యుత్ వైర్లను చోరీ చేసిన ఇద్దరు నిందితులకు జైలు శిక్ష విధిస్తూ చిత్తూరు మొదటి జిల్లా అదనపు సెషన్స్ న్యాయస్థానం బుధవారం తీర్పునిచ్చింది. బీఎన్.కండ్రిగకు చెందిన టి.రమేష్ (26), వి.రమేష్ (32)కు ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి శ్రీరామచంద్రమూర్తి తీర్పునిచ్చారు. గతేడాది సెప్టెంబరులో పిచ్చాటూరు, కేవీబీపురం ప్రాంతాల్లో రైతుల పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి.. అందులోని రాగి వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీనిపై విద్యుత్‌శాఖ అధికారుల ఫిర్యాదుతో ఆయా ప్రాంతాల్లోని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇందులో బీఎన్.కండ్రిగకు చెందిన టి.రమేష్, వి.రమేష్ ఈ చోరీలకు పాల్పడ్డట్లు పోలీసులు గుర్తించి, నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. నేరం రుజువు కావడంతో జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

నగరంలో భారీ వర్షం

సాక్షి,చిత్తూరు: చిత్తూరులో బుధవారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాయంత్రం 3 గంటల వరకు ఎండ వేడిమితో అల్లాడిన ప్రజలు ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. 3.30 గంటల ప్రాంతంలో చిరుజల్లులతో మొదలైన వర్షం సుమారు గంటసేపు కురిసింది. అనంతరం సాయంత్రం 6 గంటలకు మొదలైన దాదాపు మూడున్నర గంటల పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. దీనికితోడు విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నగరంలో వర్షపునీటితో పొంగిన డ్రైనేజీ నీరు రోడ్లపైకి రావడంతో పరిసరాలు అధ్వానంగా మారాయి.

కాస్త చూడండి..



రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా?

స్థానిక చెన్నమ్మగుడిపల్లి– ఫారెస్టు రోడ్డు మార్గం అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షానికి బురదయంగా మారి కుంటను తలపిస్తోంది. విద్యార్థులు, వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– చిత్తూరు రూరల్

వెండితెర	తెలుగు/తమిళం
విజయలక్ష్మి	– నేనే రాజు నేనే మంత్రి
శ్రీగురునాథ	– ఫిదా
రాఘవ	– లై
దేవి	– అనబెల్ క్రియేషన్
చాణుక్య	– ఆనందోబ్రహ్మ
ఎంఎస్ఆర్	– జయ జానకి నాయక
ఆనంద	– భైరవ (త)
వెంకటేశ్వర	– పొదువాగ యన్ మనసు తంగం (త)

'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. 'కవిరాజ మార్గం'ను అమోఘవర్షుడు ఏ భాషలో రాశాడు?
   1) బెంగాలీ 2) సంస్కృతం
   3) కన్నడం 4) మరాఠీ
2. 'దిల్వారా జైనాలయం' ఎక్కడ ఉంది?
   1) రాజస్థాన్ 2) గుజరాత్
   3) బెంగాల్ 4) కర్ణాటక
3. కాలచూరుల (హైహయులు) రాజధాని?
   1) కనోజ్ 2) త్రిపురి
   3) మౌంట్ అబూ 4) ఢిల్లీ
4. గహద్వాల చంద్రదేవుడు విధించిన ప్రత్యేక పన్ను ఏది?
   1) పురిటి సుంకం 2) గణాచారి సుంకం
   3) పొయ్యి సుంకం
   4) తురుష్క దండన సుంకం
5. కింది వాటిలో చాంద్‌బర్దాయ్ హిందీలో రాసిన గ్రంథం?
   1) పృథ్వీరాజ్ రాశో 2) రాజస్థాన్ కథావళి
   3) నైషధ చరిత్ర 4) శిశుపాల వధ
6. మధ్యప్రదేశ్‌లోని ఖజురహో దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?
   1) సోలంకీలు 2) చౌహాన్‌లు
   3) చందేలులు 4) గహద్వాలులు
7. కింది వాటిలో సరైన జత ఏది?
   1) విక్రమశిల విశ్వవిద్యాలయం – ధర్మపాలుడు
   2) సోమనాథ దేవాలయం – ప్రభాస్ పఠాన్
   3) మిహిర భోజుడు – ప్రతీహార వంశం
   4) పైవన్నీ సరైనవే
8. మిహిరభోజుని ఆస్థానాన్ని సందర్శించిన అరబ్బు యాత్రికుడు ఎవరు?
   1) సులేమాన్ 2) అబ్దుల్ రజాక్
   3) ఫిరదౌసి 4) లేన్‌పూల్
9. జతపరచండి.

రాజవంశం	రాజధాని
i) చౌహాన్‌లు	a) అన్హిల్‌వాడ్
ii) పరమారులు	b) ఖజురహో
iii) సోలంకీలు	c) గౌర్
iv) చందేలులు	d) ధారానగరం
v) సేన	e) అజ్మీర్

   1) i-a, ii-b, iii-c, iv-d, v-e
   2) i-e, ii-d, iii-a, iv-b, v-c
   3) i-a, ii-d, iii-c, iv-b, v-e
   4) i-e, ii-d, iii-a, iv-b, v-c
10. పృథ్వీరాజ్ చౌహాన్ వివాహమాడిన గహద్వాల జయచంద్రుడి కుమార్తె ఎవరు?
    1) శీలమహాదేవి 2) సంయుక్త
    3) మాచల్దేవి 4) పద్మిని
11. మొదటి తరైన్ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
    1) క్రీ.శ. 1191 2) క్రీ.శ. 1192
    3) క్రీ.శ. 1193 4) క్రీ.శ. 1194
12. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కల్నల్ టాడ్ – రాజస్థాన్ కథావళి
    2) షానామా – ఫిరదౌసి
    3) జగన్నాథాలయం – భువనేశ్వర్
    4) హిందూ జాతీయ వీరుడు – పృథ్వీరాజ్ చౌహాన్
13. చందేవార్ యుద్ధ విజేత ఎవరు?
    1) గజనీ మహమ్మద్
    2) మహమ్మద్ ఘోరీ
    3) పృథ్వీరాజ్ చౌహాన్ 4) జయచంద్రుడు
14. 'ముంజేశ్వర' చెరువు ఎక్కడ నిర్మించారు?
    1) ధారానగరం 2) ఢిల్లీ
    3) అజ్మీర్ 4) జోధ్‌పూర్
15. తమ శీల సంరక్షణకు రాజపుత్ర స్త్రీలు ఆత్మహత్య చేసుకోవడాన్ని ఏమంటారు?
    1) జనానా 2) జిజియా
    3) జౌహార్ 4) సల్లేఖన
16. 'సమరాంగణ సూత్రధార' గ్రంథాన్ని పరమార భోజుడు ఏ అంశాలపై రాశాడు?
    1) వాస్తు అంశాలు 2) రాజనీతి అంశాలు
    3) యోగా అంశాలు
    4) అలంకారశాస్త్ర అంశాలు
17. 'పంచరత్నాలు' అనే కవులను పోషించిన వారెవరు?
    1) మొదటి భీమరాజు 2) లక్ష్మణసేనుడు
    3) విజయసేనుడు 4) జయసింహుడు
18. కింది వాటిలో గాంగయ నరసింహదేవుడు నిర్మించిన నిర్మాణం ఏది?
    1) సూర్యాలయం (మొంఢేరా)
    2) సూర్యాలయం (అల్మోరా)
    3) సూర్యాలయం (కోణార్క్)
    4) కైలాసనాథాలయం (ఎల్లోరా)
19. టిబెట్‌లో అతిశదీపాంకరుడు ప్రచారం చేసిన బౌద్ధమత శాఖ ఏది?
    1) మహాయానం 2) హీనయానం
    3) తాంత్రికయానం 4) వజ్రయానం
20. 'జ్ఞానమే మోక్షానికి మార్గం' అని ప్రబోధించిందెవరు?
    1) ఆదిశంకరాచార్యులు
    2) రామానుజాచార్యులు
    3) మధ్వాచార్యులు 4) వల్లభాచార్యులు
21. 'ప్రతీహారులు' అంటే..?
    1) శిల్పులు 2) వ్యాపారులు
    3) నావికులు 4) ద్వార పాలకులు
22. త్రైపాక్షిక పోరాటం రాష్ట్రకూట, పాల, ప్రతీహార రాజ్యాల మధ్య ఏ భూభాగం కోసం జరిగింది?
    1) రాయచూర్ 2) కనోజ్
    3) ఢిల్లీ 4) నవద్వీపం
23. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కందరీయ మహాదేవాలయం – ఖజురహో
    2) గిరిజాదేవి శక్తి పీఠం – కటక్
    3) ఉడిపి – కర్ణాటక
    4) విఠలాలయం – హంపీ
24. 'రాజతరంగిణి' గ్రంథం ఎవరికి సంబంధించింది?
    1) కశ్మీర్ రాజులు 2) సేన రాజులు
    3) సోలంకీలు 4) పరమారులు
25. 'భారత చరిత్ర పితామహుడు' ఎవరు?
    1) చాంద్‌బర్దాయ్ 2) జె.ఎన్. సర్కార్
    3) కల్హణుడు
    4) మామిడిపూడి వెంకటరంగయ్య
26. పృథ్వీరాజ్ చౌహాన్ (మూడో పృథ్వీరాజ్) రాణి సంయుక్తను ఏ విధమైన వివాహం చేసుకున్నాడు?
    1) స్వయంవర వివాహం



    2) రాక్షస వివాహం 3) బ్రహ్మ వివాహం
    4) ప్రజాపత్య వివాహం
27. మహమ్మద్ బిన్ ఖాసీం సైన్యాలను ఎదుర్కొన్న దాహిర్ రాజు భార్య పేరు?
    1) రాణీబాయి 2) పరిమళదేవి
    3) సూరజ్‌దేవి 4) రాణి పద్మిని
28. అరబ్బులు హిందువులు, బౌద్ధులు ఇతర పౌరులను ఏమని వ్యవహరించారు?
    1) జిమ్మీలు 2) త్రైవైఫ్‌లు
    3) కాఫిర్‌లు 4) మ్లేచ్ఛులు
29. గజనీ మహమ్మద్ ధ్వంసం చేసిన శ్రీ చక్రస్వామి ఆలయం ఎక్కడ ఉంది?
    1) కనోజ్ 2) మధుర
    3) ముల్తాన్ 4) స్థానేశ్వరం
30. సోమనాథ్ దేవాలయాన్ని గజనీ మహమ్మద్ ఎప్పుడు ధ్వంసం చేసాడు?
    1) క్రీ.శ. 1020 2) క్రీ.శ. 1022
    3) క్రీ.శ. 1023 4) క్రీ.శ. 1025
31. కింది వాటిలో సరైంది ఏది?
    1) కితాబ్-ఉల్-యామ్ని గ్రంథం – ఉత్బి
    2) కితాబ్-ఉల్-హింద్ గ్రంథం – అల్‌బెరూనీ
    3) బహ్మన్‌నామా గ్రంథం – అజారీ
    4) పైవన్నీ సరైనవే
32. గజనీ మహమ్మద్ దండయాత్రను తొలిసారి ఎదుర్కొన్న హిందూషాహీ రాజు ఎవరు?
    1) జయపాలుడు 2) ఆనందపాలుడు
    3) త్రిలోచనపాలుడు 4) భీమపాలుడు
33. ఖజురహోలోని దేవాలయాలను ఏ శైలిలో నిర్మించారు?
    1) ఇండో-గ్రీక్ 2) ఇండో-ఆర్యన్
    3) ద్రావిడ 4) గోథిక్
34. జతపరచండి.

i) జయనకుడు	a) కుమారపాల చరిత్ర
ii) రాజశేఖరుడు	b) మాలతీ మాధవం
iii) హేమచంద్రుడు	c) ప్రబోధ చంద్రోదయం
iv) భవభూతి	d) పృథ్వీరాజ విజయం
v) ఆనందవర్ధనుడు	e) కర్పూర మంజరి

    1) i-e, ii-a, iii-d, iv-c, v-b
    2) i-c, ii-e, iii-b, iv-a, v-d
    3) i-d, ii-e, iii-a, iv-b ,v-c
    4) i-b, ii-c, iii-a, iv-e, v-d
35. కశ్మీర్‌లోని 'మార్తాండ సూర్యాలయం' నిర్మాత ఎవరు?
    1) హరిసింగ్
    2) లలితాదిత్య ముక్తాపీడుడు
    3) బాలాదిత్య 4) జయపాలుడు
36. 'శిలా నిర్మిత సుందరనగరం' అని దేన్ని పిలిచేవారు?
    1) ఉదయ్‌పూర్ 2) భగత్‌పూర్
    3) జైపూర్ 4) జోధ్‌పూర్
37. 'ఖండన ఖండఖాద్యం' గ్రంథకర్త ఎవరు?
    1) శ్రీహర్షుడు 2) దండి
    3) పద్మగుప్తుడు 4) కల్హణుడు
38. ప్రతీహారులు తాము ఎవరి సంతతికి చెందిన వాళ్లమని చెప్పుకొన్నారు?
    1) ఇంద్రుడు 2) లక్ష్మణుడు
    3) వరుణుడు 4) బ్రహ్మ
39. విద్యాధరుడు అనే రాజు ఏ వంశానికి చెందినవాడు?
    1) ఛందేల 2) సోలంకీ
    3) పాల 4) పరమార
40. 'అరబ్బుల సింధూపై దండయాత్ర ఫలితం లేని విజయం' అని అన్నదెవరు?
    1) జె.ఎన్. సర్కార్
    2) రాధాకుముద్ ముఖర్జీ
    3) లేన్‌పూల్ 4) వి.ఎ. స్మిత్
41. హర్షుడి పాలనాకాలం ఏది?
    1) క్రీ.శ. 606 - 647
    2) క్రీ.శ. 606 - 656
    3) క్రీ.శ. 606 - 666
    4) క్రీ.శ. 600 - 647
42. 'సూర్య శతకం' రాసిందెవరు?
    1) బాణుడు 2) మతంగ దివాకరుడు
    3) భర్తృహరి 4) మయూరుడు
43. కింది వాటిలో సరికాని జత?
    1) యాత్రికుల్లో యువరాజు – హుయాన్‌త్సాంగ్
    2) మహామోక్ష పరిషత్ – స్థానేశ్వరం
    3) నలంద విశ్వవిద్యాలయం – రాజ్‌గిర్
    4) కాదంబరి గ్రంథం – బాణుడు
44. హర్షుడి తొలి రాజధాని ఏది?
    1) కనోజ్ 2) ఉజ్జయిని
    3) శ్రీనగర్ 4) స్థానేశ్వరం
45. కింది వాటిలో హుయాన్‌త్సాంగ్ రచన ఏది?
    1) నేచురల్ హిస్టరీ 2) ది ట్రావెల్స్
    3) సి-యూ-కి 4) ఫో-కో-కి
46. 'సకలోత్తరాపథేశ్వరుడు' అనేది ఎవరి బిరుదు?
    1) భాస్కర వర్మ 2) రెండో పులకేశి
    3) రెండో ధ్రువసేనుడు 4) హర్షుడు
47. హర్షుడి వంశం ఏది?
    1) పుష్యభూతి 2) పశ్చిమ చాళుక్య
    3) ప్రతీహార 4) గహద్వాల
48. కింది వాటిలో హర్షుడి రచన కానిది ఏది?
    1) నాగానందం 2) చండీ శతకం
    3) రత్నావళి 4) ప్రియదర్శిక
49. రెండో పులకేశి, హర్షుడి రాజ్యాల సరిహద్దుగా ఉన్న నది ఏది?
    1) యమున 2) గోమతి
    3) నర్మద 4) కావేరి
50. 'రాజశ్రీ' ఎవరు?
    1) హర్షుడి తల్లి 2) హర్షుడి కుమార్తె
    3) హర్షుడి సోదరి 4) హర్షుడి పినతల్లి
51. కింది వాటిలో సరైన జత ఏది?
    1) మహామోక్ష పరిషత్ – ఐదేళ్లకోసారి
    2) ప్రభాకర వర్ధనుడు – హూణ హరిణ కేసరి
    3) గృహవర్మ – మౌఖరి వంశం
    4) పైవన్నీ సరైనవే
52. జతపరచండి.

పదజాలం	అర్థం
i) రాజస్థానీయ	a) కోశాధికారి
ii) మహాబలాధీకృత	b) అమ్మకం పన్ను
iii) భాండాగారాధీకృత	c) పన్ను వసూలు చేసే అధికారి
iv) తుల్యమేయ	d) సేనాపతి
v) ధ్రువాధికరణ	e) విదేశీ వ్యవహారాలు

    1) i-e, ii-d, iii-c, iv-b, v-a
    2) i-e, ii-b, iii-c, iv-d, v-a
    3) i-c, ii-d, iii-a, iv-b, v-e
    4) i-e, ii-d, iii-a, iv-b, v-c
53. సి-యూకి గ్రంథం ప్రకారం, క్రీ.శ. 7వ శతాబ్దంలో భారతీయులు ఏం తినరని పేర్కొన్నారు?
    1) ఉల్లి, వెల్లుల్లి
    2) మిరపకాయ, కందిపప్పు
    3) అల్లం, మెంతులు
    4) పెసరపప్పు, మినప పప్పు
54. కనోజ్‌లో జరిగిన సర్వమత మహాసభ అధ్యక్షుడెవరు?
    1) భాస్కర వర్మ 2) హుయాన్‌త్సాంగ్
    3) తాయిసుంగ్ 4) గౌడశశాంకుడు
55. 'దానధర్మ క్షేత్రం' అని ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) కనోజ్ 2) అజ్మీర్
    3) ప్రయాగ 4) శ్రీనగర్
56. హర్షుడి తండ్రి ఎవరు?
    1) ఆదిత్య వర్ధనుడు 2) రాజ్య వర్ధనుడు
    3) ప్రభాకర వర్ధనుడు
    4) భాస్కర వర్మ
57. కింది వాటిలో సరైన జత ఏది?
    1) యశోమతీదేవి – హర్షుడి తల్లి
    2) కామరూప – అస్సాం
    3) సోమోద్భవ – నర్మదా నది
    4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 3	2) 1	3) 2	4) 4	5) 1
6) 3	7) 4	8) 1	9) 2	10) 2
11) 1	12) 3	13) 2	14) 1	15) 3
16) 1	17) 2	18) 3	19) 4	20) 2
21) 4	22) 2	23) 2	24) 1	25) 3
26) 2	27) 1	28) 1	29) 4	30) 4
31) 4	32) 1	33) 2	34) 3	35) 2
36) 4	37) 1	38) 2	39) 1	40) 3
41) 1	42) 4	43) 2	44) 4	45) 3
46) 4	47) 1	48) 2	49) 3	50) 3
51) 4	52) 4	53) 1	54) 2	55) 3
56) 3	57) 4			

టెన్త్ బయాలజీ సీసీఈ విధానంలో..



పి. నీలకంఠయ్య
జెడ్‌పీహెచ్‌ఎస్,
కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.

పిల్లల సంపూర్ణ వికాసానికి విద్య తోడ్పడాలనే లక్ష్యంతో రాష్ట్రంలో నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)ని అమలు చేస్తున్నారు. విద్య ద్వారా పిల్లల్లో మానసిక పరిపక్వతతోపాటు స్నేహం, సహకారం, సహనశీలత, ఓర్పు వంటి వైఖరులు అలవడాలి. వారిలో తార్కిక వివేచన, సృజనాత్మక ఆలోచనలు పెంపొందాలి. సమస్యలకు కుంగిపోకుండా ఎదురునిలిచి వాటిని పరిష్కరించే నేర్పు రావాలి. వీటన్నింటి కోసం సీసీఈని ప్రవేశపెట్టారు. ఈ విధానంలో కేవలం పిల్లలకు పరీక్షలు పెట్టడం మాత్రమే కాకుండా వారి జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను పెంపొందించడం ఉంటుంది. ఈ మూల్యాంకనం రెండు రకాలు. అవి..

1) నిర్మాణాత్మక మూల్యాంకనం - ఫార్మేటివ్ అసెస్‌మెంట్
2) సంగ్రహణాత్మక మూల్యాంకనం - సమ్మేటివ్ అసెస్‌మెంట్

నిర్మాణాత్మక మూల్యాంకనం: ఇది అంతర్గత మూల్యాంకనం. విద్యార్థి సామర్థ్యాలను, సాధన స్థితిగతులను అంచనా వేసేందుకు, అభ్యసనాన్ని మెరుగుపర్చడానికి ఈ మూల్యాంకనం సహాయపడుతుంది. తరగతి గదిలో జరిగే చర్చలు, పిల్లల ప్రతిస్పందనలు, పిల్లలు రాసిన నోటు పుస్తకాలు, తరగతి పని, ఇంటిపని, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగశాల కృత్యాలు వంటి అంశాల ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహిస్తారు. ఇందులో నాలుగు రకాల సాధనాలను ఉపయోగిస్తారు.

జీవ, భౌతిక, రసాయన శాస్త్రాలు

1) రాత అంశాలు - 10 మార్కులు
2) ప్రాజెక్ట్ పనులు-10 మార్కులు
3) ప్రయోగశాల పనులు - 10 మార్కులు
4) లఘు పరీక్ష-20 మార్కులు. పై సాధనాల ద్వారా సాధించిన గ్రేడ్‌లను నమోదు చేయాలి.

జీవశాస్త్రంలో ఫార్మేటివ్ అసెస్‌మెంట్ నిర్వహణ:

విద్యార్థులు రెండు లాంగ్‌సైజ్ నోట్‌బుక్‌లు తీసుకోవాలి. ఒకదానిలో తరగతి గది రాత పని, మరొకదానిలో ప్రాజెక్ట్ పని, ప్రయోగశాల నివేదిక, లఘు పరీక్షను రాయాలి.

1. రాత పనులు - నోటు పుస్తకాలు: పిల్లలు తాము అవగాహన చేసుకున్న అంశాన్ని సొంత మాటలతో వ్యక్తీకరించడానికి, భావాన్ని లిఖిత రూపంలో తెలియజేయడానికి లేఖనా నైపుణ్యం అవసరమని మనకు తెలుసు. ఇందుకోసం నోటు పుస్తకాలు ఉపయోగపడతాయి. వీటిలో పిల్లలు ప్రశ్నలకు జవాబులను సొంత మాటల్లో రాయాలి. దీనివల్ల పిల్లల్లో భావనల పట్ల స్పష్టత వస్తుంది. రాత పనికి పది మార్కులుంటాయి. ఉపాధ్యాయుడు కింది అంశాల ఆధారంగా మార్కులు కేటాయించాలి.

1) సొంతంగా రాసినదై ఉండటం
2) బొమ్మలు గీసి ఉండటం
3) భాషాదోషాలు లేకుండా ఉండటం.

2. ప్రాజెక్ట్ పని: పాఠ్య పుస్తకంలో ప్రతి పాఠం మధ్యలో కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారు. వీటితోపాటు స్థానిక వనరులు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయుడు సొంతంగా కొన్ని ప్రాజెక్ట్‌లు తీసుకోవచ్చు.

ప్రతి ఫార్మేటివ్ కాలంలో ఒక ప్రాజెక్ట్‌ను తప్పనిసరిగా చేయాలి. పాఠంలో ఇచ్చిన కృత్యాలు ప్రాజెక్ట్‌లు కావు. ప్రాజెక్ట్‌లో ఒక

పదో తరగతి
బయాలజీ
ప్రత్యేకం

సమస్య పరిష్కారం కోసం వేర్వేరు సాధనలు ఉపయోగించి సమాచారాన్ని సేకరించి విశ్లేషించాలి. చివరకు నిర్ధారణకు రావాలి. ప్రాజెక్ట్‌ని వ్యక్తిగత, జట్టు ప్రాజెక్ట్ పనిగా ఇవ్వాలి. ఇంటర్వ్యూ చేయడం, సమాచార సేకరణ, పరిశోధన గ్రంథాలు, రిఫరెన్స్ పుస్తకాలు చదవడం ద్వారా ప్రయోగాలు చేయడం, వస్తువును, నమూనాను తయారు చేయడం కూడా ప్రాజెక్ట్‌లో భాగమే. ప్రాజెక్ట్‌లో రెండు ప్రధానాంశాలుంటాయి. అవి...

1) ప్రాజెక్ట్‌కు సిద్ధం కావడం, నిర్వహించడం.
2) ప్రాజెక్ట్ నివేదిక రాయడం.

కింది అంశాలు ప్రాజెక్ట్ నివేదికలో ఉండాలి.

1) ప్రాజెక్ట్ పేరు/సమస్య/ప్రశ్న
2) లక్ష్యాలు
3) ఎంచుకునే సాధనాలు/అధ్యయనం చేయడం
4) అధ్యయన పద్ధతి
5) విషయ విశ్లేషణ - పట్టికలు
6) ముగింపు 7) ఉపయోగించిన వనరులు
8) కృతజ్ఞతలు

విద్యార్థులు ఉపయోగించిన సాధనాలు, ప్రాజెక్ట్ నిర్వహణ తీరును బట్టి మార్కులు కేటాయిస్తారు. జట్టుగా ప్రాజెక్ట్‌ను నిర్వహించినా వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి మొత్తం నివేదికను ఫార్మేటివ్ నోట్స్‌లో రాయాలి.

3. విద్యార్థి ప్రతిస్పందనలు, ప్రయోగశాల పనులు/రికార్డ్ నిర్వహణ

విజ్ఞాన శాస్త్రాన్ని నేర్చుకోవడంలో ప్రయోగాల నిర్వహణ ముఖ్యమైంది. విద్యార్థులు ప్రయోగశాలలో చేసిన ప్రయోగ విధానాన్ని, సాధించిన ప్రక్రియ నైపుణ్యాలను మదింపు చేయాలి. ఇందుకోసం పరికరాల అమరికలో వారు ప్రదర్శించే నైపుణ్యం, పరిశీలనల నమోదు, ఫలితాల విశ్లేషణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదే విధంగా ప్రయోగాలు చేసిన తర్వాత నివేదిక రూపంలో దాన్ని ఫార్మాట్ మూల్యాంకనం నోట్స్‌లో రాయాలి.

ల్యాబ్ రికార్డ్‌లో ఉండాల్సిన అంశాలు..

ఉద్దేశం, కావాల్సిన పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలనలు/ నమోదు, ఫలితాల విశ్లేషణ, సాధారణీకరణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రయోగం చేసిన పద్ధతికి 4 మార్కులు, ప్రయోగశాల రికార్డుకు 6 మార్కులు మొత్తంగా పది మార్కులు కేటాయిస్తారు.

4. లఘు పరీక్ష (స్లిప్ టెస్ట్): పాఠాన్ని బోధించిన తర్వాత విషయావగాహన ఏ మేరకు జరిగిందో ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవడం కోసం పరీక్షను నిర్వహించాలి. నిర్దేశించిన సమయంలో కాకుండా పరీక్ష అనే భావన కలగకుండా ఏ సమయంలోనైనా పరీక్షను నిర్వహిస్తారు. ఇది సాధారణ యూనిట్ పరీక్ష వంటిది కాదు. ఇది 20 మార్కులకు జరుగుతుంది. దీన్ని కూడా ఫార్మేటివ్ నోట్స్‌లోనే రాయాలి. విద్యా సంవత్సరంలో నాలుగుసార్లు ఈ పరీక్ష నిర్వహిస్తారు.

సంగ్రహణాత్మక మూల్యాంకనం: బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి నేర్చుకున్న అంశాలను మొత్తంగా మూల్యాంకనం చేయడమే సంగ్రహణాత్మక మూల్యాంకనం. ఏడాదిలో మూడుసార్లు అంటే SA-I, SA-II, SA-III (పబ్లిక్) పరీక్షలు నిర్వహిస్తారు. నిర్దేశిత విద్యా ప్రమాణాల ఆధారంగా వెయిటేజ్‌ను నిర్ణయించి పరీక్షను నిర్వహిస్తారు.

పై ప్రమాణాల ఆధారంగా దీర్ఘ సమాధాన ప్రశ్నలు, లఘు రూప, స్వల్ప సమాధాన, బహుళైచ్ఛిక రూపంలో ప్రశ్నలు వస్తాయి. భాషేతర అంశాలైన గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘిక శాస్త్రంలో ప్రశ్నల స్వరూపం, సంఖ్య ఇదే విధంగా ఉంటుంది. కేవలం 4 మార్కుల ప్రశ్నలకు అంతర్గత చాయిస్ ఉంటుంది. మిగిలిన ప్రశ్నలన్నింటినీ విద్యార్థి తప్పకుండా రాయాలి. చాయిస్ ఉండదు.

సైన్స్‌లో విద్యా ప్రమాణాల వారీగా వెయిటేజ్

విద్యా ప్రమాణాలు	వెయిటేజీ	మార్కులు
విషయావగాహన	40%	16
ప్రశ్నించడం, పరికల్పనలు చేయడం	10%	4
ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు	15%	6
సమాచార నైపుణ్యాలు	15%	6
బొమ్మలు గీయడం ద్వారా భావ ప్రసారం	10%	4
నిజ జీవిత వినియోగం, ప్రశంస	10%	4

ప్రశ్న రకం	ప్ర. సం.	మార్కులు	మొత్తం
స్వల్ప సమాధానం	4	4	4×4=16
లఘురూపం	5	2	5×2=10
దీర్ఘ సమాధాన ప్రశ్నలు	4	1	4×1=4
బహుళైచ్ఛికం	20	1/2	20×1/2=10

The validity of the GST registration?



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Awareness
Special

Model Questions

1. The Banking Ombudsman may reject a complaint at any stage if it appears to him that a complaint made to him ____:
a) If the Compensation sought from the Banking Ombudsman is beyond Rs. 20 lakh
b) If it requires consideration of elaborate documentary and oral evidence
c) If the proceedings before the Banking Ombudsman are not appropriate for adjudication of such complaint
d) If the complaint is without any sufficient cause
e) All the above

2. Who among the following set up the Credit Guarantee Fund Trust for Micro and Small Enterprises (CGTMSE)?
a) GOI
b) Ministry of MSME
c) SIDBI d) a & c
e) Reserve Bank of India

3. Who among the following can issue Commercial Paper(CP)?
a) Corporates
b) Primary Dealers
c) All India Financial Institutions
d) a, b, & c e) a & b only

4. As per the latest audited balance sheet, If the tangible net worth of the company is not less than ______ crore, then the corporate would be eligible to issue CP.
a) 4 b) 3 c) 2
d) 5 e) None of these

5. Compensation amount not exceeding Rs. _____ lakh to the complainant for mental agony and harassment may be awarded by Banking Ombudsman.
a) 1 b) 2 c) 3
d) 5 e) None of these

6. As per the existing Priority Sector guidelines Which of the following categories are there?
a) Export Credit b) Agriculture
c) Social Infrastructure
d) Renewable Energy
e) All of these

7. Currency note of Rs. 500 will have ' five bleed lines on left and right in raised print'. Similarly how many bleed lines are there on the left and right in Rs. 2000 currency note?
a) 3 b) 4 c) 6 d) 7 e) 8

8. Which of the following forms are used for Acknowledgement of registration for GST?
a) Form GSTR -1
b) Form GSTR -2
c) Form GST REG-02
d) Form GST REG
e) None of these

9. If the fourth letter in PAN CARD is 'P' then it denotes _____:
a) Company b) Firm
c) Person d) Trust
e) HUF

10. The validity of the GST registration certificate is:
a) One year b) Two years
c) Five years
d) Valid till it is canceled
e) None of these

11. The Headquarters of TransUnion CIBIL is located in _________ :
a) Chennai b) Kolkatta
c) Mumbai d) Bengaluru
e) None of these

12. Net Owned Funds of a Non-Banking Finance Company should be Rs.______ to get the NBFC license from RBI.
a) 100 Lakh b) 150 Lakh
c) 200 Lakh d) 250 Lakh
e) None of these

13. In NRE account "R" stands for:
a) Residential b) Recoverable
c) Resident d) Residual
e) None of these

14. Bharat Nirman is a four-year business plan embarked by the Government of India for providing rural infrastructure in the areas of:
a) Irrigation & water supply
b) Electrification c) Housing
d) Telecommunication & connectivity
e) All the above

15. NIXI stands for:
a) National & International Exchange of India
b) National Internet Exchange of India
c) National Inter Exchange Interest
d) None of the above
e) National Industrial Exchange of India

KEY

1) e	2) d	3) d	4) a
5) a	6) e	7) d	8) c
9) c	10) d	11) c	12) c
13) c	14) e	15) b	16) c

గుర్తించండి

- raft
- hike
- kiwi
- branch
- sweater
- teacher
- lolipop
- log

b	p	b	i	h	t	h	b	b
r	g	r	k	w	n	i	w	r
e	l	a	z	m	f	k	j	a
h	o	n	a	v	o	e	o	f
c	g	c	p	b	n	u	p	t
a	v	h	j	g	q	z	t	u
e	c	n	z	t	i	w	i	k
t	r	e	t	a	e	w	s	t
i	l	o	l	i	p	o	p	j

పైన ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

దారి కనుక్కోండి

తన స్నేహితులతో కలిసి వచ్చిన వంకాయ తప్పిపోయింది. తన స్నేహితుల వెళ్లడానికి దారి చూపిస్తారా?



నాన్నా చెప్పవా?

పెంగ్విన్లు సముద్రంలో ఎలా ఉండగలుగుతాయి?




మన భూగోళం మీద, మంచుతో నిండిన అంటార్కిటికా ప్రాంతంలో నివసించే పెంగ్విన్లు అద్భుతమైన డైవర్లనీ, గజఈతగాళ్ళనీ వర్ణించ వచ్చు. ఇవి సముద్రంలో 500 మీటర్ల లోతు దాకా వెళ్లడమే కాకుండా, పైకి రాకుండా సుమారు 15 నిమిషాల దాకా నీటిలోపల ఉండ గల్గుతాయి. ఇందుకు ఒక ముఖ్య కారణమే ఉంది లెండి.

పెంగ్విన్ల శరీర ఉష్ణోగ్రత సాధారణంగా 38 డిగ్రీల సెల్సియస్ వుంటుంది. అయితే ఇవి సముద్రం లోపలికి దిగాక వాటి ఉష్ణోగ్రత 11 డిగ్రీలకు పడిపోతుంది. దాంతో వాటి శరీరం లోపలి కణజాలాలన్నీ తమ తమ జీవన చర్యల వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి అవసరమైన ఆమ్లజని వేగాన్ని తగ్గిస్తాయి. అంటే వాటికి ఆవసరమైన ఆక్సిజన్ కూడా గణనీయంగా తగ్గిపోతుందన్నమాట. ఈ కారణంగా అవి అంతకు ముందు పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్ సాయంతో సుమారు 15 నిమిషాల దాకా నీటి లోపల ఉండగల్గుతాయి.


ఒకవేళ సముద్రం లోపలికి వెళ్ళాక వాటి శరీర ఉష్ణోగ్రత పడిపోయి తద్వారా జీవన చర్యలు మందగించకుండా ఉన్నట్లయితే పెంగ్విన్లు అంతసేపు నీటిలో ఉండటం అసాధ్యమవు తుంది. ఎందుకంటే వాటి శరీరానికి.... పావుగంట సేపు బతికేందుకు కావలసిన ఆక్సిజన్‌ని తమలో నిలుపుకోగలిగే సామర్థ్యం వుండదు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 8 తేడాలను గుర్తించండి



నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో ఈ జంతువు అసలు నీడ ఏదో గుర్తించండి



కనుక్కోండి



తెలుసా!




డచ్ దేశస్థులు ఏడాదికి సగటున వెయ్యి కిలోమీటర్లు ప్రయాణిస్తారు




ప్రపంచ దేశాలతో పోల్చినపుడు చైనాలో ఉరిశిక్షలు 4 రెట్లు అధికం

కింద ఇచ్చిన బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



ఒకటి 9 అడుగులు.. ఇంకోటి ఆరడుగులు



తిరుమలలో బుధవారం రెండు పెద్ద పాములు భక్తులను భయాందోళనకు గురి చేశాయి. కల్యాణ వేదిక వద్ద ఆరు అడుగుల నాగు పాము, ఈఓ క్యాంప్ ఆఫీస్ వద్ద 9 అడుగుల జెర్రిపోతు సంచరిస్తుండగా స్థానికులు, భక్తులు చూసి కేకలు వేశారు. అనంతరం తిరుమలలో పాములను పట్టడంలో నైపుణ్యం కలిగిన భాస్కర్ నాయుడుకి సమాచారం అందించారు. ఆయన వచ్చి రెండు విష సర్పాలను పట్టుకుని అడవుల్లో వదిలిపెట్టారు. - తిరుపతి అర్బన్

వృషభంపై ఏకదంతుని విహారం



బుధవారం సాంస్కృతిక కార్యక్రమాల్లో నృత్య ప్రదర్శన



బుధవారం ఉదయం కాణిపాకం వీధుల్లో విహరిస్తున్న గణనాథుడు

కాణిపాకం: స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు బుధవారం రాత్రి వృషభ వాహనంపై సిద్ధి,బుద్ధి సమేతంగా స్వామి వారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఏకందంతుడి బ్రహ్మోత్సవాలు కాణిపాకంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం స్వామి వారి మూలమూర్తికి సంప్రదాయబద్ధంగా పంచామృత అభిషేకం, విశేష పూజలు జరిగాయి. ధూపదీప నైవేద్యాల అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం గ్రామోత్సవం వైభవంగా జరిగింది. సిద్ధి, బుద్ధి సమేతుడైన వరసిద్ధుని ఉత్సవమూర్తులను సర్వాలంకృతులను చేసి, ఆలయ అలంకార మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించిన చప్పరంపై గ్రామోత్సవం ప్రారంభమైంది. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా జరిగిన ఊరేగింపులో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాత్రి ఉభయ దేవేరులతో కలసి స్వామివారు వృషభ వాహనంపై కొలువుదీరి భక్తులను కటాక్షించారు. తొలుత ఉత్సవ మూర్తులను సర్వాలంకృత శోభితులను చేసి ఆలయ ప్రాకార మండపంలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులను అధికారులు, ఉభయదారుల బృందం ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేకంగా అలంకరించిన వృషభవాహనంపై అధిష్టింపజేశారు. మంగళ వాయిద్యాలు, మేళతాళాలు, కోలాట నృత్యాలు, భజన బృందాల ప్రదర్శనల నడుమ కాణిపాకం పురవీధుల్లో ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. అశేష భక్తులు జైగణేష్..జైజై గణేష్ నామస్మరణలు చేస్తూ స్వామివారిని దర్శించి, తన్మయత్వం చెందారు. ఈ కార్యక్రమాల్లో ఈఓ పూర్ణచంద్రారావు, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేషు,ఏఈఓలు కేశవరావు, రవీంద్ర బాబు, సూపరింటెండెంట్ స్వాములు, ఇన్‌స్పెక్టర్లు రమేష్ బాబు, మలికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి గజ వాహన సేవ జరుగనుంది. ఉదయం కాణిపాకంకు చెందిన వన్నియనాయకర్ వంశస్తులు ఉభయదారులుగా మూలవిరాట్‌కు అభిషేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.



రథంపై కలశాలను ప్రతిష్ఠిస్తున్న అర్చకులు

రేపు రథోత్సవం.. విస్తృత ఏర్పాట్లు

బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రథోత్సవం జరుగనుంది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం ఆలయ మూషిక మండపంలో రథకలశాలు, గొడుగులు, బ్రహ్మ విగ్రహాన్ని ఉంచి.. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అభిషేక పూజలు నిర్వహించారు. సంప్రోక్షణ పూజల అనంతరం మంగళ వాయిద్యాల నడుమ కాణిపాకం పురవీధుల్లో ఊరేగించి రథంపై ప్రతిష్ఠించారు. స్వామి వారి రథోత్సవాన్ని వీక్షించేందుకు కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపడుతున్నట్లు ఆలయ ఈఓ పూర్ణచంద్రారావు, డీఎస్పీ సుబ్బారావు, సీఐ ఆదినారాయణ, ఎస్‌ఐ నరేష్‌బాబు విలేకరులకు తెలిపారు.

నవంబరు నుంచి శ్రీవారి సేవలో మౌలిక మార్పులు

- టీటీడీ తిరుమల జేఈఓ శ్రీనివాసరాజు

తిరుపతి అర్బన్ : శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు మరింత ఉన్నతమైన ప్రమాణాలతో సేవలు అందించేందుకు శ్రీవారి సేవా విభాగంలో నవంబరు నుంచి మౌలిక మార్పులు చేపట్టనున్నట్టు టీటీడీ తిరుమల జేఈఓ కేఎస్.శ్రీనివాసరాజు తెలిపారు. తిరుమలలోని గోకులం విశాంత్రి గృహ ంలో బుధవారం ఆయన శ్రీవారి సేవా విభాగంపై తిరుమల ఆలయం, అన్నప్రసాదం, విజిలెన్స్, కల్యాణకట్ట, ఐటీ, ఆరోగ్య విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జేఈఓ మాట్లాడుతూ భక్తులు శ్రీవారి సేవ చేసేందుకు నూతనంగా 3 రోజులు, 4 రోజుల స్లాట్‌ను ప్రవేశ పెట్టేందుకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని ఐటీ అధికారులను ఆదేశించారు. ఈఓ సూచనల మేరకు శ్రీవారి సేవను మరింత బలోపేతం చేసేందుకు అన్ని పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. శ్రీవారి సేవకులు అద్భుతమైన సేవలందిస్తూ భక్తులతో మమేకమవుతున్నారని తెలిపారు. శ్రీవారి సేవకు నమోదు చేసుకునేందుకు ఆఫ్‌లైన్ తోపాటు ఆన్‌లైన్ సౌకర్యం కూడా కల్పించామన్నారు. శారీరకంగా, మానసికంగా బలంగా ఉన్న భక్తులే శ్రీవారి సేవకు రావాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల ఆధ్యాత్మిక క్షేత్రంలో స్వామివారిపై భక్తితో సేవ చేసేందుకు ఇరుగు పొరుగువారిని కూడా భాగస్వాములను చేయాలని సేవకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీటీడీ ఐటీ విభాగాధిపతి శేషారెడ్డి, వీజీఓ రవీంద్రారెడ్డి, డెప్యూటీ ఈఓలు కోదండరామారావు, సాగి వేణుగోపాల్, వెంకటయ్య, రాజేంద్రుడు, ఆరోగ్యశాఖాధికారి శర్మిష్ట, క్యాటరింగ్ అధికారి జీఎల్ఎన్.శాస్త్రి పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా ఫుట్‌బాల్ టోర్నీ

మదనపల్లె సిటీ : మదనపల్లె మండలం ఆరోగ్యవరంలో సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. బుధవారం మూడు జట్లు పోటీ పడ్డాయి. మొదట నాయుడుపేట–హుబ్లి జట్లు పోటీపడగా, నాయుడుపేట జట్టు 2 గోల్స్‌తో విజయం సాధించింది. అదే విధంగా ఏలూరు–ఈస్టుకోస్ట్ రైల్వేస్(విశాఖ) జట్ల మధ్య జరిగిన పోటీలో, ఏలూరు జట్టు ఒక గోల్‌తో గెలుపొందింది. చివరిగా ఆరోగ్యవరం–చెన్నై జట్లు పోటీ పడగా, ఆరోగ్యవరం జట్టు 3 గోల్స్‌తో విజయం సాధించింది.

ఆరు గంటల్లో శ్రీవారి దర్శనం

సాక్షి, తిరుమల: తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. సాయంత్రం ఆరు గంటల వరకు మొత్తం 40,449 మంది భక్తులు శ్రీవేంటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి సర్వదర్శనం కోసం 11 కంపార్ట్‌మెంట్లలోని భక్తులకు 6 గంటలు, టైంస్లాట్ కాలిబాట, రూ.300 టికెట్ల భక్తులకు కేవలం 2 గంటల్లో శ్రీవారి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా ఉన్నాయి. హుండీ కానుకలు రూ.2.80 కోట్లు లభించాయి.

జిల్లా టీ-20 క్రికెట్ జట్టు ఎంపిక

పీలేరు: సూపర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జల్లా టీ–20 క్రికెట్ జట్టును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అద్వైత మాట్లాడుతూ పీలేరులో జట్టు ఎంపిక జరిగిందన్నారు. పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేశామని చెప్పారు. ఎంపికైన వారిలో వి.సురేంద్ర, సి.చంద్రశేఖర్(శ్రీకాళహస్తి), సి.గురురాజా, సి.భాస్కర్(పలమనేరు), సి.ఎం.హరికృష్ణ, టీ. సుధాకర్, ఎల్.నాగరాజు(కుప్పం), జి. ప్రకాష్, సి. కిరణ్‌కుమార్, ఎస్. అశోక్(చిన్న గొట్టిగల్లు), ఎం.బాలకృష్ణ, ఎం.సుకుమార్, ఎస్.దినేష్‌సింగ్(చిత్తూరు), వి.వెంకటేష్, ఎస్.అఫ్రోజ్(పీలేరు) ఉన్నారని చెప్పారు. సెప్టెంబర్ 4వ తేదీ నుంచి 7వరకు గుంటూరులో జరిగే టోర్నమెంట్‌లో ఈ జట్టు పాల్గొంటుందని ఆయన తెలిపారు.

తెలుగు ప్రజలు బాగుండాలని ప్రార్థించా



తిరుచానూరు : ధ్వజస్తంభానికి మొక్కుతున్న గవర్నర్ దంపతులు



తిరుమల ఆలయంలో..

తిరుచానూరు : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల తెలుగు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పద్మావతీ అమ్మవారిని ప్రార్థించినట్లు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్.నరసింహన్ తెలిపారు. తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని బుధవారం సాయంత్రం గవర్నర్ నరసింహన్ దంపతులు దర్శించుకున్నారు. గవర్నర్‌కు ఆలయం ఎదుట టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, తిరుపతి జేఈఓ పోల భాస్కర్, కలెక్టర్ ప్రద్యుమ్న, జేసీ గిరీషా, టీటీడీ ముఖ్యభద్రతాధి కారి రవికృష్ణ, అదనపు ముఖ్యభద్రతాధికారి శివకుమార్ రెడ్డి, ఆలయ స్పెషల్‌గ్రేడ్ డెప్యూటీ ఈఓ పి.మునిరత్నంరెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కుంకుమార్చన సేవలో వారు పాల్గొన్నారు. ఆశీర్వాద మండపంలో గవర్నర్‌కు జేఈఓ తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

శ్రీవారి సేవలో..

సాక్షి,తిరుమల : గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ బుధవారం రాత్రి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం వకుళా మాతను దర్శించుకున్నారు. రంగనాయక మండపంలో గవర్నర్‌కు టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, జేఈఓ కేఎస్ శ్రీనివాసరాజు ప్రసాదాలను అందజేశారు.

T I R U P A T I   C I T Y
www.sakshi.com
సాక్షి తిరుపతి సిటీ
గురువారం 31-8-2017



పెద్దాస్పత్రికి సుస్తీ



వీల్‌చైర్‌ను తోసుకెళుతున్న రోగి బంధువు

- రుయాలో సిబ్బంది కొరత
- నాలుగో తరగతి ఉద్యోగులు 45 మందే
- మరో 75 మంది అత్యవసరం
- పట్టించుకోని ఉన్నతాధికారులు

పెద్దాస్పత్రిని సమస్యలు వెంటాడుతున్నాయి. రుయా ఆస్పత్రికి వైద్యం నిమిత్తం వచ్చే రోగుల సంఖ్య భారీగా పెరుగుతున్నా వారికి సేవలందించేందుకు సరిపడా నాలుగో తరగతి సిబ్బంది మాత్రం లేరు. ప్రస్తుత పరిస్థితుల్లో రోగుల సంఖ్యకు అనుగుణంగా మరో 75 మంది సిబ్బంది అత్యవసరం. ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన సిబ్బందిని నియమించకపోవడంతో రుయాలో రోగులు అవస్థలు పడుతున్నారు. ▸వివరాలు IV లో

● ప్రతిభాన్వేషణకే పాలిఫెస్ట్

▸వివరాలు III లో



ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం ప్రారంభమైన పాలి ఫెస్ట్‌ను ప్రతిబింబిస్తున్న ముగ్గు





తిరుచానూరు
(శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయం)



సోమవారం: ఉదయం 7 గంటలకు అష్టదళపాద పద్మారాధన సేవ. **టికెట్టు:** ఒకరికి రూ. 300. లడ్డు, వడ ఇస్తారు.

బుధవారం: ప్రతినెలా మొదటి బుధవారం ఉద యం 7గంటలకు అష్టోత్తర శత కలశాభిషేకం సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.2 వేలు. వీరికి లడ్డు, వడతోపాటు ఉత్తరీయం, జాకెట్ పీస్ ఇస్తారు.

గురువారం: ఉదయం 7.30 గంటలకు తిరుప్పావడ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.600. వీరికి లడ్డు, వడ, దోశ, అప్పం, జిలేబి, మురుకు ప్రసాదంగా ఇస్తారు.

శుక్రవారం: ఉదయం 5.30 గంటలకు అమ్మవారి మూలమూర్తికి అభిషేకం జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.400. లడ్డు ఇస్తారు.

వస్త్రాలంకరణ సేవ
ప్రతి శుక్రవారమూ తెల్లవారుజాము ఉదయం 5.30 గంటలకు జరిగే అభిషేకంలోనే వస్త్రాలంకరణ సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఇద్దరికి రూ.10వేలు. వీరికి లడ్డు, వడ, ఉత్తరీయం, జాకెట్‌ను బహుమతిగా ఇస్తారు.

లక్ష్మీపూజ
ప్రతి శుక్రవారం ఉదయం 9 గంటలకు లక్ష్మీపూజ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.116. జాకెట్ పీస్ ఇస్తారు.

సహస్రదీపాలంకరణ సేవ
ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు ఆస్థాన మండపంలో జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.516

శనివారం : ఉదయం 7 గంటలకు సామవేద పుష్పాంజలి సేవ నిర్వహిస్తారు. **టికెట్టు:** ఒకరికి రూ.300. ప్రసాదంగా లడ్డు, వడ ఇస్తారు.

కల్యాణోత్సవం
ప్రతి రోజూ ఉదయం 10.30 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో కల్యాణోత్సవం జరుగుతుంది. **టికెట్టు:** ఇద్దరికి రూ.500. వీరికి ఉత్తరీయం, జాకెట్ పీస్, లడ్డు, వడ బహుమానంగా ఇస్తారు.

కుంకుమార్చన సేవ
ప్రతిరోజూ (రద్దీ సమయంలో మినహాయిస్తే) ఈసేవ జరుగుతుంది. **టికెట్టు:**ఇద్దరికి రూ.200. వీరికి రెండు లడ్డూలు ఇస్తారు.

ఊంజల్ సేవ
శుక్రవారం మినహా రోజూ సాయంత్రం 5 గంటలకు ఊంజల్ సేవ జరుగుతుంది. రూ.116 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

సుప్రభాత సేవ
ప్రతిరోజూ ఉదయం 5 గంటలకు, శుక్రవారం తెల్లవారుజాము 3.30 గంటలకు ఈ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

ఏకాంత సేవ
ప్రతి రోజూ రాత్రి 8.45 గంటలు, శుక్రవారం రాత్రి 9.15 గంటలకు ఏకాంత సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25

సహస్రనామ, నిత్యార్చన సేవ
ప్రతి రోజూ ఉదయం 5.20 గంటలకు, శుక్రవారం 4 గంటలకు సహస్రనామ సేవ జరుగుతుంది. **టికెట్టు:** ఒకరికి రూ.25
ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు, శుక్రవారం 4.30 గంటలకు నిత్యార్చన సేవ జరుగుతుంది. రూ.25 టికెట్టుపై ఒకరిని అనుమతిస్తారు.

పేదలకు న్యాయం చేయండి

● ఎంపీ వరప్రసాద్ విజ్ఞప్తి



తిరుపతి సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ వరప్రసాద్

తిరుపతి రూరల్: నగరంలో ఇళ్లు నిర్మించుకుని ఏళ్ల తరబడి వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇచ్చి న్యాయం చేయాలని తిరుపతి ఎంపీ వరప్రసాద్ కోరారు. ఆ మేరకు బుధవారం తిరుపతి సబ్ కలెక్టర్‌కు స్థానికులతో కలిసి వినతిపత్రం అందించారు. ఇళ్ల పట్టాలు లేకపోవడం వల్ల ఆటోనగర్, గొల్లవానిగుంట, పూలవానిగుంట, జీవకోన, సత్యనారాయణపురం, గాంధీపురం, ముత్యాలరెడ్డిపల్లి సీతమ్మనగర్, ఉల్లిపట్టెడలోని పేదలు పడుతున్న ఇబ్బందులను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ వరప్రసాద్ మాట్లాడుతూ నగరంలో ఎన్నో ఏళ్ల నుంచి మఠం, దేవాదాయ, ప్రభుత్వ భూముల్లో పేదలు ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నారని పేర్కొన్నారు. దశాబ్దాల తరబడి ఇళ్లలో కాపురాలు ఉంటున్నా... ఇంటి పన్ను, ఓటర్ కార్డు ఉన్నా వారికి ఇంటి పట్టాలు లేకపోవడం వల్ల దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాత్రం వారిని ఆదుకోవడం లేదన్నారు. అధికారులతో టాస్క్‌ఫోర్స్ వేసి వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలను గుర్తించి వారికి ఇంటి పట్టాలు మంజూరు చేసి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. స్పందించిన సబ్ కలెక్టర్ నిశాంత్‌కుమార్ విచారించి అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ నాయకులు జగదీష్‌రెడ్డి, అగర్వాల్, రవికుమార్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

● ఘనంగా ఓనం పండుగ



రాష్ట్రీయ సంస్కృత విద్యాపీఠంలో గురువారం ఓనం పండుగను పురస్కరించుకుని బుధవారం విద్యార్థులకు రంగోలి, టగ్‌ఆఫ్‌వార్ పోటీలు నిర్వహించారు. కేరళకు సంబంధించిన ఓనం పండుగను విద్యాపీఠంలో ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో బుధవారం పురుషులకు టగ్‌ఆఫ్ వార్, మహిళలకు రంగోలీ పోటీలు నిర్వహించారు. - యూనివర్సిటీక్యాంపస్

కాణిపాకంలో సేవల వివరాలు



సమయం	సేవ
4 నుంచి 5 వరకు	సుప్రభాతము, బిందు తీర్థం
5 నుంచి 5.30 వరకు	నిజ రూపదర్శనం
5.30 నుంచి 6 వరకు	ప్రత్యేక అభిషేకం
6 నుంచి 7.30 వరకు	సర్వదర్శనం
7.30 నుంచి 8 వరకు	క్షీరాభిషేకం
8 నుంచి 9 వరకు	సర్వదర్శనం
9 నుంచి 10 వరకు	ప్రత్యేక అభిషేకం
10 నుంచి 11 వరకు	సర్వదర్శనం
11 నుంచి 12 వరకు	ప్రత్యేక అభిషేకం
12 నుంచి సా।। 4.30 వరకు	సర్వదర్శనం
సా।।4.30 నుంచి 5 వరకు	నిజరూపదర్శనం
5 నుంచి 5.30 వరకు	ప్రమాణాలు
5.30 నుంచి 5.45 వరకు	ఆలయ శుభ్రత
5.45 నుంచి 6.15 వరకు	క్షీరాభిషేకం
6.15 నుంచి 6.45 వరకు	మహాహారతి
6.45 నుంచి రాత్రి 9.30 వరకు	సర్వదర్శనం
రాత్రి 9 నుంచి 9.30 వరకు	ఏకాంత సేవ

తిరుమల సేవల వివరాలు / శుక్రవారం

సేవా	సంప్రదించాల్సిన సమయం	సేవా సమయం	టికెట్టు ధర	భక్తుల సంఖ్య
కల్యాణోత్సవం	10.00	12.00	రూ.1000	2
ఆర్జిత బ్రహ్మోత్సవం	12.30	14.00	రూ.200	1
డోలోత్సవం(ఊంజల్‌సేవ)	11.00	13.30	రూ.200	1
వసంతోత్సవం	13.30	15.00	రూ.300	1
సహస్ర దీపాలంకరణసేవ	17.00	17.30	రూ.200	1
ఏకాంత సేవ	(భక్తులకు అనుమతి లేదు)			



శ్రీవారి ఆర్జిత లక్కీడిప్

సెప్టెంబర్ కోటా విడుదల

తిరుపతి అర్బన్ : తిరుమలలో లక్కీడిప్ కింద శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల సెప్టెంబర్ కోటాను బుధవారం టీటీడీ అధికారులు విడుదల చేశారు. ఈ ఆర్జిత సేవలకు హాజరయ్యే భక్తులు ముందు రోజు సాయంత్రం 5 గంటల్లోగా కేంద్రీయ విచారణ కార్యాలయం (సీఆర్‌ఓ)లోని విజయాబ్యాంక్ కౌంటర్‌లో లక్కీడిప్ ద్వారా టికెట్లు కేటాయిస్తారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 5గంటల వరకు భక్తులు తమ వ్యక్తిగత వివరాలు, వేలిముద్రలు, సెల్ నంబర్ కంప్యూటర్‌లో నమోదు చేసుకుని టోకెన్ పొందాలి. నమోదు చేసుకున్నవారిలో కంప్యూటర్ ర్యాండమ్ పద్ధతిలో ఆర్జిత సేవా టికెట్లు కేటాయిస్తారు. ఎంపికైన భక్తుడి సెల్ నంబర్‌కు ఎస్‌ఎమ్‌ఎస్‌ల రూపంలో సమాచారం అందజేస్తారు. రాత్రి 8 గంటల్లోపు ఆ టికెట్టు కొనుగోలు చేయాలి. శుక్రవారం నిర్వహించే పురాభిషేకం, మేల్‌చాట్ వస్త్రం టికెట్లను రెండో విడత లక్కీడిప్‌లో కేటాయిస్తారు. వీటిని రాత్రి 10 గంటల్లోపు భక్తులు పొందవచ్చు. సామాన్య భక్తులు కూడా లక్కీడిప్ ద్వారా తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటూ అరుదైన ఆర్జిత సేవల్లో పాల్గొని స్వామివారి దివ్య మంగళరూపాన్ని దర్శించుకోవచ్చునని అధికారులు తెలిపారు.

సెప్టెంబర్ లక్కీడిప్ కోటా వివరాలు

	తోమాల	అర్చన	వస్త్రం	పూరాభిషేకం
01.09.2017	–	–	02	30
05.09.2017	05	21	–	–
06.09.2017	10	08	–	–
07.09.2017	11	13	–	–
08.09.2017	–	–	–	08
12.09.2017	03	–	–	–
13.09.2017	09	–	–	–
14.09.2017	28	13	–	–
15.09.2017	–	–	02	14
19.09.2017	22	03	–	–
20.09.2017	07	–	–	–
21.09.2017	20	15	–	–
22.09.2017	–	–	02	–
26.09.2017	బ్రహ్మోత్సవాల కారణంగా తోమాల, అర్చన సేవలు రద్దు			
27.09.2017				
28.09.2017				
29.09.2017	–	–	–	09

తిరుపతి నుంచి బయల్దేరే రైళ్లు (ప్రతిరోజూ)

రైలునం.	రైలు పేరు(ప్యాసింజర్)	రాక	పోక
77269	తిరుపతి–కాట్పాడి	–	02.45
56041	తిరుపతి–పాండిచ్చేరి	–	04.25
66022	తిరుపతి–చెన్నై	–	05.10
57274	తిరుపతి–హుబ్లీ	–	06.05
77261	తిరుపతి–కాట్పాడి	–	07.00
57475	తిరుపతి–గుంతకల్	–	08.15
77267	తిరుపతి–కాట్పాడి	–	11.00
66033	చెన్నై–తిరుపతి–నెల్లూరు	–	11.25
57639	గుంతకల్–తిరుపతి–గుంటూరు	–	15.15
57411	గూడూరు–తిరుపతి–గూడూరు	13.00	13.45
77265	కాట్పాడి–తిరుపతి	13.05	13.40
56214	తిరుపతి–మైసూర్	–	21.10
57477	తిరుపతి–గుంతకల్	–	22.30
ఎక్స్‌ప్రెస్ సూపర్‌ఫాస్ట్ రైళ్లు			
16204	గరుడాద్రి ఎక్స్‌ప్రెస్	05.35	06.45
16054	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	9.35	10.00
17480–82	తిరుపతి–పూరి–బిలాస్‌పూర్	–	10.35
17405	కృష్ణా ఎక్స్‌ప్రెస్	–	05.25
17210	శేషాద్రి ఎక్స్‌ప్రెస్(బెంగుళూరు వైపు)	5.25	05.30
22615	కోయంబత్తూరు–యశ్వంత్‌పూర్–తిరుపతి	–	14.50
16381	ముంబాయి–కన్యాకుమారి	14.55	15.05
17430	రాయలసీమ ఎక్స్‌ప్రెస్	–	16.25
12763	పద్మావతి ఎక్స్‌ప్రెస్	–	17.00
16058	సప్తగిరి ఎక్స్‌ప్రెస్	17.35	17.50
12733	నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్	–	18.25
12798	వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ (కాచిగూడ వైపు)	18.30	18.35
17401	నరసాపూర్ ఎక్స్‌ప్రెస్	–	19.40
17209	శేషాద్రి ఎక్స్‌ప్రెస్ (కాకినాడ వైపు)	17.55	18.00
17415	హరిప్రియ ఎక్స్‌ప్రెస్	–	21.00
17487	తిరుమల ఎక్స్‌ప్రెస్	–	20.30
12626	కేరళ ఎక్స్‌ప్రెస్	20.48	20.50
12863	హౌరా–యశ్వంత్‌పూర్	23.45	23.50

విచారణ కౌంటర్ ఫోన్ నెంబర్లు 0877-2251131, 2253380

సీఎంఏ ర్యాంకర్‌కు అభినందనలు



రవిచంద్రన్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

తిరుపతి ఎడ్యుకేషన్: ఇటీవల ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సీఎంఏ ఫైనల్ పరీక్ష ఫలితాల్లో మాస్టర్‌మైండ్స్ విద్యార్థి బీ.వీ.రవిచంద్రన్ జాతీయ స్థాయిలో 32వ ర్యాంకు సాధించాడు. తిరుపతిలోని ఆ కళాశాలలో రవిచంద్రన్‌ను అకడమిక్ ప్రిన్సిపాల్ నాగభూషణం, సీఏ ఫైనల్ కోర్సు ఇన్‌చార్జ్ సూర్యనారాయణరెడ్డి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు.

నేటి జిల్లా సదస్సును జయప్రదం చేయండి

తిరుపతి కల్చరల్: డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, ఖాళీగానున్న పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ గురువారం చేపట్టే జిల్లా సదస్సుకు నిరుద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర పిలుపు నిచ్చారు. ఈ మేరకు డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో తిరుపతి నగరంలోని అన్ని కోచింగ్ సెంటర్లలో సదస్సు కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ యశోదనగర్‌లోని సీపీఎం కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సదస్సు ఉంటుందని తెలిపారు.

బాలకృష్ణ అభిమానుల ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న బాలకృష్ణ అభిమానులు

తిరుపతి కల్చరల్: నందమూరి బాలకృష్ణ నటించిన 'పైసావసూల్' చిత్రం శుక్రవారం విడుదల అవుతున్న సందర్భంగా బాలకృష్ణ అభిమానులు ఇద్దరు పేద విద్యార్థులకు బుధవారం ఆర్థిక సాయం చేశారు. తిరుపతికి చెందిన ఎన్‌టీఆర్ వీరాభిమాని చెంగయ్య మనవరాలు లక్ష్మి, సుధాకర్ కుమారుడు మధుకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.20 వేలు అందజేశారు. నందమూరి బాలకృష్ణ అభిమానులు మనోహర్‌రెడ్డి, కేపీ.చౌదరి ఆధ్వర్యంలో జైన్ జ్యువెలర్స్ అధినేత ప్రకాష్ చంద్ గోకర్ణ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమానులు రవితేజ, లోకేష్, షఫీ, శ్రీను పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ సెల్ పునరుద్ధరించాలి

తిరుపతి అర్బన్ : తిరుమలలో గతంలో నిర్వహిస్తున్న ఎంప్లాయిస్ సెల్‌ను పునరుద్ధరించాలని టీటీడీ ఉద్యోగుల ఐక్య పోరాట కమిటీ కన్వీనర్ గోల్కొండ వెంకటేశం కోరారు. ఈ విషయమై ఐక్య పోరాట కమిటీ నాయకులు బుధవారం తిరుమల జేఈవో శ్రీనివాసరాజుకు తిరుపతి బంగళాలో కలసి వినతిపత్రం అందజేశారు. వెంకటేశం మాట్లాడుతూ టీటీడీలోని ఉద్యోగులకు గతంలో తిరుమలలో నిర్వహిస్తున్న ఎంప్లాయిస్ సెల్ ద్వారా శ్రీవారి ప్రత్యేక దర్శనం, వసతి, లడ్డూ ప్రసాదాల కొనుగోలు కార్యక్రమాలు ఇబ్బందులు లేకుండా చేసుకుంటున్నామని తెలిపారు. అయితే టీటీడీలోని అధికారుల ఏకపక్ష తీరుతో ఎంప్లాయిస్ సెల్ తొలగించారని పేర్కొన్నారు. వీటిపై త్వరలోనే ఈవోతో చర్చించి తగు చర్యలు తీసుకుంటానని జేఈవో శ్రీనివాసరాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు నాగార్జున, మహీధర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రామచంద్ర, మునికుమార్, శ్రీనివాసులు, కట్టమంచి ఇందిర, కల్పన, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా భూముల ఆక్రమణ

- రెచ్చిపోతున్న కబ్జారాయుళ్లు
- కనుమరుగవుతున్న ప్రభుత్వ భూములు
- నిర్లక్ష్యం వీడని రెవెన్యూ, పంచాయతీ అధికారులు

తిరుపతి రూరల్ : పవిత్ర పుణ్యక్షేత్రం తిరుపతికి అనుకుని ఉన్న రూరల్ మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణ యథేచ్ఛగా కొనసాగుతోంది. రెవెన్యూ, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో పాటు కాసుల కక్కుర్తి కూడా తోడు కావడంతో మూడు ఆక్రమణలు.. ఆరు అక్రమ నిర్మాణాలుగా వర్ధిల్లుతోంది. ఓ మండల స్థాయి రెవెన్యూ అధికారి బాధ్యతలు స్వీకరించాకే ప్రభుత్వ భూముల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలు పెరిగిపోయాయని జిల్లాస్థాయి అధికారి పేర్కొనడం గమనార్హం.

అప్పుడు ఆపారు..ఇప్పుడు అనుమతిచ్చారు

పుదిపట్ల, వేదాంతపురం, పేరూరు పంచాయతీల పరిధిలో గత కొన్నేళ్లుగా భూ కబ్జారాయుళ్ల ఆగడాలను రెవెన్యూ అధికారులు ఉక్కుపాదంతో ఆపివేశారు. కొందరు కబ్జారాయుళ్లపై కేసులు సైతం నమోదు చేశారు. కానీ ఇటీవల మళ్లీ కబ్జారాయుళ్లు విజృంభిస్తున్నారు. తహసీల్దార్‌గా రాజగోపాల్ వచ్చాక ప్రభుత్వ భూముల కబ్జాలు, ఆక్రమణలు పెరిగిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పుడో 22 ఏళ్ల కిందట ఇచ్చిన ఇంటి పట్టాలకు ఇప్పుడు స్థలం చూపాలంటూ తహసీల్దార్ స్థాయి అధికారి కింది స్థాయి సిబ్బందిపై ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాటికి బలం చేకూర్చేలా పుదిపట్ల సర్వే నంబర్ 514/బి లో రూ.2 కోట్ల విలువ చేసే ఎకరా ప్రభుత్వ భూమిలో తాజాగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఈ స్థలంపై పుదిపట్లకు చెందిన ఓ ప్రజాప్రతినిధి అండతో పెరుమాళ్లపల్లి గాంధీపురానికి చెందిన అధికారపార్టీకి చెందిన ఓ గ్రామ స్థాయి నేత కన్నేశాడు.

టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నాడు. కానీ నాటి తహసీల్దార్ కిరణ్‌కుమార్ ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకపోవడంతో అతని ప్రయత్నాలు ఫలించలేదు. అయితే తాజాగా తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వోలు సైతం అక్రమార్కులకు ఒత్తాసు పలకడంతో మళ్లీ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. దీనిపై తహసీల్దార్ రాజగోపాల్‌ను వివరణ కోరగా.. ఎప్పుడో 1993లో పట్టాలు ఇచ్చారని, వారే ఇప్పుడు ఇళ్లు కట్టుకుంటున్నారని పేర్కొవడం గమనార్హం. గతంలో అడ్డుకున్నారు కదా.. ఇప్పుడు ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నిస్తే మాత్రం సమాధానం దాటవేయడం కొసమెరుపు.



పుదిపట్లలో ప్రభుత్వ భూమిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణం

పేరూరులో విజృంభణ

పేరూరు పంచాయతీలో గతంలో మునికుమార్‌యాదవ్ అనే వ్యక్తి పాత ఇంటిని పునర్నిర్మిస్తుంటే సబ్ కలెక్టర్, తహసీల్దార్, రెవెన్యూ అధికారులు పోలీసులతో కలిసి వచ్చి రేకుల షెడ్డును కూల్చివేశారు. ప్రభుత్వ భూములను కాపాడుతామంటూ భీరాలు పలికారు. కానీ ప్రస్తుతం రెవెన్యూ అధికారులు మాత్రం అక్రమార్కులతో దోస్తీ కడుతున్నారు. కాసుల మత్తులో జోగుతున్న అధికారులు ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలకు పచ్చజెండా ఊపారు. ప్రస్తుత తహసీల్దార్ వచ్చాక ఒక్క పేరూరు పంచాయతీలోనే దాదాపు 40కు పైనే ఇళ్ల నిర్మాణం జరిగినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించకపోవడం దారుణం

లబ్ధిదారులకు ఇళ్ల కేటాయింపు

తిరుపతి తుడా: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అర్హులకు ఇళ్ల కేటాయింపు చేపట్టారు. కార్పొరేషన్ కార్యాలయంలోని లలిత కళాప్రాంగణంలో బుధవారం గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించారు. లబ్ధిదారులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారుల వాటా చెల్లించిన వారికి లటరీ పద్ధతిన ప్లాట్‌లను కేటాయిస్తారు. ఇందులో భాగంగా దీనికి సంబంధించి లబ్ధిదారుల వాటా చెల్లించేందుకు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు ధ్రువపత్రాలను పరిశీలించారు. తనపల్లె క్లాస్‌లో నిర్మాణపనులు దాదాపు పూర్తి కావడంతో 1704 ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించే ప్రక్రియను చేపట్టారు.



లబ్ధిదారుల ధృవపత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

4న ఓరియంటల్ 'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం

తిరుపతి అర్బన్: టీటీడీకి చెందిన ఎస్వీ ఓరియంటల్ కాలేజీ ఆవరణలో సెప్టెంబర్ 4న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్టు కాలేజీ హిందీ విభాగాధిపతి డాక్టర్ రామనాథం ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య దేవోభవ పేరుతో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ఇద్దరు హైకోర్టు జడ్జిలు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే ఎస్వీయూ, టీటీడీకి చెందిన పలువురు రిటైర్డ్ అధ్యాపకులు, ప్రొఫెసర్లు హాజరవుతారని తెలిపారు. పలువురు రిటైర్డ్ అధ్యాపకులను సన్మానించనున్నట్టు పేర్కొన్నారు.

ప్రతిభాన్వేషణకే పాలి-ఫెస్ట్ 2017

విద్యాశాఖ ఆర్జేడీ బి.సూరీడు





పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు రూపొందించిన ప్రయోగాత్మక నమూనాలను ప్రదర్శిస్తున్న దృశ్యాలు

తిరుపతి ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ విద్యార్థుల్లో దాగున్న నైపుణ్యం, ప్రతిభ, సృజనాత్మకతను వెలికి తీసేందుకే రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో తొలిసారిగా పాలిటెక్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నట్లు ఆర్జేడీ బి.సూరీడు తెలిపారు. తిరుపతి కపిలతీర్థంరోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజుల పాలిటెక్ ఫెస్టివల్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. జిల్లాలోని 9ప్రభుత్వ, 21ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా విభాగాలకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన 140 ప్రయోగాత్మక నమూనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడానికే తొలిసారిగా జిల్లాలో పాలిటెక్ ఫెస్టివల్‌ను ఏర్పాటుచేశామన్నారు. ఇందులో అత్యుత్తమ నమూనాలను ఎంపిక చేసి, డిసెంబరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ఈ ప్రదర్శనను శ్రీవారి పాదాల చెంత తిరుపతిలో తొలిసారిగా నిర్వహించడం శుభపరిమాణమని తెలిపారు. ఈ ఫెస్టివల్ గురువారం కొనసాగుతుందని, పాలిటెక్నిక్ విద్యార్థులే కాకుండా పాఠశాల, కళాశాలల విద్యార్థులు పాల్గొని తమ విజ్ఞానాన్ని, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకట్రామిరెడ్డి, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అలిపిరి వద్ద నిషేధిత వస్తువుల పట్టివేత

తిరుపతి అర్బన్: అలిపిరి చెక్‌పాయింట్ వద్ద మంగళవారం అర్ధ రాత్రి ఎస్‌పీఎఫ్ డీఎస్పీ శంకర్‌రావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పలు నిషేధిత వస్తువులను సీజ్ చేశారు. ముంబై, పుణే, నాసిక్ ప్రాంతాలకు చెందిన భక్తులు కాళ్లలోని బూట్లలోపల, వాహనాల డ్రైవర్ సీటు వెనుక వైపున దాచి ఉంచిన సిగరెట్‌ప్యాకెట్లు, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల అలిపిరి చెక్‌పాయింట్ వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. నిషేధిత వస్తువుల్లో గంజాయికూడా ఎక్కువగా పట్టుబడుతోందని విజిలెన్స్ అధికారులు పేర్కొన్నారు. పట్టుకున్న వస్తువులను టీటీడీ విజిలెన్స్ విభాగానికి అప్పగించినట్టు ఎస్‌పీఎఫ్ అధికారులు తెలిపారు.

మునిరత్నం సేవలు ప్రశంసనీయం



మునిరత్నంను సన్మానిస్తున్న అధ్యాపకులు

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీయూలోని సంస్కృత విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ బుధవారం ఉద్యోగ విరమణ చేసిన ఎం. మునిరత్నం సేవలు ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. ఎస్వీయూ ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియంలో ఆయన్ను సంస్కృత విభాగం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ సవరయ్య, మాజీ ప్రిన్సిపాల్ కిరణ్ క్రాంత్ చౌదరి, రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మనాభం, అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీషా పాల్గొన్నారు.

గార్లపాటికి ఘన సత్కారం



గార్లపాటి దంపతులను సన్మానిస్తున్న వారి శిష్యబృందం

తిరుపతి కల్చరల్: వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా పురస్కారాన్ని అందుకున్న ఆచార్య గార్లపాటి దామోదరనాయుడు దంపతులను వారి శిష్యబృందం బుధవారం సాయంత్రం శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఎస్వీయూ తెలుగు ఆధ్యయన శాఖ విశ్రాంతి ఆచార్యులు అయిన ఆయన ప్రస్తుతం ధర్మప్రచార పరిషత్ పరీక్షల విభాగం ప్రత్యేకాధికారిగా సేవలు అందిస్తున్నారు. గత మూడు దశాబ్దాలుగా మాతృభాష వికాసానికి ఆయన చేస్తున్న సేవలను గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా సేవ పురస్కారాన్ని అందించింది. ఈమేరకు వారి శిష్యబృందం తిరుపతిలో ఆయనను కలిసి ఘన సత్కారం అందించారు. సత్కరించిన వారిలో డాక్టర్ కడియాల వెంకటరమణ, డాక్టర్ నల్లన్న, డాక్టర్ రవిచంద్ర, డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ సుహాసిని, డాక్టర్ సుభద్ర, డాక్టర్ మస్తానమ్మ, పరమేశ్వరయ్య తదితరుల ఉన్నారు.

వినాయక భక్తులకు అన్నదానం

తిరుపతి కల్చరల్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా డీఎంకే యూత్, మలయ్యగుంట వినాయక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంకే మురళి, సూరి, శంకర్, బీకే. సాయిముని, భక్తులు పాల్గొన్నారు.



భక్తులకు అన్నదానం చేస్తున్న ఉత్సవ నిర్వాహకులు



స్ట్రెచర్‌పై రోగిని ఓపీ బ్లాక్‌కు తీసుకెళ్లుతున్న రోగి బంధువులు



స్ట్రెచర్‌పై రోగిని జనరల్ మెడిసిన్ విభాగానికి తోసుకెళుతున్న రోగి బంధువులు

పెద్దాస్పత్రికి సుస్తీ

తిరుపతి (అలిపిరి): రాయలసీమ ప్రాంత నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో 1962లో శ్రీ వేంకటేశ్వర రామ్‌నారాయణ్ ప్రభుత్వ జనరల్ రుయా ఆస్పత్రి ప్రారంభమైంది. 250 పడకలతో ప్రారంభమైన ఆస్పత్రి నేడు 1,020 పడకలతో రోగులకు సేవలందిస్తోంది. రుయాకు నిత్యం 1,200 నుంచి 2వేల మంది రోగులు వైద్యం నిమిత్తం వస్తుంటారు. ఆస్పత్రిలోని వివిధ వార్డుల్లో 750 మందికి పైగా వైద్య సేవలు పొందుతున్నారు. అయితే ఇంత మంది రోగులకు సేవలందించేందుకు సరిపడ సిబ్బంది మాత్రం లేరు. ఐదేళ్లుగా నాలుగో తరగతి సిబ్బందిని నియమించకపోవడంతో పెద్దాస్పత్రి వార్డుల్లో వైద్య సేవలు పొందుతున్న రోగులకు అవస్థలు తప్పడం లేదు. పట్టికలోని గణంకాలను చూస్తేనే అర్థమవుతోంది రుయాలో సిబ్బంది కొరతతో రోగులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో..

మొత్తం 57 మంది ఉద్యోగుల్లో కేవలం 35మంది ఉద్యోగులను రుయా ఆస్పత్రిలోని వివిధ వార్డులు, పరిపాలన అవసరాలకు వినియోగించుకోవాల్సివస్తోంది. అదికూడా మూడు షిఫ్టుల్లో . దీనికి ప్రధాన కారణం గత కొన్నేళ్లుగా రుయాలో ఖాళీగా ఉన్న 75 పోస్టులు భర్తీ కాకపోవడమే.

రుయాలో నాలుగో తరగతి సిబ్బంది వివరాలివి

రుయాలో పనిచేస్తున్న మొత్తం నాలుగో తరగతి ఉద్యోగులు	–	57
(వీరిలో 12 మంది కాంట్రాక్టు ఉద్యోగులు)		
రోజూ సెలవుపెడుతున్న ఉద్యోగులు	–	5 నుంచి 10
డెప్యుటేషన్‌పై ఫార్మసీకి వెళ్లిన ఉద్యోగులు	–	3
వాటర్‌మెన్ విధులను నిర్వహించే ఉద్యోగులు	–	4
ఆర్థో ఆపరేషన్ థియేటర్‌లో పనిచేసే ఉద్యోగులు	–	5
మెయిన్ ఆపరేషన్ థియేటర్‌లో పనిచేసే ఉద్యోగులు	–	10
వీళ్లందరూ పోనూ మిగిలిన ఉద్యోగులు	–	సుమారు 35
వివిధ వార్డుల్లో సేవలు పొందుతున్న రోగులు	–	దాదాపు 750

రోగుల అవస్థలు

రుయాలో కనీసం స్ట్రెచర్, వీల్‌చైర్లు తోసేందుకు కూడా సిబ్బంది లేరు. దీంతో దూరప్రాంతాల నుంచి వచ్చే రోగులు ఇక్కట్లు పడుతున్నారు. ఓపీ బ్లాక్ నుంచి వివిధ విభాగాలకు వెళ్లాలన్నా.. వార్డుల నుంచి ఎక్సరే తీసుకోవాలన్నా స్ట్రెచర్‌పై రోగులను తీసుకొచ్చే వీలులేకుండా పోయింది. రోగుల బంధువులు నిత్యం రుయా ఆవరణలో స్ట్రెచర్లను, వీల్‌చైర్లను తోయలేక అవస్థలు పడుతున్నారు.

ఉన్నతాధికారుల నిర్లక్ష్యం

రుయాలో ఖాళీగా ఉన్నా పోస్టుల భర్తీకి సంబంధించిన కార్యాచరణ కూడా రుయా ఉన్నతాధికారులు రూపొందించలేదు. రోగులు ఇబ్బందులు పడుతున్నా వైద్య ఆరోగ్య శాఖ తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రుయా ఉన్నతాధికారులు రోగులకు మెరుగైన సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది నియమాకం చేపట్టాల్సిన అవసరం ఉంది

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాం

రుయా ఆస్పత్రిలో నాలుగో తరగతి ఉద్యోగుల కొరతకు సంబంధించి కలెక్టర్ ప్రద్యుమ్న దృష్టికి తీసుకెళ్లాం. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విభాగానికి లేఖ రాశాం. డీఎంఏ నిర్ణయం మేరకు రుయాలో సిబ్బంది నియామకం జరుగుతుంది.

– డాక్టర్ సిద్ధానాయక్,
సూపరింటెండెంట్,
రుయా ఆస్పత్రి

ఎన్‌ఎంఆర్ ఉద్యోగులకు క్రీడాపోటీలు

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీయూలో పనిచేస్తున్న ఎన్‌ఎంఆర్ ఉద్యోగులకు బుధవారం క్రీడా పోటీలు నిర్వహించారు. సెప్టెంబర్ 2న యూనివర్సిటీ వ్యవస్థాపక వేడుకలను పురస్కరించుకుని ఈ క్రీడాపోటీలు ఏర్పాటుచేశారు. ఇందులో భాగంగా మహిళలకు టెన్నీకాయిట్, త్రోబాల్ పోటీలు నిర్వహించారు. త్రోబాల్ పోటీల్లో కె. గాయత్రి ఆధ్వర్యంలోని జట్టు విజేతగా నిలిచింది. అరుణకుమారి నాయకత్వంలోని జట్టు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అలాగే టెన్నీకాయిట్‌లో సుజాత జట్టు గెలుపొందగా, చెంచులక్ష్మి జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఈ పోటీలను ఎన్‌ఎంఆర్ ఉద్యోగ సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల చిరంజీవి, జంగం రమేష్‌లు పర్యవేక్షించారు.



త్రోబాల్‌లో విజేతగా నిలిచిన జట్టును అభినందిస్తున్న నాన్-టీచింగ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ వరలక్ష్మి

నయనానందం.. నృత్యాభినయం

తిరుమల శ్రీవారి ఆలయ నాదనీరాజనం వేదికపై బుధవారం నాట్యనీరాజనం విశేషంగా సాగింది. విజయవాడకు చెందిన సుగుణారాణి బృందం ఈ కార్యక్రమం నిర్వహించారు. రామాయణంలోని పలు ఘట్టాలకు నయనానందంగా నృత్యాభినయం చేశారు. ఈ సందర్భంగా కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది శ్రీవారి లడ్డూప్రసాదాలు అందజేశారు.

-తిరుపతి అర్బన్



సిద్ధార్థ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు

తిరుపతి రూరల్: రూరల్ మండలం సీ.గొల్లపల్లిలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రతిభా అవార్డులకు ఎంపీకయ్యారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ ఆనంద రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. కళాశాలకు చెందిన బుక్కే బేబి (సివిల్), కే.ప్రకాష్‌బాబు(ఈఈఈ),డీ.రూప (సీఎస్‌ఈ) లో ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభా అవార్డులకు ఎంపికయ్యారన్నారు. విజయవాడలో జరిగే కార్యక్రమంలో వారికి రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి అవార్డులు ప్రదానం చేయనున్నారన్నారు. ప్రిన్సిపాల్ రాజశేఖర్, పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.1.87లక్షలు

చంద్రగిరి: చంద్రగిరిలోని గ్రామ దేవత మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలోని హుండీ కానుకలను బుధవారం లెక్కించారు. సుమారు 35 రోజులకు రూ.1,87,498 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ తిమ్మారెడ్డి తెలిపారు. తిరుపతి రూరల్ మండలంలోని కొత్తచెర్లోపల్లెలోనిఆంజనేయస్వామి వారి ఆలయంలో 28 రోజులకు హుండీ ద్వారా సుమారు రూ.23,690 కానుకలు అందాయన్నారు.



వ్యసనాల విషవృక్షం



ఒత్తిడి వ్యసనాలకు దగ్గర చేస్తోంది. సరదాగా మొదలైన అలవాటు మనకు తెలియకుండానే మనలో అంతర్భాగమైపోతోంది. విడిచిపెట్టలేనంతగా పెన వేసుకుపోతోంది. వయసుతో సంబంధం లేకుండా వ్యసనాల బారిన పడుతున్నారు. సిగరెట్టు, మందు, డ్రగ్స్, జూదం అన్నీ వ్యసనమైపోయాయి. వయసు ప్రభావం..తల్లి దండ్రుల పర్యవేక్షణ లేకపోవడం కారణంగా యువతరం చెడు అలవాట్లకు దగ్గరవుతోంది. అది వ్యసనంగా మారి భవిష్యత్తును అంధకారం చేస్తోంది. ఉరుకులపరుగుల జీవనంలో ఆప్యాయంగా మాట్లాడేవారు అరుదైపోయారు. ఈ నేపథ్యంలో ఎవరికి వారు ఏదో ఒక వ్యసనానికి చేరువవుతున్నారు. ఇప్పటికైనా మేల్కోపోతే జీవితం మసకబారిపోవడం ఖాయమని మానసిక విశ్లేషకులు చెబుతున్నారు.

– తిరుపతి క్రైం

అలవాట్లు వేరు, వ్యసనాలు వేరు. వ్యసనం అనారోగ్యహేతువు. మనిషి శారీరక ఆరోగ్యానికి హానికరం వ్యసనం. జూదం, మద్యపానం, వేట, పరస్త్రీ లాలిత్యం, దొంగతనం, అనవసర ఖర్చులు, దండించడం వంటి ఏడు వ్యసనాలేగాక ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న మరో వ్యసనం సెల్‌ఫోన్ వాడకం. ఈ వ్యసనం ఇప్పుడు చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ కుదిపేస్తుంది. దీనికి చికిత్స కూడా లేదంటే నమ్మండి.

గుడికెళ్లినా, బడికెళ్లినా మొబైల్ వెంటపెట్టుకుని పోతున్నారు. సెల్‌ఫోన్ చేతిలో ఉంటే పక్కన ఉన్న మనుషుల్ని మరిచిపోతుంటారు. ఈ మొబైల్ ఫోబియా ఎందరి ప్రాణాల్ని బలిగొందో చెప్పలేం. సెల్ మాట్లాడుతూ మేడ మీద నుంచి పడిపోయిన వాళ్లు, రోడ్డు ప్రమాదాలకు గురైన వాళ్లూ ఉన్నారు. కుటుంబంలో భార్య, భర్త, పిల్లలు, తల్లిదండ్రీ ఇలా ఎవరినీ ఎవరు పట్టించుకోలేనంతగా ఈ సెల్‌ఫోన్ ప్రభావితం చేస్తోంది. ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్, మెసేజింగ్, చాటింగ్‌ల పేరిట గంటల కొద్దీ సెల్‌ఫోన్లతో కాలం గడుపుతున్నారు. దీని వల్ల కుటుంబాల్లో బంధుత్వాలు, మావన సంబంధాలు పూర్తిగా కనుమరుగవుతున్నాయని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. గతంలో ఎవరిదైనా ఫోన్ నంబరు అడిగితే వెంటనే చెప్పే వారు..ఇప్పుడు మనకు కావాల్సిన నంబర్‌కూడా గుర్తుంచుకోవడం లేదు. అంతా ఫోన్ మెమొరీలో ఉంటుందని ధీమా. ప్రతీది గూగుల్‌లో వెతికితే పరిష్కారం దొరుకుతుందిలే అంటూ జ్ఞాపక శక్తిని, ఆలోచనా శక్తిని కూడా పోగొట్టుకుంటున్నాం. ఇది ఇంకా ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందోనన్న ఆందోళన సర్వత్రా వ్యక్తం అవుతోంది.

దృఢమైన బాంధవ్యాలు ఉండాలి



పూర్వం ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అందులో పెద్దవారు ఉండేవారు. పిల్లల నడవడికను ఒక కంట కనిపెడుతుండేవారు. అవసరం మేరకు చొరవ తీసుకుని వారిని మందలించేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. భార్య, భర్త ఉద్యోగాల పేరిట బయటకు పోతున్నారు. పిల్లలపై శ్రద్ధ తగ్గిపోతోంది. హాస్టల్స్, ట్యూషన్లు పేరిట వారిని దూరంగా ఉంచుతున్నారు. ఏ అర్ధ రాత్రి, అపరాత్రో వచ్చే సమయానికి పిల్లలు తిని పడుకుంటున్నారు. వారికి తల్లిదండ్రుల ప్రేమ, తాతయ్య, అమ్మమ్మల ఆప్యాయతలు దూరమవుతున్నాయి. దీంతో వారికి కుటుంబవ్యవస్థపై అవగాహన లేకుండా పోతోంది. పిల్లల్ని వ్యసనాలకు దూరంగా ఉంచాలంటే ప్రేమతో పెంచాలి. ఏ విషయమైనా తల్లిదండ్రులతో చెప్పుకోవాలనే విధంగా మార్చుకోవాలి. కౌమార దశ వీడిన తరువాతనే వాహనాలు వంటివి కొనివ్వాలి. ఎంజోయ్‌మెంట్ అంటే తాగడం, తినడం అనే ధృక్పథం పిల్లలకు కలగకుండా చూడాలి.

పిల్లల్ని గమనించాలి

టేనేజీ పిల్లలు, పాతికేళ్లు దాటని వారు ఏం చేస్తున్నారో, కంప్యూటర్, మొబైల్స్‌ను ఎలా వాడుతున్నారో ఒక కంటి కనిపెట్టాలి. ఫేస్‌బుక్‌లో గుర్తు తెలియని వారితో పరిచయాలు పెంచుకుని వారి మాయలో పడిపోతుంటారు. ఇటీవల కాలంలో వయస్సు చిన్నవాడైన ఒక విద్యార్థి, ఓ అమ్మాయితో పరిచయం పెంచుకుని, ప్రేమగా మారి తండ్రికి తెలియకుండా రూ.48లక్షలు ఆ అమ్మాయి అకౌంటుకు మళ్లించిన ఘటన ఓ ఉదాహరణ. అదే విధంగా ఆడపిల్లలు కూడా తమ ఫొటోలను పంపడంతో వాటిని మార్ఫింగ్ చేసి అల్లరి చేసిన ఘటనలు ఉన్నాయి.

డ్రగ్ ఎడిక్షన్ మరింత ప్రమాదకరం..

ఏదైన పరిమితికి మించి అలవాటుగా మారితే దానిని వ్యసనం అంటారు. సిగరెట్, మందు, గంజాయి వంటివి ముందు సరదాగా మొదలు పెట్టి, క్రమంగా అలవాటై వదులుకోలేని విధంగా పరిణమించి వ్యసనపరులైన వారే ఎక్కువగా ఉన్నారు. డ్రగ్స్ ఎడిక్షన్ వల్ల వ్యక్తిత్వాన్ని, జీవితాన్ని, ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని కోల్పోయిన వారు ఎందరో ఉన్నారు. కానీ ఒక సారి అలవాటయ్యాక వాటి మత్తులోంచి బయటపడడం కష్టమని, స్వీయ క్రమశిక్షణ ఉంటేనే సాధ్యమని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు.

ఒత్తిడి-వ్యసనం



మానసిక ఒత్తిడికీ, వ్యసనానికీ దగ్గర సంబంధం ఉంది. ఒత్తిడి కారణంగా పొగతాగడానికి, మద్యపానానికి అలవాటుపడే వారు క్రమంగా వ్యసనపరులవుతున్నారు. ఒత్తిడిని అధిగమించడానికి వాటిని మార్గంగా తలపోస్తారు. బాధలు మరిచి పోడానికి తాగుతున్నట్లు కొందరు చెబుతారు. వారి మాటలను కొట్టేయలేం. ఒత్తిడికి లోనయ్యే పరిస్థితుల్ని తొలగించినపుడే వారిలో మార్పు వచ్చే అవకాశముందని అధ్యయనాల్లో తేలింది. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకే తాగడం మంచిదని సలహా మెదడు నుంచి రావడం వల్ల మళ్లీ మళ్లీ తాగడానికి అలవాటయ్యే లక్షణం నెలకొంటుంది. ఒత్తిడిలో ఉండే మెదడు ఇచ్చే సలహాలకు మనుషులు లొంగిపోతారు. ఈ పరిస్థితుల నుంచి మనుషులను దూరంగా ఉండేలా ప్రయత్నించడం ద్వారా వ్యసనాలకు దూరంగా ఉండేలా చూడొచ్చని మానసిక నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

టెక్నాలజీ వ్యసనం కాకూడదు



మారుతున్న కాలాన్ని బట్టి టెక్నాలజీని ఉపయోగించుకోవడం తప్పుకాదు. కానీ వ్యసనంగా మారకుండా చూసుకోవడం మంచిది. వ్యసనంగా మారితే దానివల్ల ఆరోగ్యపరంగా చిక్కులే కాకుండా మానసికంగా కూడా అవస్థలు పడాల్సి వస్తోంది. పిల్లల వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర మాధ్యమాలపైన తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-పేట శ్రీనివాసులరెడ్డి, ప్రొఫెసర్, ఎస్వీ యూనివర్సిటీ

చిన్నప్పటి నుంచే యువత పెడదోవ



కాలానుగుణంగా యువత చిన్నప్పటి నుంచే పెడదోవ పడుతోంది. మద్యానికి బానిస కావడం, డ్రగ్స్ వంటి వాటికి అలవాటుపడిపోతోంది. ప్రారంభ దశలోనే తల్లిదండ్రులు గుర్తించి అలవాట్లను తుంచేయాలి. ఈ అలవాట్లు పెరిగే కొద్దీ మనిషి మానసికంగా దెబ్బతిని క్రూరంగా మారే అవకాశం ఉంది.

-డాక్టర్ వెంకటముని, జనరల్ ఫిజీషియన్

తల్లిదండ్రులు మందలించాలి



పిల్లలు పెడదోవ పట్టకుండా తల్లిదండ్రులు వారిపై దృష్టిసారించాలి. ఓ కంటకనిపెడుతూ ఉండాలి. తప్పు చేస్తే మందలించాలి. వెనకేసుకుని రావడం, గారాబం వంటివి చేస్తే చేజేతులా నాశనం చేసినవారవుతారు.

- మునిరామయ్య, డీఎస్పీ

మానసిక రుగ్మతగా మారే ప్రమాదం



సెల్‌ఫోన్ అతిగా వాడితే మానసిక రుగ్మతగా మారే ప్రమాదం ఉంది. సెల్‌ఫోన్ ఒక క్షణం లేకపోతే జీవితం పోగొట్టుకునేలా నేటి యువత ఫీల్ అవు తోంది. పిల్లలకు ఖరీదైన ఫోన్లు కొనివ్వడం మంచిదే. అయితే ఏవిధంగా ఉపయోగిస్తున్నారనే దానిపై తల్లిదండ్రులు ఓ కంట కనిపెట్టాలి. సెల్‌ఫోన్‌లతో మానవ సంబంధాలు దెబ్బతింటున్నాయి. మానవీయ బంధాలు మెరుగుపడాలంటే ఫోన్ల వాడకం తగ్గాలి.

-డాక్టర్ ఎన్ఎన్.రాజు, మానసిక నిపుణుడు

Ganapathi Bappa Moriya

గణమైన పూజలు

'సాక్షి' పిలుపునకు జిల్లా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వినాయక చవితిని పురస్కరించుకుని మట్టి విగ్రహాలనే పూజించారు. హంగులు, ఆర్భాటాల మాటున పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా మట్టి వినాయక విగ్రహాలకే పూజలు చేశారు. 21రకాల ఆకులు, పిండివంటలు, రుచికరమైన, సహజమైన ప్రసాదాలతో పూజిస్తూ ప్రకృతికి మేలు చేసేందుకు మట్టి విగ్రహాన్ని ఎందుకు వాడకూడదని ఆలోచించారు. ఈ విగ్రహాలతో కలిసి సెల్ఫీలు దిగి, వాటిని 'సాక్షి'కి పంపారు. వీరిలో లక్కీడిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి త్వరలో నగదు బహుమతులు అందిస్తాం.



ఎం.మహేశ్వర ఆచారి, పీలేరు



ప్రేమ్ అండ్ లక్ష్మీకాంత్, తిరుపతి



జి.హేమంత్, తిరుపతి



ఉషశ్రీ, మంగళంపేట, పులిచర్ల



మనోజ్, పాడేపల్లె



రాజేశ్వరి, తిరుమలయ్య, చంద్రగిరి



బి.అభిలాష్, మేలుమాయి, పలమనేరు



కె.హర్షిత్‌రెడ్డి, శ్రీకాళహస్తి



డి.బాలసుబ్రమణ్యం, పలమనేరు



ఎస్.యోషితసాయి, తిరుపతి



జయలక్ష్మి, చిత్తూరు



లోహిత, తిరుపతి




పి.కార్తీక్, గాజులమండ్యం



గుర్రం దిగ్వి ప్రవల్లిక, తిరుపతి



డి.రవీంద్రారెడ్డి, పాకాల



జయకృష్ణ, తిరుపతి



విశ్వప్రసాద్, చిత్తూరు



పూజితారెడ్డి, పూజారెడ్డి, శ్రీకాళహస్తి



సాయి వెంకట్, చిత్తూరు



జైష్ అండ్ జోవిత, మదనపల్లె



పోలి పవన్‌కృష్ణ, భవ్యశ్రీ, తిరుపతి



కె.లత, తిరుపతి



శివరంజని, తిరుపతి



ఎం.ఎస్.అలిస్, మదనపల్లె



అబు అమీన్, మదనపల్లె



చందు రాయల్, వాయల్పాడు